www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం
25-5- 2024
సంపుటి : 20 సంచిక : 254
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


హైదరాబాద్‌లో
## కిడ్నీ రాకెట్
- కేరళ యువకుడి మృతితో గుట్టు రట్టు
- సూత్రధాని ప్రైవేట్ డాక్టర్‌గా గుర్తింపు

2

## మళ్ళీ వాయిదా
బెయిల్‌పై విచారణ సోమవారానికి వాయిదా



రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు
# ఈసీ అనుమతి

ఘనంగా దశాబ్ది వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు • అధికారులతో సమీక్షించి సూచనలు చేసిన సిఎస్



**హైదరాబాద్, మే24 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతిచ్చింది. జూన్ 2న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదే రోజు గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి నివాళులు అర్పించనున్నారు. ఈసీ నుంచి అనుమతి లభించిన నేపథ్యంలో వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లు చేయలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వివిధశాఖల అధికారులను ఆదేశించారు. దశాబ్ది వేడుకలు కావడంతో ధూమ్‌ధామ్‌గా చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో తెలంగాణ ఉద్యమకారులను సిఎం రేవంత్ సన్మించే అవకాశం ఉంది. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించేందుకు ఈసీ ప్రభుత్వానికి అనుమతి ఇవ్వడంతో, అందుకు తగిన విధంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించ నున్నట్లు తెలిపారు. సీఎం ముందుగా గన్ పార్క్‌ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పిస్తారని అన్నారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. ప్రముఖులు ప్రయాణించే మార్గాలలో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, పార్కింగ్ స్థలాలను కేటాయించేటప్పుడు ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసి ట్రాఫిక్ కు అంతరాయం

➤ మిగతా 2వ పేజిలో..

దేశాభివృద్ధికి పాటుపడే వారికి
# ఓటేయండి
- మేము ఎప్పుడూ అభివృద్ధికే కట్టుబడి ఉన్నాం
- ఏడోదశ ప్రచారంలో భాగంగా ప్రధాని మోడీ పిలుపు



**సిమ్లా :** దేశాభివృద్ధికి పాటు పడే వారికే ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. అభివృద్ధి జరగాలనుకునే వారు తప్పకుండా బీజేపీకి మద్దతు ఇస్తారని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో గతంతో పోల్చితే ఎక్కువ స్థానాల్లోనే బీజేపీ గెలుపొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్ష ఇండియా కూటమి ఎన్ని కుట్రలు చేసిన వారు అధికారంలోకి రావడం కల.ని ఎద్దేవా చేశారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శుక్రవారం హిమాచల్ ప్రదేశ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'హిమాచల్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ రాష్ట్రాభివృద్ధిని పట్టించుకోవట్లేదు. వారికెప్పుడు వారసత్వ రాజకీయాలు, అవినీతి, అక్రమాలు చేయడంపైనే ధ్యాస ఉంటుంది. సిమ్లాకు రావడం నాకు ఎప్పుడూ ప్రత్యేకమే. కూటమి అధికారంలోకి వస్తే ఏడాదికో ప్రధాని మారుతారు.కాంగ్రెస్ మతాలు, కులాల మధ్య చిచ్చు రేపి లబ్ధి పొందాలని ప్రయత్నిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లు రద్దు చేసి మైనారిటీలకు ఇవ్వాలని చూస్తోంది. పశ్చిమ బెంగాల్‌లో అలాగే చేయాలని ప్రయత్నించడంతో కోల్‌కతా హైకోర్టు దీదీ సర్కారుకు మొట్టికాయలు వేసింది.

➤ మిగతా 2వ పేజిలో..



ఆలోచించి ఓటు
# వేయాలి
- ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడేందుకే ఎన్నికలు
- ఈ పోరాటంలో ప్రజలు తమ వంతు పాత్ర పోషించాలి
- ఢిల్లీ ప్రజలకు సోనియా పిలుపు

**న్యూఢిల్లీ:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 58 సీట్లకు ఆరో విడత పోలింగ్ శనివారం జరగనుంది. ఆరు రాష్ట్రాలతోపాటు రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఉన్నాయి. ముఖ్యంగా ఢిల్లీ ఓటర్లు ఈసారి ఎటువైపు మొగ్గు చూపుతారోనన్నది ఆసక్తి రాజకీయ పార్టీల్లో నెలకొంది. ఢిల్లీలో మొత్తం ఏడు సీట్లు ఉన్నాయి. అన్నింటిలోనూ బీజేపీ పోటీ చేస్తుండగా, కూటమి తరపున ఆప్ నాలుగు, కాంగ్రెస్ మూడు చోట్ల బరిలోకి దిగాయి. గత ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన అభ్యర్థులను

➤ 2వ పేజిలో..

బస్సు తప్పా అన్ని
# పథకాలు తుస్సే
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్ని అబద్దాలే
- కాంగ్రెస్ బండి ఇప్పుడు రివర్స్‌గేర్‌లో నడుస్తుంది
- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్‌రావు విమర్శలు



**హైదరాబాద్, మే24 (నినాదం న్యూస్):** నాలుగు నెలలోనే కాంగ్రెస్ మోసం బయట పడింది మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఖమ్మం జిల్లా బోనకల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన హరీష్ రావు మాట్లాడుతూ.. బస్సు తప్పా అన్ని పథకాలు తుస్సే అని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్ని అన్ని అబద్దాలే అన్నారు. కాంగ్రెస్ బండి ఇప్పుడు రివర్స్ గేర్ లో నడుస్తుందన్నారు. బీఆర్ఎస్ హయాంలో కరెంటు 24 గంటలు ఇస్తే.. ఇప్పుడు 14గంటలు మాత్రమే వస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజలు తిరగబడతారన్నారు. హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా మరో పదేళ్లు పొడిగించాలని కాంగ్రెస్, బీజేపీ కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు.

➤ 2వ పేజిలో..



నేడు ఆరో దశ ఎన్నికలకు
# సర్వం సిద్ధం
- 6 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో పోలింగ్
- 58 నియోజకవర్గాలకు జరగనున్న ఎన్నికలు

**న్యూఢిల్లీ, మే24: (నినాదం న్యూస్):** దేశవ్యాప్తంగా మొత్తం 7 దశల్లో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికే 5 దశల పోలింగ్ జరిగింది. శనివారం 25 మే ఆరో దశ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ జరగనుంది. ఈ దశలో లోక్‌సభ ఎన్నికలు దేశ రాజధాని ఢిల్లీతో సహా మరో 6 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో మొత్తంగా 58 నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో ఉత్తరప్రదేశ్ 14, పశ్చిమ బెంగాల్ 8, ఢిల్లీ 7, ఒడిశా 6, బీహార్ 8 సీట్లు, హర్యానా 10 సీట్లు, జమ్మూ కశ్మీర్ 1, జార?ండ్ 4 సీట్లకుగానూ


➤ 2వ పేజిలో..

నలభై వేలు కొట్టు...
# దివ్యాంగ సర్టిఫికెట్ పట్టు



- దళారులకు కనకవర్షం కురిపిస్తున్న 'సదరం'

అమ్ముడుపోతున్న వైద్యులు



సమాచారం కోసం పెట్టిన ఆర్టీఐ రెండవ అప్పీలు

**పాలేరు మే 24(నినాదం న్యూస్):** దివ్యాంగులకు సర్టిఫికెట్లు ఇవ్వడం కోసం నిర్వహించే సదరం క్యాంపులు అవినీతికి ఆనవాళ్ళుగా మారాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. పైరవీ కారులు, డాక్టర్లు కలిసి దివ్యాంగుల సర్టిఫికెట్లు అమ్ముకుంటున్నట్లుగా ఆరోపణలు ఉన్నాయి. వైకల్యాన్ని బట్టి ఒక్కో సర్టిఫికెట్‌కి ఒక్కో ధర దళారీ వ్యవస్థ నిర్ణయించి దండుకుంటున్నట్లు తెలుస్తోంది. దివ్యాంగులకు ప్రభుత్వం నాలుగు వేలు పెన్షన్ ఇస్తుండటంతో ఒక్కో సర్టిఫికెట్ కోసం ముప్పై, నలభై వేలు లంచం ఇచ్చి తీసుకుంటున్నట్లుగా సమాచారం. అనర్హులకు సర్టిఫికెట్లు అమ్ముకుంటున్న అధికారులు, వైద్యులు అర్హులకు మొండిచేయి చూపిస్తున్నట్లు పలువురు విమర్శిస్తున్నారు. సదరం క్యాంపుల్లో జరుగుతున్న అక్రమాలను వెలికితీయడం కోసం ఓ సామాజిక కార్యకర్త ఆర్‌టీఐ ద్వారా ధరఖాస్తు చేసినా అడిగిన సమాచారం ఇవ్వకపోవడం గమనార్హం. దివ్యాంగుల సర్టిఫికెట్‌కి వచ్చేవారు కాసింత స్థితి మంతులు అయితే వారి దగ్గర అందినకాడికి గుంజుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ పెన్షన్ నిమిత్తం

➤ 2వ పేజిలో..

# కిషన్ రెడ్డి మా బ్రాండ్ అంబాసిడర్
- బిఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరిక జరిగితే సన్మానిస్తా
- ఆయనకూ వాజ్‌పేయ్ లాగా మంచి గుణాలు ఉన్నాయి
- ప్రధాని మోడీ ఎక్కడికెళితే అక్కడి టోపీ పెట్టేస్తున్నారు
- కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి వ్యాఖ్య



**హైదరాబాద్, మే24 (నినాదం న్యూస్) :** కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రశంసల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్‌గా కిషన్‌రెడ్డి మారారని పొగడ్తలు కురింపించారు. కిషన్ రెడ్డి వ్యాఖ్యలను సంతోషంగా స్వాగతిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ పాలన బాగుందని కిషన్ రెడ్డి ఒప్పుకున్నందుకు సంతోషమని ప్రశంసించారు. గాంధీభవన్‌లో

➤ 2వ పేజిలో..



మల్లారెడ్డి చెరలో చెరువు
## శిఖం భూములు
- అక్రమంగా కట్టిన గోడలు కూల్చివేత
- ఆరోపణలు రావడంతో అధికారుల చర్య

2

## మోసపోతే గోస పడతాం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేశ్‌ను గెలిపించండి
- నిజాలు బయటపెడితే కేసులా
- ఆర్టీసీ లోగోపై కేసులు పెట్టడంపై ఆగ్రహం
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కెటిఆర్

2





- ఈరెల్లిని బదిలీ చేసిన అధికారులదా..?
- బీరవెల్లికి అండగా ఉన్న అక్రమార్కులదా ?
- కలెక్టరమ్మా...! అక్రమాలపై ఓ కన్నేయమ్మా

# తప్పెవరిది...?



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల డిప్యూటీ తహసిల్దార్ బీరవెల్లి భరణిబాబు ఓ రైతు వద్ద రూ 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కడం జిల్లా రెవిన్యూ యంత్రాంగాన్ని ఓ కుదుపు కుదిపింది. ఈయన ఏసీబీకి దొరకడం ఇది రెండవ సారి. గతం మరచి చిన్న అమౌంట్‌కి కక్కుర్తిపడి తెలివితక్కువతనంగా బుక్ అవడం సర్వత్రా చర్చనీయాంశమైంది. దీనిని ఆయన అభిమానులు, ముఖ్యంగా ఆయనలో పూర్వపు కేసు భయం పోగొట్టి ఏమి జరిగినా మీకు మేము అండగా ఉంటామని భరోసానిచ్చి అడుగడుగునా ఆయన వెన్నుతట్టి ప్రోత్సహించిన వారు కూడా ఏసీబీ దాడిని జీర్ణించుకోలేకపోతున్నారు. ఇంతకాలం డీటీని వెనుకేసుకొచ్చిన వారు ఇపుడు ఏది మాట్లాడినా జనం చీదరించు కుంటారనే భయంతో సైలెంట్ మోడ్‌లోకి వెళ్ళిపోయారు. అధికారి అవినీతిలో వారి భాగస్వామ్యం లేకపోలేదనే ఆరోపణలు ఉన్నాయి. పెద్దచేప దొరికింది. దీంతో చిన్న చేపలు తప్పించుకున్నాయనే టాక్ వినిపిస్తోంది. అవినీతికి అడ్డాగా మారిన చర్ల రెవిన్యూ కార్యాలయంపై నినాదం జిల్లా ప్రతినిధి ఆరా తీయగా

➤ మిగతా 2వ పేజిలో..

# తప్పెవరిది...?

అనేక ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సదరు అధికారికి మధ్యవర్తుల ద్వారా పాసుపుస్తకాల మార్పిడి కోసం లక్షలాది రూపాయలు అడ్వాన్సులుగా ఇచ్చి పనులుగాక పడిగాపులు పడుతున్నట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. లంచం తీసుకోవడమే కాదు. ఇవ్వడం కూడా చట్టం దృష్టిలో నేరమే. కనుక ఈ విషయం బయటకు తెలియకుండా డీటీ కుటుంబ సభ్యులపై వత్తిడి చేసి ఇచ్చిన నగదు తిరిగి రాబట్టుకోవాలనే ఆలోచనతో పలువురు ఉన్నట్లుగా విశ్వసనీయ సమాచారం. ఈ సమయంలో నోరు తెరిస్తే ఏమౌతుందో అనే భయం కొందరిలో కనిపిస్తోంది. ఏసీబీకి డీటీ పట్టుబడిన విషయం తెలిసి పరుగెత్తుకొచ్చి తాము కూడా డబ్బులు ఇచ్చాం. తిరిగి ఇప్పించి న్యాయం చేయమని అడగడానికి ప్రయత్నిస్తే డీటీ బంధువులు, ఆప్తమిత్రులు వారితో మాట్లాడి సర్దిచెప్పి పంపినట్లుగా సమాచారం. ఇంకా బయటపడని బాధితులు చాలామంది ఉన్నట్లు తెలుస్తోంది. ఇపుడు సైలెంట్‌గా ఉన్నా రోజులు గడిచే కొద్దీ వారంతా రోడ్డెక్కే అవకాశం లేకపోలేదు.

**ఈరెల్లి బదిలీ... బీరవెల్లికి పోస్టింగ్...**

ఈ విషయంలోనే అప్పటి సీఎస్ సోమేష్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్‌లు పెద్ద తప్పు చేసినట్లుగా చర్ల మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. చర్ల తహశీల్దార్‌గా 6 ఆగస్టు 2021న జాయినై 1 జూలై 2022 వరకు (సుమారు 10 నెలలు) పనిచేసిన ఈరెల్లి నాగేశ్వరరావు నిజాయితీకి నిలువుటద్దంగా మండల ప్రజల ప్రశంసలు అందుకోవడమే గాకుండా రెవిన్యూ ఉద్యోగులకు లంచాలు ఇచ్చి దొడ్డిదారిన చట్టవ్యతిరేక పనులు చేయించే పైరవీకారుల ఆట కట్టించి అక్రమార్కుల పాలిట సింహస్వప్నమైనారు. జనంతో జేజేలు కొట్టించుకున్న ఈరెల్లిని ఏడాది కూడా చర్లలో పనిచేయించకుండా అకస్మాత్తుగా బదిలీ చేసి ఏసీబీ కేసులో ఇరుక్కున్న డీటీ భరణిబాబుకి ఇన్‌చార్జి తహశీల్దార్‌గా పోస్టింగ్ ఇవ్వడం పట్ల అప్పట్లో విమర్శలు వినిపించాయి. ఏసీబీ కేసులో విచారణ ఎదుర్కొంటున్న డీటీకి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాధాన్యతలేని లూప్‌లైన్ పోస్టు ఇవ్వాల్సి ఉండగా ఆయన కోసం ఏకంగా తహశీల్దార్‌ని బదిలీచేసి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించడం ఏంటని అప్పట్లోనే ప్రజలు ప్రశ్నించారు. పైరవీలకు తలొగ్గి అప్పట్లో ఉన్నతాధికారులు తప్పుడు నిర్ణయం తీసుకొని గాడిలోపడిన చర్ల మండలాన్ని మళ్ళీ దారి తప్పించారనే టాక్ వినిపించింది.

**మళ్ళీ తెరపైకి వచ్చిన మాఫియా...**

ఈరెల్లి దెబ్బకి సైలెంట్ మోడ్‌లోకి వెళ్ళిన భూమార్పిడి పైరవీకారులు, కబ్జాకోర్లు, ఇసుక, మట్టి, గ్రావెల్ మాఫియా, నకిలీ సర్టిఫికెట్ల టీమ్ భరణిబాబు వచ్చాకనే మళ్ళీ తెరమీదకు వచ్చి రెచ్చిపోతున్నట్లుగా చర్ల మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇపుడు వీరి విచ్చలవిడి తనానికి అడ్డుఅదుపు లేకపోయింది. భూఆక్రమణదారులకు పొజిషన్ సర్టిఫికెట్లు ఎలా ఇస్తున్నారని జనం ప్రశ్నిస్తున్నారు. రకరకాల కారణాలతో ప్రభుత్వ భూముల ఆక్రమణలు యదేశ్ఛగా జరిగిపోతున్నాయి. ఇది అన్యాయం అని ప్రశ్నించినా జోక్యం చేసుకొనే అధికారులు కరువైనారు. చూస్తుండగానే రెవిన్యూ రికార్డులు మారిపోతున్నాయి. పరపతి, పలుకుబడి కలిగిన వారు కోర్టులను అడ్డం పెట్టుకొని లాభపడుతున్నారు.

అవినీతి అధికారులు వీరికి ఊతం ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ముడుపుల రూపంలో లక్షలాది రూపాయలు చేతులు మారుతు న్నాయనే విమర్శలు కోకొల్లలు. అక్రమార్కులకు, అధికారులకు నడుమ దళారీ వ్యవస్థ తయారై పెట్రేగిపోతోంది. సమాజానికి మేలు చేస్తున్నట్లుగా దళారులు పోజులు కొట్టడం గమనార్హం. ఇసుక ద్వారా పంచాయతీకి వచ్చే ఆదాయానికి గండిపడింది. ప్రభుత్వ, ప్రైవేటు పనుల వద్ద, ఊరినిండా ఇసుక కుప్పలు దర్శనమిస్తున్నా ఇవి ఎక్కడివి, ఎలా వచ్చాయని అడిగే అధికారిలేడు. రేయింబవళ్ళు అనుమతులులేని తోలకాలు జరుపుతున్నా పట్టుకునేవారులేరు. అక్రమాలను పట్టించు కునే అధికార యంత్రాంగం కరువైంది. దీంతో చర్ల మండలం అక్రమాలకు అడ్డాగా మారిందని జనం బహిరంగంగా మాట్లాడుతున్నారు. మండల స్థాయిలో జరిగే అక్రమాలను కట్టడి చేయడంలో జిల్లా రెవిన్యూ యంత్రాంగం కనీస దృష్టిపెట్టడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా చర్ల మండలంలో రెవిన్యూశాఖ లోపాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టిపెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## నలభై వేలు కొట్టు..
## దివ్యాంగ సర్టిఫికెట్ పట్టు

దివ్యాంగ సర్టిఫికెట్ కోసం మంచి మనిషిని మానసిక దివ్యాంగునిగా మార్చినట్లు తెలుస్తోంది. దళారులతో కుమ్మక్కైన డాక్టర్లు డబ్బుల కోసం దివ్యాంగ సర్టిఫికెట్ల జారీ నిబంధనలు పట్టించుకోకుండా అంతా తమ ఇష్టం. అడిగేవారు ఎవరన్నట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు నెలకొన్నాయి. ప్రభుత్వ పథకాల కోసమే కొందరు దివ్యాంగ సర్టిఫికెట్ల కోసం అడ్డదారులు తొక్కుతున్నట్లు తెలుస్తోంది. దీనిని డాక్టర్లు, పైరవీకారులు, దళారులు అంతా కలిసి క్యాష్ చేసుకుంటున్నట్లు వినికిడి. నేలకొండపల్లి, కూసుమంచి, తిరుమలాయపాలెం, ముదిగొండ లాంటి చోట్ల అనేకమంది దొడ్డిదారిన సర్టిఫికెట్లు పొంది దర్జాగా ప్రభుత్వ పెన్షన్లు పొందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. స్లాట్ బుకింగ్ మొదలు సర్టిఫికెట్ ఇచ్చే వరకు మూడు నాలుగు దపాలుగా డబ్బులు దండుకుంటారనే ఆరోపణలు ఉన్నాయి. దళారుల చేతుల్లో మోసపోయి సర్టిఫికెట్లు రాని కొందరు ఈ అక్రమాలను బహిర్గతం చేస్తున్నారు. ఆయా గ్రామాలలో రచ్చబండ పంచాయతీలు కూడా చేసినట్లు సమాచారం. సదరం సర్టిఫికెట్లు కోసం ధాన్యం అమ్మి, వడ్డీలకి తెచ్చి మరీ దళారులకు ఇచ్చి మోసపోయిన పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. సదరం సర్టిఫికెట్ల నకిలీ మజిలీలో కొందరు మీ సేవ నిర్వాహకుల హస్తం ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తిలాపాపం తలా పిరికెడు అన్నట్లు అందరు కలిసి దివ్యాంగులను దోచుకుంటున్న తీరుపై జిల్లా కలెక్టర్ దృష్టిపెట్టి విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు...

## రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఈసీ అనుమతి..

కలుగకుండా జాగ్రత్తలు చేపట్టాలని పోలీసు శాఖను ఆదేశించారు. సభా ప్రాంగణం పరిసర పారంతాలలో పారిశుధ్య పనుల నిర్వహణ తోపాటు తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, రోడ్డుకు ఇరువైపులా రంగురంగుల జెండాలను అలంకరించాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక శాఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని అన్నారు.

## మళ్ళి వాయిదా.....

**న్యూఢిల్లీ :** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ నాయకురాలు కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఈ కేసులో వాదనలను సోమవారానికి వాయిదా వేసింది ధర్మాసనం. ఈడీ అరెస్ట్ చేసిన విధానం.. కేసులో కవిత పాత్ర గురించి దర్యాప్తు సంస్థ చెప్పిన విషయాలపై కవిత తరఫున న్యాయవాది కోర్టుకు వివరించారు. దీనికి సంబంధించి ఆదివారం సాయంత్రం లోపు కౌంటర్ కాపీని కవిత న్యాయవాదికి మెయిల్ ద్వారా ఇవ్వాలని ఈడీ, సీబీఐ ని హైకోర్టు ఆదేశించింది. సోమవారం నాడు రెండు కేసుల్లో కవిత తరఫున వాదనలు పూర్తి చేయాలని హైకోర్టు ధర్మాసనం సూచించింది. మంగళవారం నాడు ఈడీ, సీబీఐ వాదనలు వింటామన్నారు న్యాయమూర్తి. అనంతరం కవిత బెయిల్ పిటిషన్లపై విచారణను సోమవారానికి వాయిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది.

## దేశాబివృద్ధికి పాటుపడే వారికి ఓటేయండి



రిజర్వేషన్లను రద్దు చేయాలని ఇండియా కూటమి ప్రయత్నిస్తోంది. వారి కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలి. రానున్న ఎన్నికల్లో బీజేపీకి అఖండ విజయాన్ని కట్టబెట్టాలని మోదీ ఓటర్లను కోరారు. ఆరో దశ లోక్ సభ ఎన్నికల ప్రచారం ముగియడంతో ఆయా పార్టీల అధినేతలు ఏడో దశ ఎన్నికలపై దృష్టి పెట్టారు. దేశ వ్యాప్తంగా జూన్ 1న ఏడో దశ పోలింగ్ జరగనుంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్‌లో మోదీ ప్రచారాన్ని ప్రారంభించారు. ఆయన ఇవాళే ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలో ఉన్న పంజాబ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో మొత్తం 57,11,969 మంది ఓటర్లు ఉన్నారని ప్రధాన ఎన్నికల అధికారి మనీష్ గార్గ్ తెలిపారు. 2019లో 53,30,154 మంది ఉండగా 3,81,815 మంది ఓటర్లు పెరిగారని వెల్లడించారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలోని నాలుగు లోక్‌సభ నియోజకవర్గాలను కైవసం చేసుకున్న బీజేపీ ఈసారి అన్ని సీట్లల్లో పాగా వేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## బస్సు తప్పా అన్ని పథకాలు తుస్సే

జర్నలిస్టుల సంక్షేమం కోసం రూ.100కోట్లు ఇస్తామన్న కాంగ్రెస్ రూ.100 రూపాయలు కూడా ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి గుణపాఠం చెప్పనున్నారని తెలిపారు. అబద్దాలు, మోసాలు, ఉన్న పథకాలు ఊదరగొట్టటం తప్పా.. కాంగ్రెస్ ప్రజలకు చేసింది ఏమిలేదని విమర్శించారు.తమ్మినేని వీరభద్రం తీన్మార్ మల్లన్నకు మద్దతు తెలపడం ముదిగొండ అమరవీరుల ఆత్మ క్షోభిస్తుందని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ ఎస్ ప్రవీణ్ అన్నారు. ప్రశ్నించే గొంతుక అని చెప్పుకునే తీన్మార్ మల్లన్న.. ఏ రోజైన పేద విద్యార్థుల కోసం మాట్లాడలేదన్నారు. 56 కేసులున్న తీన్మార్ మల్లన్న పట్టభద్రులగా ఎన్నుకుంటారా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ..నిరుద్యోగ భృతి, ఉద్యోగ నోటిఫికేషన్, జాబ్ క్యాలెండరు లేదు.. తనను గెలిపిస్తే నిరుద్యోగుల, ఉద్యోగుల పట్ల ప్రశ్నించే గోతుకకై పోరాడుతా అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జీవో నెంబర్ 46 ఎందుకు రద్దు చేయడం లేదని.. తాను ఎమ్మెల్సీ గా గెలిస్తే నా జీతంతో పేద విద్యార్థుల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తా అని హామీ ఇచ్చారు.

## నేడు ఆరో దశ ఎన్నికలకు సర్వం సిద్ధం

ఏకంగా 889 మంది అభ్యర్థుల బరిలో ఉన్నారు.గత నెలలో ఎన్నికల సంఘం జమ్మూకశ్మీర్‌లోని అనంతనాగ్-రాజౌరీ లోక్‌సభ స్థానానికి పోలింగ్ తేదీని లాజిస్టికల్, కమ్యూనికేషన్ అండ్ కనెక్టివిటీకి సంబంధించి అడ్డంకుల కారణంగా మే 7 నుండి మే 25 కు మార్చింది. ఇక రేపు జరగనున్న ఎన్నికలకు ఇప్పటికే ఎలక్షన్ కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. శనివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఇక దేశవ్యాప్తంగా పోలింగ్ జరగనున్న నియోజకవర్గాలు చూస్తే.. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని సుల్తాన్‌పూర్, ప్రతాప్‌గఢ్, ఫుల్పూర్, అలహాబాద్, అంబేద్కర్ నగర్, శ్రావస్తి, డొమ్రియాగంజ్, బస్తీ, సంత్ కబీర్ నగర్, లాల్‌గంజ్, అజంగఢ్, జౌన్‌పూర్, మచ్లిషహర్, భదోహి పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని తమ్లుక్, కంఠి, ఘటల్, ఝర్‌గ్రామ్, మేదినీపూర్, పురూలియా, బంకురా, బిష్ణుపూర్ హర్యానా రాష్ట్రంలోని అంబాలా, కురుక్షేత్ర, సిర్సా, హిసార్, కర్నాల్, సోనిపట్, రోహ్తక్, భివానీ-మహేంద్రగఢ్, గుర్గావ్, ఫరీదాబాద్ జార?ండ్ రాష్ట్రంలోని గిరిడి, ధన్‌బాద్, రాంచీ, జంషెడ్‌పూర్ బీహార్ రాష్ట్రంలోని వాల్మీకి నగర్, పశ్చిమ్ చంపారన్, పూర్వి చంపారన్, షెయోహార్, వైశాలి, గోపాల్‌గంజ్ , శివన్, మహారాజ్‌గంజ్ ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్, పూరి, ధెంకనల్, కియోంజర్ , కటక్, సంబల్పూర్ జమ్మూ కశ్మీర్ (కేంద్రపాలిత ప్రాంతం) లో అనంతనాగ్-రాజౌరి ఢిల్లీ (కేంద్రపాలిత ప్రాంతం) లో చాందినీ చౌక్, ఈశాన్య ఢిల్లీ, తూర్పు ఢిల్లీ, న్యూఢిల్లీ, వాయువ్య ఢిల్లీ, పశ్చిమ ఢిల్లీ, దక్షిణ ఢిల్లీలలో జరుగనున్నాయి.

## మోసపోతే గోస పడతాం

**నల్లగొండ, మే24: (నినాదం న్యూస్) :**మోసపోతే గోస పడుతాం అని చెప్పినం. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోవిచక్షణతో ఓటెయ్యాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నకిరేకల్‌లో గ్రాడ్యుయేట్ ఓటర్ల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ అని చెప్పి పచ్చి మోసం చేశాడు. ధాన్యం బోనస్ విషయంలో కూడా మాట తప్పిండని విమర్శించారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ అంటూ అన్ని బోగస్ మాటలు మాట్లాడుతున్నాడని సీఎంపై మండిపడ్డారు. ఆరు గ్యారంటీలతో అభూతకల్పనలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఇన్ని అబద్దాలు ఆడుతున్న కాంగ్రెస్‌కు ఓటుతో సరైన బుద్ధి చెప్పాలన్నారు. అలాగే విద్యుత్ కూడా సరిగా ఇవ్వడం లేదని ఆరోపించారు. ఓట్లప్పుడు మాత్రమే రైతుబంధు ఇస్తుండు, మహిళలకు రూ.2,500 ఇస్తా అని మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు కూడా నిర్లజ్జగా అబద్దాలు ఆడుతున్నారని ఘాటుగా విమర్శించారు. దేవుళ్ల మీద ఓట్లు వేస్తూ రేవంత్ రెడ్డి పూటకో అబద్ధం అడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఉద్యోగాలు ఇచ్చినం అని అబద్దాలు అడుతున్నాడు. 30 వేల ఉద్యోగాలు కేసీఆర్ రిక్రూట్మెంట్ చేస్తే వాటికి కాగితాలు పంచుతూ సీఎం అబద్దాలు అడుతున్నాడని విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి గొప్ప విద్యావంతుడు అతనికి ఓటేస్తే ప్రభుత్వంపై కొట్లాడుతాడని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి పచ్చి బ్లాక్ మెయిలర్. అతను అబద్దాలు ఆడే వ్యక్తి. 56 క్రిమినల్ కేసులు ఉన్నాయని గుర్తు చేశారు. అమ్మాయిలు పెట్టిన కేసులే పది దాకా ఉన్నాయి. అతను చేసేవి అన్నీ లంగ పనులేనని ఘాటు విమర్శించారు. అతన్ని చట్టసభల్లోకి రానివ్వకుండా బుద్ధి చెప్పాలన్నారు. జీవో 46 ని రద్దు చేసేందుకు మా ప్రభుత్వంలో అన్నీ సిద్ధం చేసినం. దురదృష్టవశాత్తు అప్పటికే ఎన్నికల కోడ్ వచ్చింది. ప్రాసెస్ అంతా నిలిచిపోయింది. ఇప్పుడు ఆ జీవోను రద్దు చేసేంత వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. నిజాలను బట్టబయలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలపై కేసులు పెడుతున్నారని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.కానీ అధికార పార్టీ నాయకులే తప్పుడు ప్రచారం చేస్తే వారిపై ఎందుకు కేసులు నమోదు చేయడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. నా బంధువుకు రూ. 10 వేల కోట్ల కొవిడ్ కాంట్రాక్ట్ వచ్చిందని సీఎం ఆరోపించారు. సచివాలయం కింద నిజాం నగలు తవ్వుకున్నట్లు నకిలీ కథ అల్లారు. కేంద్ర హోం మంత్రి నకిలీ వీడియోను రేవంత్ రెడ్డి ప్రచారం చేశారు. ఓయూకు చెందిన నకిలీ సర్క్యులర్‌ను సీఎం పోస్టు చేశారు. మరి నకిలీ వార్తలు ప్రచారం చేస్తున్న వ్యక్తిని జైల్లో ఎందుకు పెట్టరు అని కేటీఆర్ రాష్ట్ర పోలీసు యంత్రాంగాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇకపోతే టీఎస్ ఆర్టీసీ కొత్త లోగో ప్రచారం విషయంలో బీఆర్ఎస్ నాయకులు, మద్దతుదారులపై కేసులు నమోదు చేయడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీరియస్‌గా స్పందించారు. ఈ అంశంపై ఎక్స్ వేదికగా డీజీపీ రవి గుప్తా, ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు అనుబంధంగా ఉన్నవారిపై కేసులు ఎందుకు పెట్టలేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఆర్టీసీ కొత్త లోగో అంటూ ప్రచారం చేసిన ఎన్టీవీ, బిగ్ టీవీ చానెల్స్, వెలుగు దినపత్రికపై కేసులు ఎందుకు పెట్టలేదని అడిగారు. రాజకీయ పెద్దల మాటలు విని వేధిస్తే మిమ్మల్ని కూడా కోర్టుకు లాగుతామని కేటీఆర్ హెచ్చరించారు

# కిషన్ రెడ్డి మా బ్రాండ్ అంబాసిడర్

జగ్గారెడ్డి శుక్రవారం మీడియాతో మాట్లాడారు. కిషన్ రెడ్డికి వ్యవసాయ శాఖపై ఎలాంటి అవగాహన లేదని చెప్పారు. ధాన్యం మద్దతు ధర కేంద్రం నిర్ణయిస్తుందనే కనీస అవగాహన కిషన్ రెడ్డికి లేదన్నారు. 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని కిషన్ రెడ్డి అన్నారన్నారు. ప్రభుత్వ పాలన నచ్చే 25 మంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కిషన్ రెడ్డి ఒప్పుకున్నారని చెప్పారు. దివంగత ప్రధానమంత్రి అటల్ బీహారీ వాజ్‌పేయ్ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న వ్యక్తి కిషన్ రెడ్డి అని కొనియాడారు. అధికార పార్టీలు మంచి చేస్తే మెచ్చుకునే గుణం వాజ్‌పేయ్ లాగే కిషన్ రెడ్డికి వచ్చిందన్నారు. ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టలేరన్నారు. ఎన్ని ప్రయోగాలు చేసిన బీజేపీకి తెలంగాణలో స్థానం లేదన్నారు. మోదీ ఏ రాష్ట్రానికి వెళ్తే ఆ రాష్ట్రం బట్టలు, టోపీలు పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలను ప్రోత్సహించదని జగ్గారెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ కు చెందిన 25 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నారని చెప్పినందుకు కిషన్ రెడ్డి మాటలు స్వాగతిస్తున్నామని.. అదే జరిగితే సన్మానిస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి అన్నారు. కిషన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి బ్రాండ్ అంబాసిడర్ ఐనట్టున్నారు. ఐదేళ్లు సీఎం రేవంత్.. కాంగ్రెస్ ప్రభుత్వం సేఫ్. ప్రభుత్వాలను పడగొట్టే దాంట్లో బీజేపీ నేతలు ప్రొఫెసర్లు. తెలంగాణ లో బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా పడగొట్టే అవకాశం లేదు. బీజేపీ మళ్ళీ కేంద్రంలో అధికారంలోకి రాదని తేలిపోయింది. అందుకే రోజుకో భాషా.. రోజుకో వేషం మారుస్తున్నారు. కిషన్ రెడ్డి చాలా గొప్పవారు. అటల్ బీహార్ వాజ్ పాయ్ దారిలో నడుస్తున్నట్టు కనిపించింది. మంచి పని చేస్తే.. ప్రతిపక్షంలో ఉన్నా.. ప్రశంసించే గుణం వాజ్‌పాయ్ ది. నిండు పార్లమెంట్ లో ఇందిరాగాంధీని దుర్గమాతతో పోల్చారు. 25 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నారు అంటే.. ఐదు నెలల కాంగ్రెస్ పాలన బాగుందని అర్థం. కాంగ్రెస్.. రాష్ట్రంలో మంచి పాలన ఉందని ప్రశంస మాకు మంచిదేనని ఆయన పేర్కొన్నారు. బీజేపీ లో ఉన్న ఐదుగురిలో కూడా కొందరు బయటకు వస్తారని జగ్గారెడ్డి ఆరోపించారు. రంజాన్ రోజు ముస్లిం లు మా ఇంటికి బిర్యానీ పంపించే వాళ్ళు అని మోడీ చెప్పారు. ప్రభుత్వం రాదని భయం పట్టుకుని మాట్లాడుతున్నారు. వేషం మారింది..

భాషా మారింది. వంగి వంగి దండాలు పెడుతున్నారు మోడీ. కేటీఆర్ ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి మాట్లాడుతున్నరు. కేటీఆర్ మాట్లాడినా.. హరీష్ మాట్లాడినా రేవంత్ మీద బురద జల్లడమే. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు మీరు కూడా దందా చేశారా..? మీరు చేశారు కాబట్టి.. మేము కూడా చేస్తాం అనుకుని మాట్లాడుతున్నాడు కేటీఆర్. తెలంగాణలో హత్యా రాజకీయాలు లేవు.. ప్రభుత్వం దాన్ని ప్రోత్సహించదు. కేటీఆర్.. జూపల్లి మీద అభాండాలు వేస్తున్నారు. రాజకీయ విలువల గురించి కేటీఆర్ మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంటుందన్నారు.

## మల్లారెడ్డి చెరలో చెరువు శిఖం భూములు

**మేడ్చల్ :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డికి మరో షాక్తగిలింది. షామీర్ పేట్ మండలంలోని బొమ్రాసిపేట్ పెద్ద చెరువు శిఖం భూముల్లో నిర్మించిన ప్రహరీ గోడను అధికారులు కూల్చివేశారు. చెరువు ఎఫ్టీఎల్‌లో అక్రమ నిర్మాణాలు చేశారంటూ మల్లారెడ్డిపై ఫిర్యాదులు వచ్చాయి. దీంతో జేసీబీల సాయంతో చెరువులో నిర్మించిన ప్రహరీ గోడలను ఇరిగేషన్ ,రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. అలాగే పెద్ద చెరువును ఆక్రమించి నిర్మించిన మరికొన్ని నిర్మాణాలను కూల్చివేశారు. కాగా నగర శివార్లలోని కుత్బుల్లాపూర్ మండలం జీడిమెట్ల గ్రామంలోని సుచిత్ర పరిధిలో సర్వేనంబరు 82, 83లలో మాజీ మంత్రి మల్లారెడ్డి, ఇతరుల మధ్య నెలకొన్న భూ వివాదం తెలిసిందే. అయితే రెండున్నర ఎకరాల భూమి తనదేనంటూ మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్‌రెడ్డి వాదిస్తున్నారు. అందులో 1.11 ఎకరాల భూమి తమదని మరో 15 మంది చెబుతు న్నారు. కాగా నాలుగు రోజుల క్రితం సర్వే నెం.82లోని స్థలంలో మల్లారెడ్డి, ఆయన అల్లుడుకు.. మరో 15మంది మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఒక్కొక్కరం 400 గజాల చొప్పున గతంలో భూమిని కొనుగోలు చేశామని, కోర్టు సైతం తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని 15మంది పేర్కొంటున్నారు. అయితే ఆ స్థలంపై కోర్టు ఆర్డర్ ఉన్నందున స్థలంలో ఎలాంటి గొడవలు చేయొద్దని ఇరువర్గాలకు పోలీసులు సర్దిచెప్పారు. అయితే మల్లారెడ్డి అనుచరులు తమను భయపెడుతున్నారని పోలీసులకు 15మంది సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ భూముల వివాదం ఇంకా కొనసాగుతోంది. ఈ విషయంపై సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో బుధవారం మల్లారెడ్డి బాధితులు సమావేశం నిర్వహించారు. మరోసారి మల్లారెడ్డిపై బాధితులు సంచలన ఆరోపణలు చేశారు. పూలు, పాలు అమ్ముడే కాదు... మల్లారెడ్డి భూ కబ్జాలు కూడా చేస్తున్నాడు. పేట్ బషీరాబా ద్‌లోని 82 సర్వే నంబర్‌లో ఎకరం 29 గుంటల కన్నా.. ఎక్కువ ఉంటే మీకు సారీ చెప్పి రాజకీయాల నుంచి వెళ్లిపోతానని మల్లారెడ్డి చెప్పాడని... కానీ మమ్ముల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు. రెవెన్యూశాఖ అధికారులు ఆదివారం చేసిన సర్వేలో 82 సర్వే నంబర్‌లో మల్లారెడ్డికి చెందిన ఎకరం 29 గుంటలతో పాటు.. మాకు చెందిన 33 గుంటలు అందులో కలిసిపోయింది. మల్లారెడ్డికి చెందిన ఎకరం 29 గుంటలు వదిలేసి.. మా 33 గుంటలను మాకు పొజిషన్ ఇప్పించాలి. మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి ముందే ఈ సర్వే జరిగింది. మల్లారెడ్డి మాట మీద నిలబడాలి‘ అని బాధితులు పేర్కొన్నారు.

## ఆలోచించి ఓటు వేయాలి

ఈసారి బీజేపీ మార్చేసింది. కాకపోతే ఢిల్లీ ఓటర్ల తీర్పు విభిన్నంగా ఉంటుంది. 2019లో బీజేపీకి విజయాన్ని కూడబెట్టిన హస్తిన ఓటర్లు, మరుసటి ఏడాది ఢిల్లీ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో ఆప్ వైపు మొగ్గ చూపారు. ఈసారి అక్కడ ఎన్నికల ఉత్కంఠబరితంగా సాగుతున్నాయి. సీఎం కేజ్రీవాల్ అరెస్ట్, బెయిల్‌పై ఆయన రావడం ఒక ఎత్తయితే, ముఖ్యమంత్రి భద్రతా సిబ్బంది ఒకరు ఎంపీ స్వాతిమాలీవాల్‌పై దాడి చేయడం వంటి ఘటనలు కలకలం రేపాయి. ఈ నేపథ్యంలో ఓటర్లు ఎటువైపు మొగ్గుచూపుతారో చూడాలి. ఇదిలావుండగా ఢిల్లీ ఓటర్లను ఉద్దేశించి కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ మాట్లాడిన వీడియోను ఆ పార్టీ విడుదల చేసింది. ప్రజాస్వామం, రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఎన్నికలు చాలా ముఖ్యమైనవని గుర్తు చేశారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలు తారాస్థాయికి చేరాయని వివరించారు. ఈ పోరాటంలో ప్రజలు తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. ఢిల్లీలోని ఏడు నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఢిల్లీతోపాటు యూపీలోని-14, హర్యానా- 10, బీహార్-8, బెంగాల్-8, ఒడిషా-6, జారండ్- 4, జమ్మూకాశ్మీర్ ఒక్క స్థానానికి శనివారం ఉదయం పోలింగ్ మొదలుకానుంది. ఇప్పటివరకు ఐదు విడతల్లో 428 నియోజకవర్గాలకు ఓటింగ్ పూర్తి అయ్యింది. రేపటితో ఆ సంఖ్య 486కు చేరుకోనుంది.

## రాష్ట్రంలో రూ. 4 వేల కోట్లు వసూలు

**– ఆర్ఆర్ టాక్స్ పేరుతో తెలంగాణలో వసూలు – ఆ డబ్బును రాహూల్ గాంధీకి పంపిస్తున్నారు**

**– ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేయడం అసాధ్యం – ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్: గత ఆరు నెలలుగా తెలంగాణలో రూ. 4 వేల కోట్లు అక్రమంగా వసూలు చేసి, రాహుల్ గాంధీకి పంపిస్తున్నారని బీజేపీ నేత ఈటల రాజేందర్ ఆరోపించారు. పరకాలలో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. "సాక్షాత్తూ దేశ ప్రధానమంత్రే ఈ గడ్డ మీదకు వచ్చి ఈ ప్రభుత్వం డబుల్ ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తోందని చెప్పాడంటే ఆలోచించండి. ప్రతీ ఒక్కరూ బీజేపీ తరపున ప్రేమేందర్ రెడ్డికే ఓట్లు వేస్తామంటున్నారు. గత ప్రభుత్వం కానీ, ప్రస్తుత ప్రభుత్వం కానీ ఏళ్లుగా టీచర్లకు జీతాలు చెల్లించడం లేదు. గతంలో కేసీఆర్ అన్యాయం చేసినందుకు ఇంటికి పంపించారు. బీఆర్ఎస్ పార్టీ పదేళ్లుగా డీఏలు చెల్లించలేదు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా తమ హామీలు నిలబెట్టుకోలేదు. ఈటల రాజేందర్ అన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా హామీలు నిలబెట్టుకోలేనందుకు బుద్ధి చెప్పాలి. నిజాలు తెలుసుకుని ఓటును సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరుతున్నాను." అని ఆయన వ్యాఖ్యానించారు. ఎత్తిన జెండా దించకుండా, నమ్మిన సిద్దాంతం కోసం ప్రజల కోసం పార్టీ కోసం జీవించిన వ్యక్తి ప్రేమేందర్ రెడ్డి అని ఈటల రాజేందర్ అన్నారు. "నల్గొండలో ఒక వ్యక్తి నడమంత్రపు సిరితో బీజేపీ ఎక్కడుంది అని అడిగాడు. 4 వ తేదీన తెలుస్తుందని చెప్పి వచ్చా. చాపకింద నీరులా తెలంగాణలో బీజేపీ పార్టీ బలం పుంజుకుంటోంది. చీమలు పుట్టలు పెడితే పాములు దూరినట్లు, మనమందరం కొట్లాడితే తెలంగాణ వచ్చింది. దీనిలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడు. ప్రశ్నించే గొంతు అంటూ మాట్లాడుతూ ఉంటారు ముఖ్యమంత్రి. కానీ ఇప్పుడు అధిష్టానం చేతిలో పిల్లిలా తయారయ్యారు. అధికార పార్టీలో ఉంటే ప్రశ్నించే అవకాశం ఉండదు. నేను పది రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా ఎంతోమందితో భేటీలు, మీటింగులు నిర్వహించాను. అడ్వకేట్లతో, డాక్టర్లతో, నిరుద్యోగులతో, ఉపాధ్యాయులతో, ఉద్యోగులతో, అంగన్ వాడీలతో, ప్రైవేట్ ఉద్యోగులతో సమావేశాలు జరిగాయి. వారందరూ ఎన్నో బాధలు చెప్పుకున్నారు. శాసన సభలో కొట్లాడడానికి మనపార్టీ వాళు న్నారు. అలాగే శాసన మండలిలో కూడా ఏవీఎన్ రెడ్డి గారితో పాటు ప్రేమేందర్ రెడ్డి కూడా కొట్లాడడానికి రెడీగా ఉన్నారు. గత రెండు దశాబ్దాలుగా ప్రజాజీవితంలో ఉన్నాం. ప్రజల పక్షాన నిలబడి కొట్లాడడానికి బీజేపీ పార్టీ ఎప్పుడూ సిద్దంగా ఉంటుంది." అని ఈటల పేర్కొన్నారు. ఆగస్టు 15 లోపల రుణమాఫీ చేయడం అసాధ్యమని మాజీ మంత్రి బీజేపీ నేత ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## హైదరాబాద్‌లో కిడ్నీ రాకెట్

**హైదరాబాద్, మే24 (నినాదం న్యూస్) :**నగరంలో మరో అంతర్జాతీయ కిడ్నీ రాకెట్ గుట్టు రట్టయ్యింది. కేరళకు చెందిన యువకుడి మృతితో ఆ రాష్ట్ర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కీలక సూత్రధారి హైదరాబాద్‌కుచెందిన వైద్యుడిగా గుర్తించారు. కొంతకాలంగా పేదలకు డబ్బు ఆశ చూపి విదేశాలకు తీసుకువెళ్లి కిడ్నీ మార్పిడి చేస్తూ దందా సాగిస్తున్నారు. కిడ్నీ మార్పిడి చేయించుకున్న యువకుడు మృతిచెందడంతో ఈ వ్యవహారం బయటకొచ్చింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. కేరళలో ఓ యువకుడు అనారోగ్యంతో మృతిచెందాడు. దీనిపై బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ కుమారుడి ఈ మధ్యనే కిడ్నీ మార్పిడి చేయించుకున్నాడని, అందుకు దళారులు రూ.20లక్షలు ఆశ చూపారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు సబిన్ అనే దళారిని కోచి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకుని విచారించారు. కీలక సూత్రధారులు హైదరాబాద్‌కు చెందిన డాక్టర్, మరో ముగ్గురు కలిసి దందా నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. యువకుడిని ఇరాన్ తీసుకువెళ్లి కిడ్నీ మార్పిడి చేశారని, రూ.20లక్షలు ఇస్తామని చెప్పి రూ.6లక్షలే ఇచ్చినట్లు దర్యాప్తులో తేలినట్లు కేరళ పోలీసులు పేర్కొన్నారు. దర్యాప్తులో భాగంగా కేరళ పోలీసులు హైదరాబాద్ చేరుకున్నారు. హైదరాబాద్, కేరళకు చెందిన 40మంది యువకులను ఇరాన్ దేశం తీసుకువెళ్లి కిడ్నీ మార్పిడి చేయించినట్లు పోలీసులు తెలిపారు. బాధితుల్లో ఎక్కువమంది పేదలే ఉన్నట్లు వారు తెలిపారు. నగరానికి చెందిన ఒక వైద్యుడితోపాటు మరో ఇద్దరు దళారుల కోసం కేరళ పోలీసులు వెతుకుతున్నారు. కేరళలోని ఎర్నాకులం కేంద్రంగా వ్యవహారం నడుపుతున్నారని, పేదలను టా÷-గ్గ్÷ట్ చేసుకుని నగదు ఆశ చూపి వారి జీవితాలతో ఆడుకుంటున్నారని కేరళ పోలీసులు పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ నేతల పెడబొబ్బలు !

దొంగే దొంగాదొంగా అని అరవాలి. ..అల్లరి చేయాలి. గాయ్ చేయాలి. గత్తర లేపాలి. ఇప్పుడు అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ అదే చేస్తోంది. అప్పులు చేశారంటే సమాధానం లేదు. కాళేశ్వరం కుప్ప చేశారంటే మాటల్లేవు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందంటే ..అది పోలీసులు చేసే పనులంటూ.. దాటవేత... ఒక్కటేంటి.. పదేళ్లలో తెలంగాణను చిక్కుముడులు వేసి కోలుకోకుండా దెబ్బవేసిన ఘనత కల్వకుంట వారిది. అయినా ఇంకా పెడబొబ్బలు పెడుతున్నారు. తెలంగాణకు అన్యాయం జరిగిందని అంటున్నారు. ఆరు నెలల్లోనే అస్తవ్యస్తం అయ్యిందని గావు కేకలు పెడుతున్నారు. కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులు ఎక్కడికి వెళ్లినా అంగట్లో పెద్దమ్మలోళ్లు అరిచినట్లుగా చేస్తున్నారు. పాలేందో నీళ్లేందో తేలిపోయిందట... వద్దురా ఈ కాంగ్రెస్ పాలన అని ప్రజలు మొత్తుకుంటున్నారట.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందట.. వడ్లకు బోనస్ కాదు కదా అసలు వడ్లే కొనడం లేదట.. రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారట.. రేవంత్ ప్రభుత్వం రివర్స్ గేర్‌లో వెళ్తోందట...మంచి నీళ్లు రావడం లేదు.. కరెంటు లేదు.. పథకాలు బంద్ అయ్యాయట.. కేసీఆర్ హయాంలో రైతులకు కరెంటుకు ఇబ్బంది లేనేలేదట. కాంగ్రెస్ వచ్చాక మోటర్లు కాలిపోతున్నాయట. వడ్లకు బోనస్ బోగస్.. రైతుభరోసా రాలేదు. మహిళలకు 2500 రాలేదు.. అవ్వాతాతల కు 4 వేల పింఛన్ రాలేదు. రైతులకు 2 లక్షల రుణమాఫీ కాలేదు.. ఒక్క ఉచిత బస్సు తప్ప అన్నీ తుస్ అని అట. నిరుద్యోగులకు 4 వేల భృతి ఇస్తామని ఇవ్వడం లేదట.. ఇలా ఎందుకు జరిగిందన్న ఇంగితం లేకుండా మాట్లాతున్నారు. అడిగేవారు లేరనుకుంటున్నారు. తెలంగాణను అధోగతి పాలు చేసిన బిఆర్ఎస్ ఇప్పుడు ఎదురుదాడి చేయడం దుర్మార్గం తప్ప మరోటి కాదు. నిజంగా ఇవన్నీ ఇవ్వాలంటే రాష్ట్రం గాడిలో ఉందా లేదా చెక్ చేయాలి. కానీ కారులో వచ్చిన కల్వకుంట్ల వారు బంగారు తెలంగాణ... ధనిక తెలంగాణ అంటూ ఊదరగొట్టి కరిమింగిన వెలగపండును చేసి వెళ్లారు. వారి నిర్వాకంపై ప్రపంచ మంతా కోడై కూస్తుంటే ప్రజలకు తెలియకుండా..వారి మదిలో చేరుకుండా గత్తర లేపుతున్నారు. నిజానికి గత ప్రభుత్వాలు చేసిన పాపాలపై ఆనాటి పాలకలును నిలదీసి కక్కించేలా చట్టాలు రావాలి. ఉత్త పుణ్యానికి తెలంగాణను పూర్తిగా డొల్లగా మార్చారు. చెప్పుకుంటూ పోతే అనేక విషయాలు చర్చించవచ్చు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లు అందడంలేదంటే కారణం..గత ప్రభుత్వం. ఉద్యోగుల సప్లిమెంటరీ బిల్లులు క్లియర్ కావడం లేదంటే గత పాలకులే కారణం. ఇలా చెప్పుఉంటూ పోతే అనేక విధాలుగా అప్పులకుప్ప చేసి అందమైన బొమ్మను చూపారు. ప్రభుత్వ ఆస్పత్రులకు మందులు సరఫరా చేసే కంపెనీలకు బిల్లుల చెల్లింపు జరగలేదు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకూ చెల్లింపుల్లేవు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేరుకు పోయిన బిల్లులు ఇప్పటికీ క్లియర్ కావడం లేదు. ఖజానాలో సొమ్ములేక ప్రభుత్వం వీటిని పెండింగ్‌లో పెడుతోంది. దీంతో ఆయా వర్గాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. కాలేజీ యాజమాన్యాల నుంచి విద్యార్థులకు సమస్యలు ఎదురవుతుండగా, ఆస్పత్రుల్లో మందులు లభించక, ఆరోగ్యశ్రీ సేవలు సవ్యంగా అందక రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన బకాయిలు చెల్లించకపోవడంతో కాలేజీల నిర్వహణ కష్టంగా మారిందని యాజమాన్యాలు వాపోతున్నాయి. కాలేజీలను మూసేసుకునే పరిస్థితి దాపురిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు ఔషధ కంపెనీలు తమకు బకాయిలు చెల్లించకపోతే ప్రభుత్వ ఆస్పత్రులకు మందులు సరఫరా చేయలేమంటూ చేతులెత్తేస్తున్నాయి. ఇక ఆరోగ్యశ్రీ బిల్లులు పది నెలలుగా క్లియర్ కావడం లేదని నెట్‌వర్క్ ఆస్పత్రుల సంఘం అంటోంది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉండడానికి గతంలో కెసిఆర్ ప్రభుత్వ నిర్వాకం తప్ప మరోటి కాదు. వారు చేసిన అప్పులకు వడ్డీలు తడిసి మోపెడు అయ్యాయి. నెలవారీగా సమకూరుతున్న రాబడులు.. నెలవారీ వ్యయాలకే సరిపోతుండడంతో ప్రభుత్వ ఖజానాలో సొమ్ము మిగలడం లేదు. జీతాలు చెల్లించడం గగనంగా మార్చారు. రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగ్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌ల బకాయిలు ఐదేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్నాయంటే ఎంత దారుణంగా గత ప్రభుత్వం వ్యవహరించిం దో చర్చించాలి. 2019-20 సంవత్సరం నుంచి ఫీజులను ప్రభుత్వం కాలేజీ యాజమాన్యాలకు చెల్లించక పోవడంతో అవి భారీగా పేరుకుపోయాయి. వీటికి ప్రతి ఏటా కొంత కలుస్తూ ప్రస్తుతం ఈ రెండు పద్దుల కింద రూ.6 వేల కోట్ల దాకా పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో రీయింబర్స్‌మెంట్ బకాయిలే రూ.4 వేల కోట్లకు పైగా ఉన్నట్లు సమాచారం. ఫలితంగా ఇంజనీరింగ్ పూర్తి చేసుకుని బయటికెళ్లబోయే విద్యార్థుల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. మరోవైపు ఇంటర్, డిగ్రీ పూర్తయిన విద్యార్థులు రెండు మూడేళ్ల క్రితమే కోర్సును పూర్తి చేసినా.. ఫీజు రీయింబర్స్ కాలేదు. ప్రధానంగా అప్పుల అసలు, వడ్డీలు చెల్లించాలంటేనే ప్రభుత్వానికి పెద్ద సమస్యగా మారింది. నెలవారీగా సమకూరుతున్న రాబడులు... నెలవారీ వ్యయాలకే సరిపోతున్నాయి. ఇందులో ప్రతి నెలా అన్ని రకాల రాబడుల ద్వారా రూ.12-14 వేల కోట్ల వరకు నిధులు సమకూరుతున్నాయి. నెలకు మరో రూ.4-5 వేల కోట్ల వరకు రుణాలు తీసుకుంటోంది. ఇలా వచ్చే రూ.18-19 వేల కోట్లను ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు, సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, అప్పుల కిస్తులు, వడ్డీ చెల్లింపులకు సర్దుతోంది. పర్యవసానంగా సప్లిమెంటరీ బిల్లుల క్లియరెన్స్‌కు ఖజానాలో సొమ్ము మిగలడం లేదు. అప్పుల అసలు, వడ్డీల కింద 2023-24లో ప్రభుత్వం రూ.53,978 కోట్లను చెల్లించాల్సి వచ్చింది. అంటే... నెలకు సగటున రూ.5 వేల కోట్లు అసలు, వడ్డీలకే సరిపోయాయి. ఉద్యోగుల వేతనాలు, పెన్షన్ల కింద రూ.4,500 కోట్లకు పైగా చెల్లించాలి. ఈ వడ్డీలు, వేతనాలే సింహభాగం నిధులను హరిస్తున్నాయి. ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని శాఖలను ఊడ్చేశారు. అందిన కాడికి కల్వకుంట్ల వారు అప్పులు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ మీద పడి కుటుంబమంతా ఏడ్చేస్తోంది. వీరికి తోడు బిజెపి వారు కూడా శాపనార్థాలు లంఖించుకున్నారు. ప్రభుత్వం రాగానే సర్దుకునే లోపే చేస్తున్న విమర్శలు..కేవలం చేసిన తప్పులను,అప్పులను కప్పి పుచ్చుకునేందుకే అని వేరుగా చెప్పాల్సిన పనిలేదు.

# నిరుద్యోగ భారతంలో మరో అంకం

## - ఐఐటిల్లో చదివిన వారికే ఉద్యోగాలు నిల్

## - కేంద్రం తీరుతో కానరాని ఉద్యోగాలు




**న్యూఢిల్లీ:** దేశంలో నిరుద్యోగం పెరుగుతున్నా..అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోలేక పోతున్నా బిజెపిలో అంతర్మథనం జరగడం లేదు. ఎందుకిలా అవుతుందో అన్న ఆలోచన చేయడం లేదు. పట్టాలు పట్టుకుని రోడ్డెక్కుతున్న నిరుద్యోగల సంఖ్య ఏటా కోట్లకు చేరుతోంది. తాజా గణాంకాలే ఇందుకు నిదర్శనం. ఘతన వహించిన ప్రధాని మోడీ నిరుద్యోగం గురించి మాట్లాడడం లేదు. ఐఐటిల్లో చదివి పట్టాలు పుచ్చుకున్న వారికే ఉద్యోగాలకు దిక్కులేకుండా పోయింది. ఇక మిగతా కాలేజీల్లో చదివిన వారి సంగతి ఎలా ఉంటుందో వేరుగా చెప్పాల్సిన పనిలేదు. దేశంలో విద్యా సంస్థల్లో ఐఐటిలకు ప్రత్యేక స్థానం ఉంది. ఐఐటిల్లో చదివిన వారికి మంచి ఉద్యోగాలు, లక్షల్లో వేతనాలు ఉంటాయని వింటుంటాం. కానీ, ప్రస్తుతం అందుకు భిన్నమైన పరిస్థితులు వెలుగుచూస్తున్నాయి. దేశంలోని వివిధ ఐఐటిల్లో విద్యనభ్యసిం చిన విద్యార్థుల్లో ఈ ఏడాది దాదాపు 38 శాతం మందికి క్యాంపస్ ఉద్యోగాలు దక్కలేదు. దేశంలో 61 శాతం పోస్ట్ గ్రాడ్యుయేట్లకు ఉద్యోగాలు దక్కలేదు. ఐఐటి కాన్పూర్ పూర్వ విద్యార్థి ధీరజ్సింగ్ సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా సేకరించిన సమాచారంలో పలు ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. ఈ ఏడాది మొత్తం 23 ఐఐటి క్యాంపస్ ల్లో దాదాపు 8 వేల మంది అంటే 38శాతం మందికి ఐఐటి విద్యార్థులకు ఉద్యోగాలు దక్కలేదని తేలింది. 2024లో 21,500 మంది విద్యార్థులు ఉద్యోగాలు కోసం నమోదు చేసుకోగా, కేవలం 13,400 మంది మాత్రమే ఉద్యోగాలు సాధించారు. మిగతా వారు 38 శాతం ఇంకా కొలువుల కోసం అన్వేషిస్తున్నట్లు వెల్లడైంది. రెండేళ్ల క్రితం నాటితో పోలిస్తే ఈ పరిస్థితి దాదాపు రెట్టింపు అయినట్లు ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. పాత తొమ్మిది ఐఐటిల్లో ఈ ఏడాది 16,400 మంది విద్యార్థులు ఉద్యోగాల కోసం నమోదు చేసుకోగా, వారిలో 6,050 మందికి అంటే 37 శాతం మందికి ఇంకా ఉద్యోగాలు దక్కలేదు. కొత్త 14 ఐఐటిల్లో అయితే ఈ పరిస్థితి మరింత క్షీణించింది. 5,100 మంది ఉద్యోగాలు కోసం నమోదు చేసుకోగా, ఇంకా 2,040 మందికి కొలువులు రాలేదని తేలింది. గతేడాది ఖరగ్‌పూర్ ఐఐటిల్లో 33 శాతం మంది విద్యార్థులకు ఉద్యోగాలు దక్కలేదని ధీరజ్ సింగ్ పేర్కొన్నారు. ఉద్యోగ నియామకాల్లో సంక్షోభ పరిస్థితుల కారణంగా ఇంకా ఉద్యోగాలు రాని విద్యార్థులు ఒత్తిడి, ఆందోళన, నిస్సహాయతతో ఉన్నారని ఆయన తెలిపారు. ఉద్యోగాలురాని విద్యార్థుల సంఖ్య రెట్టింపు కావడం దేశంలోని అత్యుత్తమ ఇంజినీరింగ్ కళాశాలల్లో అనిశ్చిత స్థితిని సూచిస్తుంది. దాదాపు 61 శాతం పోస్ట్‌గ్రాడ్యుయేట్‌లు ఇప్పటికీ చోటు చేసుకోలేదు. ఇది ప్రధాన కళాశాలలు, యువ గ్రాడ్యుయేట్లు ఎదుర్కొంటున్న ఎన్నడూ లేని విధంగా ఉద్యోగ సంక్షోభం నెలకొందని ధీరజ్ సింగ్ తెలిపారు. ఐటి ఢిల్లీలో గత ఐదేళ్లలో 22 శాతం మంది విద్యార్థులకు ఉద్యోగాలు దక్కకపోగా, 2024కు వచ్చేసరికి 40 శాతం మందికి అదే పరిస్థితి ఎదురైంది. గత రెండేళ్లలో 600 మందికి ఉద్యోగాలు దక్కలేదు. 2022 నుంచి 2024 వరకు పాత తొమ్మిది ఐఐటిల్లో నమోదు చేసుకున్న విద్యార్థుల సంఖ్య 1.2 రెట్లు పెరగ్గా, ఉద్యోగాలు సాధించనివారి సంఖ్య 2.1 రెట్లు పెరిగింది. అలాగే, నూతన ఐఐటిల్లో నమోదిత విద్యార్థుల సంఖ్య 1.3 రెట్లు పెరిగింది. కానీ ఉద్యోగాలు దక్కని విద్యార్థుల సంఖ్య కూడా 3.8 రెట్లు పెరిగింది. ఈ సంక్షోభం విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. ఈ ఏడాది ఆరుగురు ఐఐటి విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా, అనేక మంది తీవ్రమైన ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలు ఎదుర్కొంటున్నట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. ఇది పాలకుల నిర్లక్ష్యం, దూరదృష్టి లోపంగా చూడాలి. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇవ్వడంలో మనం ఎందుకు విఫలం అవుతున్నామో అధ్యయనం చేయాలి. అవసరమైన తక్షణ చర్యలు తీసుకోవాలి.

# పర్యావరణానికి సవాల్‌గా వ్యర్థాలు

## మంచుకొండల్లో గుట్టల్లా పేరుకుంటున్న చెత్త - పర్వతారోహకులు, పర్యాటకుల తాకిడితో పెరుగుతన్న కాలుష్యం



న్యూఢిల్లీ:ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన పర్వత శిఖరం ఎవరెస్ట్ చెత్తకుప్పగా మారుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. పర్యాటకులకు తోడు, పర్వతారోహకులు వదిలేస్తున్న చెత్త కారణంగా పర్వత శ్రేణులు కాలుష్యం బారిన పడుతున్నాయి. ఇది మనకు తీరని నష్టం చేస్తుందని ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దీనినుంచి గుణపాటం నేర్చుకోవాల న్నారు. ప్లాస్టిక్ సహా వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల పర్యావరణం దెబ్బతింటోందన్నారు. మరో ముఖ్యంగా 8,848 మీటర్ల ఎత్తు ఉండే ఎవరెస్ట్ శిఖరంపై టన్నుల కొద్దీ చెత్త పేరుకుపోతున్నది. ఎవరెస్ట్ అధిరోహణకు ఏటా వేలా మంది పర్వతారోహకులు వెళ్తుంటారు. వీరంతా వాడి పడేసే వస్తువులు, ఇతరత్రా వాటి వల్ల ఎవరెస్టు పర్వతం ప్రపంచంలోనే ఎత్తయిన వ్యర్థ పదార్థాల డంపింగ్‌గా మారుతున్నది. గత కొన్నేండ్ల కార్యకలాపాల వల్ల పర్వతంపై 50 టన్నుల మేర చెత్త మిగిలి ఉండే అవకాశం ఉన్నదని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎవరెస్టు బేస్ క్యాంపు వద్ద ప్రతి సీజన్‌లో 75 టన్నుల వ్యర్థాలను తొలగిస్తుంటారు. ఇంకా పలు ప్రాంతాల్లో చెత్త పేరుకుపోవడం, దాన్ని తొలగించడం ప్రతి ఏడాది ఒక నిరంతర పక్రియగా మారింది. ఇది అత్యంత దారుణమైన నిజమని పురుషోత్తం రెడ్డి అన్నారు. ఇలాంటి వాటిని ఎలా నిర్మూలించుకోగలమో ఆలోచన చేయాలన్నారు. ఎవరెస్టు పర్వతం, దాని సమీపంలోని సాగరమాత నేషనల్ పార్క్‌కు ఏటా వేలాది మంది పర్యాటకులు వస్తుంటారు. 2014, 2017 మధ్య ఈ సంఖ్య రెట్టింపు అయింది. ప్రస్తుతం ప్రతి ఏడాది 60 వేల మంది వరకు విదేశీ పర్యాటకులు పార్కుకు వస్తున్నారు. వీరికి అదనంగా వేలాది నేపాలీ గైడ్స్ ఉంటుంటారు. వీరు ప్రతి ఏడాది 1,000 టన్నుల వ్యర్థాలను వదిలి వెళ్తారని ఒక అంచనా. అయితే ఇందులో చాలా వరకు పార్కులోనే ఉండిపోతున్నది. ప్రధానంగా పర్వతారోహణను ప్రారంభించే ఎవరెస్టు బేస్ క్యాంపు వద్ద అధికంగా వ్యర్థాలు పడి ఉంటున్నాయి. క్యాంపుల వద్ద ఉండే చెత్తను చాలా వరకు శుభ్రం చేస్తున్నప్పటికీ, పర్వతంపై ఉండే వ్యర్థాల మొత్తాన్ని క్లీన్ చేయడం సాధ్యపడటం లేదు. ఎందుకంటే అంత ఎత్తుకు వెళ్లి వాటిని సేకరించి మళ్లీ కిందకు తీసుకుని రావడం సాధ్యమయ్యే పనిగా లేదు. ఎవరెస్టుపై అత్యంత కాలుష్య ప్రాంతంగా నాల్గవ క్యాంపు ఉన్నది. ఇది పర్వతారోహకులు చివరగా ఆగే స్థలం. సముద్ర మట్టానికి 7,900 మీటర్ల ఎత్తులో ఉండే, డెత్ జోన్‌గా పిలిచే ఈ ప్రాంతం నుంచి వ్యర్థాలను తీసుకురావడం అంత సులభం కాదని ది ఎవరెస్టు ప్రాజెక్టు సీఈవో కౌఫ్‌మాన్ పేర్కొన్నారు. ఈ సైట్ వద్ద పర్వతారోహకులు కొంత సేపు మాత్రమే ఆగుతారు. తమ ప్రాణాలకు ముప్పు పొంచి ఉండే నేపథ్యంలో కిందకు దిగి వచ్చే సమయంలో చాలా త్వరగా వచ్చేస్తారు. ఈ క్రమంలో తమకు సంబంధించిన టెంట్లు, ఆక్సిజన బాటిళ్లు, స్టీల్ గిన్నెలు, స్పూన్లు వంటివి అక్కడే వదిలేస్తారు. వ్యర్థాల నిర్వహణను సాగరమాత పొల్యూషన్ కంట్రోల్ బోర్డు(ఎస్‌పీసీసీ) చేపడుతున్నది. 2014 నుంచి ఎవరెస్టు బేస్ క్యాంపును దాటి వెళ్లిన వారు తిరిగి 8 కేజీల వ్యర్థాలను తమ వెంట కిందకు తీసుకురావాలనే నిబంధన పెట్టారు. లేకుంటే 4 వేల డాలర్లు(రూ.3.3 లక్షలు) డిపాజిట్‌ను కోల్పోవాల్సి ఉంటుంది. వ్యర్థాల నిర్వహణకు ఎస్‌పీసీసీ ఎంత ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, సమస్య పూర్తిగా పరిష్కారం అవుతున్నట్టు కనిపించడం లేదు. మరోవైపు ఎవరెస్టుపై చెత్తను తొలగించడంలో నేపాల్ సైన్యం కూడా సహకారం అందిస్తున్నది. 2022లో ఎవరెస్టు, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో 34 టన్నుల వ్యర్థాలను తొలగించామని ఆర్మీ పేర్కొన్నది. ఈ క్రమంలో నిబంధనలు కఠినతరం చేయాలని ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి అన్నారు.

# మసక బారుతున్న కౌటుంబిక సంబంధాలు



భారతీయ సంస్కృతికి, సంప్రదాయాలకు, నాగరికత పురోగతికి మూలమైనది ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. ఆ వ్యవస్థ మూలాలే నేడు ఆధారాలను కోల్పోతున్నాయి. రక్త సంబంధము, సహచరత్వము, ఒకే నివాసం అంశాల విషయంలో కుటుంబ నైతిక, సామాజిక సూత్రాలు, సమైక్యత, సంఘటిత సమిష్టి జీవన విధానం గురించి ఈ కాలంలో పట్టింపులు లేకుండా పోతున్నాయి. కుటుంబం అనగా ఒకే గృహంలో నివసించే కొంత మంది మానవుల సమూహం. వీరు సాధారణంగా పుట్టుకతో లేదా వివాహముతో సంబంధమున్నవారు. సమాజంలో వివిధ మతపరమైన వివాహ చట్టాలు కుటుంబ వ్యవస్థను గుర్తించాయి. నాగరికత విస్తరణకు పూర్వమే మనదేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉందని వివిధ గ్రంథాలలో పొందుపరచబడి ఉంది. నాగరిక ప్రపంచంలోనూ మన దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మూడుపువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లింది. మనదేశంలో ఉమ్మడి కుటుంబాలు సిరిసంపదలతో తూలతూగాయనడంలో సందేహం లేదు. ఒక కుటుంబంలో తాత మొదలు వారి పిల్లలు వారి పిల్లలు ఇలా మూడు నుంచి నాలుగు తరాలు ఉమ్మడి అనే గొడుగు కింద ఒదిగి పోయేవి. ఇంటి లోని పెద్దకు అందరూ గౌరవం ఇవ్వాల్సిందే. ఆయన మాటే వేదవాక్కు. అందరిదీ ఉమ్మడి వ్యవసాయమే. సమష్టి సంపదనే, సమష్టి భోజనాలే ఉండే వంటే ముచ్చటేస్తుంది. తల్లిదండ్రులు, అత్తమామలు, అక్క చెల్లెళ్లు, అన్నదమ్ములు, బావా మరదళ్లు, బంధు మిత్రులు, తాతలు, బామ్మలు, మనవలు, మనవ రాండ్రతో కళకళలాడే ఉమ్మడి కుటుంబాలు ఆప్యాయతలు ప్రేమానురాగాలకు నిలయాలు. పిల్లలు చిన్నవయస్సులో ఉన్నపుడు తల్లిదండ్రుల చెంతనే ఉంటారు. వారు పెద్దవారై పెళ్ళిళ్ళు అయిపోతే ఎవరి కుటుంబాలు వారివే. అంటే ఒక కుటుంబం నుంచి మరిన్ని కుటుంబాలు ఉద్భవిస్తున్నాయి. ఒక కుటుంబం మరెన్ని కుటుంబాలను సృష్టించినప్పటికీ వంశవృక్షపు వేళ్లు మాత్రం మొదటి కుటుంబం వద్దే ఊనుకుని ఉంటాయి. అందుకే సంవత్సరంలో ఒక రోజైనా అందరూ కలుసుకోవాలని సరదాగా గడపాలని కోరుకోవడం సహజం. ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుకరించుకునే సమయం చిక్కని కుటుంబాలు ఎన్నో. కేవలం ఫోన్‌లోనో, మొబైల్‌లోనో యోగ క్షేమాలు కనుక్కునే కుటుంబాలు కూడా లేకపోలేదు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలకు మనదేశం పుట్టిల్లు. ఇప్పుడు ఆ సంస్కృతి భూతద్దం పెట్టి వెతికినా దొరకదంటే అతిశయోక్తి కాదు. అనేక కుటుంబాలు వ్యక్తిగత కారణాలతో విచ్ఛిన్నం కావడం మనం రోజూ చూస్తూ ఉన్నదే. అయినప్పటికీ మన దేశంలో అనేక కుటుంబాల మధ్య కనిపించే అన్యోన్యతా భావం మరే దేశంలోనూ కనిపించదు. విదేశీ పాలకుల పాలనలో ఉమ్మడి కుటుంబాలుగా చెలామణి అయిన ఎన్నో కుటుంబాలు నవనాగరిక ప్రపంచంలో విచ్ఛిన్న మయ్యాయి. ఆధునికత పెరగడం, నాగరికత పురోభివృద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వెరసి ఉమ్మడి వ్యవస్థ మీద తీవ్ర ప్రభావాన్ని చూపింది. నవ నాగరిక ప్రపంచంలో రెండు కుటుంబాలు కాదు కదా రెండు మనసులు కూడా కలసి జీవించ లేని పరిస్థితి నెలకొంది. డబ్బు సంపాదన కోసం కనీసం భార్యభర్తలు కూడా ఒక చోట కూర్చుని ఒకరినొకరు పలకరించుకునే సమయం చిక్కడం లేదంటే మన కుటుంబాలు ఎంతగా విచ్ఛిన్న మయ్యాయో అర్థం చేసుకోవచ్చు. ఉమ్మడి కుటుంబాలలో కలిసి మెలిసి మనగలిగే మనస్తత్వాలు లోపించి పెళ్లయిన మరునాడే వేరు కాపురాలు పెట్టుకుని జంటలుగా ఒంటరై పోతున్నారు. దీంతో సలహాలిచ్చే పెద్ద దిక్కులు లేకపోవడం, ఆపదలో ఆదుకునే ఆత్మీయులు దూరం కావడం, కనీసం మనసులోని బాధలను పంచుకునే బంధువులు కరువవ్వడం నేటి సమాజంలో మనకు నిత్యం కనిపించే దృశ్యం. కుటుంబ దౌర్జన్యం చట్టం 498-ఎ ను దుర్వినియోగం చేయడం ద్వారా కొందరు భార్యలు, భర్తలతో పాటు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులు బనాయించి వారిని వేధింపులకు గురి చేస్తున్నారు. బోగస్ వరకట్న కేసులు బనాయించడం ద్వారా దేశవ్యాప్తంగా వేల మంది పురుషులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే పురుషులు వివాహం చేసుకోవడానికి వెనుకంజ వేసే పరిస్థితి వస్తుంది. భార్యాభర్తల మధ్య చోటు చేసుకున్న విభేదాలు న్యాయస్థానం వెలుపలనే పరిష్కరించు కోవడం సముచితంగా ఉంటుందని విజ్ఞులు, అనుభవజ్ఞులు అభిప్రాయ పడుతున్నారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# ఆన్‌లైన్‌లో యాదాద్రి సేవలు : తిరుమల తరహాలో అందుబాటులోకి



తెలంగాణలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణం తర్వాత ఇలా వైకుంఠంగా పేరుందిన తిరుమల తరహాలో యాదాద్రిలో ఆలయనిర్మాణం, మాఢవీధులు, స్వామివారి పూజ కైంకర్యాలు, ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాలు, ప్రసాదాలతో తెలంగాణ తిరుమలగా రూపుదిద్దుకుంది.తిరుమల తరహాలో యాదాద్రి సేవలను, దర్శనాలను ఆన్‌లైన్ చేయాలని యోచిస్తున్నారు. ఇది యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించే భక్తులకు శుభవార్తగా చెప్పుకోవాలి రోజు రోజుకు లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకునేందుకు భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఆలయ పునర్నిర్మాణం తరవాత గణనీయంగా యాత్రికుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. పెద్ద సంఖ్యలో ఆలయానికి భక్తులు వస్తున్నారు. ఈ నేపథ్యంలో యాదాద్రీశుడి దర్శనం కోరి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. తిరుపతి తిరుమల దేవస్థానం తరహాలోనే యాదాద్రి ఆలయంలో కూడా టికెట్లును ఆన్‌లైన్‌లో పొందే విధంగా ఏర్పాటు చేసింది ఈ పుణ్యక్షేత్రానికి భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. మరోవైపు వీఐపీ, వీవీఐపీ, రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వ్యక్తుల సిఫార్సులపై వచ్చే భక్తులకు 300 రూపాయల టికెట్‌తో బ్రేక్ దర్శనం కల్పిస్తున్నారు. రూ.150 చెల్లించి శీఘ్రదర్శనం ఆన్ లైన్ లో నమోదుకు అవకాశం ఉండగా, ప్రస్తుతం అన్ని సేవలను ఆన్ లైన్ అందుబాటులోకి దేవస్థానం తీసుకువచ్చింది. ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ను సందర్శించి టికెట్స్ బుక్ చేసుకోవచ్చు. ఇక ఇదే వెబ్ సైట్ నుంచి ఈ హుండీ ద్వారా డొనేషన్స్ కూడా ఇవ్వవచ్చు. ఆన్ లైన్ బుకింగ్ ద్వారా గంట ముందు దర్శన, పూజ కైంకర్యాలకు బుకింగ్ చేసుకునే అవకాశం యాదగిరిగుట్ట దేవస్థానం కల్పించింది. ఆన్ లైన్ బుకింగ్ లో పేరు, గోత్రం, పూజ వివరాలు, ఫోన్ నంబర్, మెయిల్ ఐడీ, తేదీ, ఎన్ని టికెట్లు, అడ్రస్, ఆధార్ నెంబర్, ఆలయ సందర్శన వేళ వంటి వివరాలు నింపాలి. ఆన్ లైన్ బుకింగ్, కౌంటర్ లో కంప్యూటరైజ్డ్ టికెట్లు పొందిన భక్తులకు తూర్పు రాజగోపురం వద్ద టికెట్లపై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఆలయంలో లోనికి అనుమతిస్తారన్నారని ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు. ఇది మంచి ఆలోచన అని భక్తులు కూడా ఆహ్వానిస్తున్నారు.

# ఎపిలో ప్రజాస్వామ్యం అపహాస్యం

## పిన్నెల్లి వ్యవహారంతో ఎపి పరువు గంగపాలు - ఎన్నికలకు ముందు రాష్ట్రపతి పాలనే శరణ్యం



**అమరావతి:** ఒక్క అవకాశం ఇవ్వాలని..ఒక్కసారి అధికారం ఇస్తే.. అంటూ చేసిన ప్రకటన వెనక ఉన్న కుట్రలు, కుతంత్రాలు ఎంత దారుణంగా ఉంటాయో ఎపిలో పరిస్థితులను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఎన్నికల్లో హింసను సృష్టించడం చూశాం. అధికారంలో ఉంటే ఎలా దాడులు చేయవచ్చు.. ఎలా దోచుకోవచ్చో చూశాం. అభివృద్ధి అన్నది లేకుండా రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసిన వైకాపా తీరుతో ఎపి నష్టపోవడం ఖాయం. ఇప్పటికే అభివృద్ధి వెనక్కి పోయింది. రాజధాని లేకుండా పోయింది. స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పాక్షికంగా ఎన్నికలు జరిగేందుకు అవకాశం లేకుండా చేశారు. దీనిని బట్టి ఎన్నికలకు ముందు ఏ రాష్ట్రంలో అయినా అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని తొలగించి రాష్ట్రపతి పాలన విధించాలి. అధికార యంత్రాంగాన్ని కేంద్రం ఆధీనంలోకి తీసుకోవాలి. అధికారంలో ఉండడం వల్ల ఎన్ని అరచకాలు చేయవచ్చో వైకాపా నిరూపించింది. ఈ క్రమంలో కేంద్రం చట్టం తీసుకుని రావాలి. ఎన్నికలకు ముందు రాష్ట్రప్రభుత్వాలు మనుగడలో లేకుండా చేయాలి. అప్పుడే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయి. అధికారులు చెప్పినట్లు వింటారు. కానీ ఎపిలో అధికారులు , పోలీసులు అధికార పార్టీకి కొమ్ముకాయడం వల్ల ఎన్నికలు హింసాత్మకంగా మారాయి. ఎమ్మెల్యేనే పోలింగ్ బూత్‌లో చొరబడి ఈవీఎంను పగలగొట్టడం.. దానికి సంబంధించిన వీడియో బయటకు రావడం దారుణమైన ఘటనగా చెప్పుకోవాలి. దీనికి అధికార పక్షమైన వైకాపా సాధానం ఇచ్చుకోవాలి. ఆ ఎమమెల్యేపై చర్య తీసుకోవాలి. ఈ వ్యవహారాన్ని సమర్థించుకోవడం సరికాదు. పోలింగ్ జరిగిన రోజు ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలింగ్ కేంద్రంలోకి వెళ్లి ఈవీఎంను పగలగొట్టడమే కాకుండా బయటకు వచ్చి సాగించిన హింసాకాండకు సమాధానం ఇచ్చుకోవాలి. దీనికి సంబంధించిన వీడియో ఫుటేజీ ప్రజల్లోలోకి రావడంతో అసలు నిజ స్వరూపం తెలిసింది. ఆ తర్వాతనే ఈసీ ఆదేశాలతో ఆయనను పోలీసులు అరెస్టు చేయబోతే.. కనిపించ కుండా పోవడంపై అనుమానాలు మరింత బలపడ్డాయి. ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తడంతో ఆ పార్టీ ఇరకాటంలో పడిపోయిందనే చెప్పాలి. తమ ఎమ్మెల్యే వ్యవహారాన్ని సమర్థించుకునే ప్రయత్నాల్లో ఉక్కిరిబిక్కిరవుతోంది. చంద్రగిరిలో తెదేపా అభ్యర్థి పులివర్తి నానిపై హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. ఆ ఘటన నుంచి ప్రజల దృష్టిని మరల్చే ఎత్తుగడతో ఆ నియోజకవర్గంలో కొన్ని బూత్‌లలో రీపోలింగ్ నిర్వహించాలని వైకాపా నేతలు కోరడం చర్చనీయాశంగా మారింది. ఈవీఎంను పిన్నెల్లి ధ్వంసం చేస్తున్న దృశ్యాలు వీడియోలో స్పష్టంగా కనిపిస్తుంటే..దాన్ని కప్పిపుచ్చుకునేందుకు రకరకాల వాదనలను తెరపైకి తెస్తోంది. వీడియోలో ఉన్న విషయాన్ని చర్చ నుంచి పక్కకు నెట్టేందుకు అసలు ఆ వీడియో ఎక్కడి నుంచి బయటకు వచ్చిందంటూ ఆ పార్టీ నాయకులు కొత్త పల్లవిని ఎత్తుకున్నారు. ఒక ఎమ్మెల్యే ఈవీఎంను ధ్వంసం చేయడం సరైందా కాదా అనే విషయంలోకి వెళ్లకుండా.. సంబంధం లేని వాదనలతో అసలు విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారు. పిన్నెల్లి వెళ్లిన బూత్‌లోనే కాదు, ఇతర ప్రాంతాల్లోనూ ఈవీఎంలు ధ్వంసమయ్యాయని, వాటికి సంబంధించిన వీడియోలు బయటకు ఎందుకు రావడం లేదంటూ వైకాపా నాయకులు అడ్డంగా వాదిస్తున్నారు.మాచర్ల, సత్తెనపల్లి,గురజాల, నరసరావుపేట, పొన్నూరు, చంద్రగిరి, బాపట్ల, మార్కాపురం, కుప్పం, గంగాధర నెల్లూరు, టెక్కలి, అమలాపురం, ఉరవకొండ, వేమూరు, రాయచోటి, జగ్గయ్యపేట తదితర నియోజకవర్గాల్లోని వివిధ పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్ నిర్వహించాలంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలిసి వైకాపా నేతలు గురువారం ఫిర్యాదు చేశారు.ఈ నియోజకవర్గాల్లో తెదేపా కార్యకర్తలు రిగ్గింగు, బూత్ క్యాప్చరింగులకు పాల్పడ్డారంటూ ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. తాము ఆరోపిస్తున్న బూత్‌లకు సంబంధించిన వీడియోలనూ బయట పెట్టాలంటూ పిన్నెల్లి వ్యవహారాన్ని పక్కదారిపట్టించే ప్రయత్నం చేసారు. అయితే ఇదంతా ఎన్నికల కౌంటింగ్ వరకు జరగవచ్చు. ఫలితాల్లో అనుకూలంగా ఉంటే ఫర్వాలేదు. లేకుంటే మరెంత హింసకు పాల్పడుతారన్నది గుర్తించి మసలుకోవాలి.

## విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

**జవహర్ నగర్, మే 24 (నినాదం న్యూస్):**
11కేవీ మహంకాళి ఫీడర్ చెట్ల కొమ్మలను కత్తిరించడం, విద్యుత్ లైన్ల మెయింటనెన్స్ పనుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని బాలాజీనగర్ విద్యుత్ ఏఈ ఎర్రన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు శ్రీరామ్ నగర్ శివాజి నగర్, సుఖమ్మ కుంట, విఘ్నేశ్వర కాలని, సంతోష్ నగర్, కళ్యాణ్ సులోచన ప్రాంతాల్లో ఉదయం 10గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని..జ్యోతి కాలనీ, బజరంగ్ నగర్, లెనిన్ ఎంక్లైవ్, సీపీఐ కాలనీ, రావినారాయణ రెడ్డి,కాలనీలలో మధ్యాహ్నం 3గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, వినియోగదారులు సహకరించాలన్నారు.

## గురుకులాలకు ఎంపికైన విద్యార్థులు





**కోడంగల్ మే 24 నినాదం న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలో ఐదవ తరగతి ప్రవేశ ఫలితాల్లో పాతకోడంగల్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గంరుకులాలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రాధానోపాధ్యాయులు ఇల్లూరి క్రాంతి కుమార్ తెలిపారు.తమ పాఠశాల నుండి ఎ.శ్రీహరి ఉప్పల్ లోని మేడిపల్లి బిసి రెసిడెన్షియల్ కు,జి. ఆదిత్య మరియు జి. సాయివరుణ్ లు తాండూరు లోని మైనారిటీ రెసిడెన్షియల్ కు,ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

## ఫర్టిలైజర్ దుకాణాలు తనిఖీ చేసిన ఏడిఏ రుద్రమూర్తి



**కోడంగల్ మే 24 నినాదం న్యూస్:**
కోడంగల్ మండలం లోని ఫర్టిలైజర్ దుకాణాలను శుక్రవారం రోజు తాండూరు సహాయ వ్యవసాయ సంచాలకులు రుద్రమూర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎరువుల దుకాణాల్లోని రికార్డులను ఆయన పరిశీలించారు. ఎరువులు, విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలని, నాణ్యమైన ఎరువులు విత్తనాలు రైతులకు అందించాలని ఆయన సూచించారు.నకిలీ విత్తనాలు అమ్మరాదని, ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లైతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈకార్యక్రమంలో ఆయన వెంబడి ఎఓ లావణ్య మరియు ఫర్టిలైజర్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు

## రథోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్



**ధర్మారం మే 24 ( నినాదం న్యూస్):**
మండలం లోని ఖిల వనపర్తి గ్రామంల్లో శుక్రవారం రోజున నిర్వహించిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,పెద్దపెల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ స్వామి వారి కరుణ కటాక్షాలు ధర్మపురి నియోజక వర్గ ప్రజానీకం పై ఏళ్ల వేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు,ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నుండి అన్ని రకాల సహా సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ, అధ్యక్షులు గంగిరెడ్డి తిరుపతిరెడ్డి, కాడే సూర్యనారాయణ, కొండయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య

**అల్వాల్ మే 24 (నినాదం న్యూస్):**
భార్య విడాకుల దరఖాస్తు చేసిందన్న మనస్థాపంతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అల్వాల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాలాజిగూడ ఇంద్రనగర్ నివసించే ప్రమోద్ కుమార్ ( 36) కు నాలుగు సంవత్సరాల కిందట సౌజన్యతో వివాహం జరిగింది. పెళ్లయిన కొన్ని నెలలలోనే వ్యవధిలోనే మనస్పర్ధలు కారణంగా విడిపోయి వేరువేరుగా ఉంటున్నారు. ఈ క్రమంలో ప్రమోద్ వ్యసనాలకు అలవాటు పడి మానసికంగా బాధపడుతున్నాడు. సౌజన్య ఇటీవల విడాకులకు దరఖాస్తు చేయడంతో మరింత కుంగిపోయాడు. బుధవారం రాత్రి తల్లి లక్ష్మీతో కలిసి భోజనం చేసి పడుకున్నాడు. గురువారం ఉదయం తల్లి గమనించేసరికి ఉరి వేసుకునిమృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆహార పదార్థాలు కల్తీ చేస్తే సహించేది లేదు

### -ఫుడ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీకాంత్

**అల్వాల్ ,మే 24 (నినాదం న్యూస్) :**



ఆహార పదార్థాలను కల్తీ చేస్తే సహించేది లేదని అల్వాల్ జిహెచ్ఎంసి ఫుడ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీకాంత్ అన్నారు. బుధవారం అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ జొన్న బండ. సూర్య నగర్. తదితర ప్రాంతాలలో టిఫిన్ సెంటర్స్. జ్యూస్ స్టాల్. బేకరీ. తదితర ప్రాంతాలలో ఆకస్మక తనిఖీ నిర్వహించారు. లోతుకుంట జ్యూస్ స్టాల్ లో పాడైన పండ్లను ధ్వంసం చేశారు. తుర్కపల్లి లో టిఫిన్ సెంటర్లో లేబర్స్ లేకుండా ధనియాల పొడి ఉండడంతో ధనియాల పొడిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. రోజు రోజుకు పెరుగుతున్న కల్తీ ఆరాప్రదార్థవల్ల ప్రజలు తమ వంతు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అల్వాల్ లోని టిఫిన్ సెంటర్స్. జ్యూస్ సెంటర్. బేకరీస్ పరిశుభ్రత పాటించాలని ఆయన బేకరీస్ వాళ్ళకి తెలిపారు. మచ్చ బొల్లారం డివిజన్లో ఇటీవల నకిలీ టీ పౌడర్ తయారు చేస్తున్న ముఠాను ఎస్ ఓ టి పోలీసులు పట్టుకున్నారు . ప్రజలు కల్తీలపట్ల అప్రమత్తం గుండాలని ఆయన సూచించారు.

# విద్యార్థి నాయకుడిపై దాడి చేసిన కానిస్టేబుల్ ను సస్పెండ్ చేయాలి

- **అతడికి వత్తాసు పలికిన ఎస్సై కాశీనాథ్ ను వెంటనే సస్పెండ్ చేయాలి**
- **తాండూర్ లో ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల డిమాండ్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 24 నినాదం న్యూస్:**
తాండూర్ లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్ స్థానిక తాండూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడానికి వస్తే అకారణంగా బూతులు తిడుతూ , ఫిర్యాదు రాయనీయకుండా, కొడుతూ పోలీస్ స్టేషన్లోకి తీసుకెళ్లిన కానిస్టేబుల్ సత్తార్ ను వెంటనే సస్పెండ్ చేయాలని, అతడికి వత్తాసు పలికిన ఎస్సై కాశీనాథ్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు ,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో స్థానిక %ఇశ్రా% గారిని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు నాయకులు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేయడానికి వచ్చిన ఒక విద్యార్థి సంఘ నాయకుడు పైన ఇలాంటి దాడులు జరిపితే, తాండూర్ పట్టణంలో ఉన్నటువంటి సామాన్య ప్రజల యొక్క పరిస్థితి ఏంటి అని ఇదెక్కడి ప్రజాస్వామ్యాన్ని తెలియజేయడం జరిగింది. ప్రజలకు బాధలు కలుగుతే, సమస్యలు ఎదురైనప్పుడు పోలీస్ స్టేషన్కు రాకపోతే మరి ఇంకెక్కడికి వెళ్లాలని పోలీసు ఉన్నత అధికారులే తెలపాలని తెలియజేయడం జరిగింది. వీడియోలో స్పష్టంగా దాడి చేసిన సంఘటన కనిపిస్తున్నప్పటికీ కూడా ఇప్పటివరకు ఎ ౕ లీ స ౕ ం ల ం స్పందించకపోవడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించడం జరిగింది. ఇప్పటికైనా విద్యార్థి నాయకుల పైన దాడి చేసిన కానిస్టేబుల్ సత్తార్ ను మరియు అతడికి వత్తాసు పలికిన ఎస్సై కాశీనాథను వెంటనే 24 గంటల్లో విచారణ జరిపి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. లేదంటే జిల్లా వ్యాప్తంగా ప్రజాసంఘాలు, విద్యార్థుల సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని, న్యాయమైన పోరాటాలకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో %జ×ుఖ% జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్, తెలంగాణ జన సమితి నాయకులు, కౌన్సిలర్ సోమశేఖర్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్,%ూూఔ% జిల్లా నాయకులు గీతా మహేందర్, %×ఖీుఖ% జిల్లా నాయకులు మహేందర్,ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్రయ్య, స్వేరో జిల్లా ఉపాధ్యక్షులు శివ కుమార్, తెలంగాణ ప్రైవేటు లెక్చరర్ ఫోరం అధ్యక్షుడు పర్యాద రామకృష్ణ, విద్యార్థి,నిరుద్యోగ జేఏసీ ఇంచార్జ్ అశోక్ , ప్రైవేటు మరియు జేఏసీ , ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు సంజయ్ గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గప్ప, జై భీమ్ తాండూర్ డివిజన్ నాయకులు, విద్యార్థి నాయకులు దీపక్ రెడ్డి ,వెంకట్, అనిల్, చెన్నప్ప, సిపిఐ నాయకులు, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మల్లేష్ బసిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రత్తి విత్తనాలను భారత ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట ధరకే విక్రయించాలి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 24 నినాదం న్యూస్:**
ఎలాంటి కంపెనీలైన విత్తనాలైన నిర్దేశించిన ధర కంటే ఎక్కువగా విక్రయించరాదని. విత్తనాల విక్రయాలలో రైతులకు నకిలీ, విడిగా, గుర్తింపు పొందని ప్రత్తి విత్తనాలను విక్రయించరాదని ఆయన అన్నారు. ప్రత్తి విత్తన సంచి మీద జిఈఏసి సంఖ్య లేనివి ఎట్టి పరిస్థితులలో విక్రయించరాదన్నారు. విత్తనాల కృత్రిమ కొరత సృష్టించరాదని, క్రయ విక్రయాలను ఎప్పటికప్పుడు దస్త్రాలలో నమోదు చేయాలని ఆయన తెలిపారు. స్టాక్ బోర్డు పై ఎప్పటికప్పుడు నిలువ వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకలను అతిక్రమిస్తే వారి లైసెన్సు రద్దు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందాని ఆయన హెచ్చరించారు, భారత ప్రభుత్వం నిర్దేశించిన ప్రత్తి విత్తనాల గరిష్ట ధర బిజి -1కి 635 రూపాయలు, బిజి 2 కి 864 రూపాయలుగా నిర్ధారించడం జరిగిందని ఆయన అన్నారు. రైతులు తప్పనిసరిగా గుర్తింపు పొందిన ప్రత్తి విత్తనాలను కొనుగోలు చేయాలని లేబుల్ సంఖ్య, లాట్ సంఖ్య, కాలపరిమితి తేదీ తో పాటు జిఇఏసి సంఖ్య వంటి వివరములతో ఉన్న ప్రత్తి విత్తనాల ప్యాకెట్ లను మాత్రమే అధీకృత విత్తన డీలర్ వద్ద విత్తనాలను కొనాలని ఆయన సూచించారు. విత్తనాలు కొన్న పిదప రశీదును పొందాలని, పంట కాలం పూర్తి అయ్యేంతవరకు రసీదును జాగ్రత్త పరిచాలని ఆయన రైతులకు సూచించారు. సూచించడమైంది. ప్రత్తి విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు రైతుల దృష్టికి వస్తే నేరుగా దగ్గరలో ఉన్న మండల వ్యవసాయ అధికారికి పిర్యాదు చేయాలని తెలిపారు. జిల్లాలోని విత్తన షాప్ డీలర్లు అందరు తప్పనిసరిగా రైతులకు అమ్మిన వివరములు రైతు వారిగా రిజిస్టర్ లో పొందుపరచాలని, వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు తప్పనిసరిగా రిజిస్టర్ లను తనిఖీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు నకిలీ విత్తనాలను, లూజ్ ప్రత్తి విత్తనాలను విక్రయిస్తున్నట్లు తెలిస్తే మండల వ్యవసాయ అధికారులకు పిర్యాదు ఫిర్యాదు చేయాలన్నారు. అపరిచిత వ్యక్తుల వద్ద ఉన్న నిల్వను స్వాదీనం చేసుకోవడంతో పాటు, వారిపై పి.డి యాక్ట్ కింద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

### - ఎస్సై చంద్రశేఖర్, వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్



**రామగిరి మే 24 నినాదం న్యూస్:**
ఎరువుల దుకాణదారులు కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని కమాన్ పూర్ ఎస్ ఐ చంద్రశేఖర్, వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ అన్నారు. శుక్రవారం కమాన్ పూర్ పోలీస్ స్టేషన్లో ఎరువుల దుకాణాల యజమానులకే సమావేశాన్ని నిర్వహించారు.వ్యవసాయ శాఖ మరియు పోలీస్ శాఖ వారు సంయుక్తంగా (విత్తనాల చట్టం) పై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ రాబోవు వాన కాలంలో నకిలీ విత్తనాలు అమ్మకం కట్టడి చేయుట , విత్తన లావాదేవీలు - క్రయ విక్రయాలు పై పాటించాల్సిన నియమ నిబంధనలు - సూచనలు వివరించారు.పంటల సాగులో అధిక దిగుబడి సాధించాలంటే నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, మందులను ఎంచుకోవడం ఎంతో కీలకం. ఆయా భౌగోళిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సమీప వ్యవసాయ పరిశోధనా స్థానాన్ని, కృషి విజ్ఞాన కేంద్రాన్ని లేదా వ్యవసాయాధికారులను సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకుని కొనుగోలు చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి అన్నారు. ఆధీకృత విత్తన డీలర్ల వద్దనే విత్తనాలు, ఎరువులు, మందులు కొనుగోలు చేయడం ఉత్తమం. ఇలా కొనడం ద్వారా పంట నష్టం జరిగినప్పుడు రైతులు వ్యవసాయ ఉన్నతాధికారులను సంప్రదించి నష్టపరిహారం పొందవచ్చు అని తెలియజేశారు.

# మైసిగండి అభివృద్ధే ప్రధాన లక్ష్యం



**మహేశ్వరం, మే 24 (నినాదం న్యూస్):**
రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలకు అన్ని వేళల అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తానని గిరిజన నాయకుడు సీనియర్ నాయకులు కేతావత్ స్టాలిన్ కిషన్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన నినాదం జర్నలిస్టుతో మాట్లాడారు... ప్రతి నిరుపేదకు అండగా, నిత్యవసరాలు ఉచితంగా పంపిణీ ప్రపంచ దేశానికి గడగడ లాడించిన మహమ్మరి కరోనా సమయంలో చేయూతనందించి తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచి, శుక్రవారం మైసిగండి గ్రామానికి చెందిన అనాధ వృద్ధులు జె. సీత్యా నాయక్ కుటుంబానికి 25 కేజీల బియ్యం నిత్యవసర వస్తువులు అందించి స్టాలిన్ కిషన్ నాయక్ వారి కుటుంబానికి పరామర్శించి నేనున్నానని భరోసా కల్పించారు. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం, రంగారెడ్డి జిల్లా అన్ని వేళల్లో నిరుపేదలకు అండగా నిలుస్తున్న స్టాలిన్ తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కుటుంబాలకు, నిరుపేద పెండ్లిలకు, ఆపద బంధువుల హాజరై, గ్రామములో అభివృద్ధి నిర్మాణం చేపట్టి అన్ని రంగాల్లో చేతనందించి రాబోయే తరానికి స్టాలిన్ గుర్తింపు ఉండాలన్నారు. అనేక మంది పేద ప్రజలకు మేలు చేశారు. గతంలో అనేక ప్రభుత్వాలు వచ్చినప్పటికీప్రజా సమస్యల పరిష్కారానికి కృషి స్టాలిన్ తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. రాబోయే కాలంలో స్టాలిన్ సహాయ సహకారాలతో గ్రామపంచాయతీ అభివృద్ధిలో జిల్లాలో ప్రథమస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. ప్రజా సంక్షేమానికి పథకాలు ప్రవేశపెట్టి వారి ఆర్థికాభివృద్ధికి స్టాలిన్ ద్వారా ఎంతగానో కృషి చేస్తున్నారని ఆయన నాయకత్వంలో గ్రామపంచాయతీ భివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. బలోపేతానికి కార్యకర్తలు నాయకుల సహాయ సహకారాలతో మండలంలో అన్ని వర్గాలవారిని కలుపుకుని అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రలోనే గుర్తింపు ఉండాలన్నారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు కేతావత్ స్టాలిన్ కిసాన్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జటావత్ అమర్ సింగ్ నాయక్, కేతావత్ తులసి రామ్ నాయక్, రామావత్ బోని శంకర్ నాయక్ , రమేష్ నాయక్, కేతావత్ వినోద్ నాయక్, పరం సింగ్, డి. సాయి, ఆర్. రవి గ్రామ పెద్దలు కార్యకర్తలు కమిటీ సభ్యులు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి ప్రతి కార్యకర్త శ్రీరాముడి వారసులె

- **బీఆర్ఎస్ దారిలోనే రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్**
- **సిఎంకు రైతుల కంటే ఎన్నికలే ముఖ్యంగా మారాయి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల కక్ష పూరితంగా వ్యవహారిస్తుంది...**
- **వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి**
- **బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్**



**కోదాడ మే 24 (నినాదం న్యూస్):**
బిజెపి ప్రతి కార్యకర్త శ్రీరాముడి వారసులేనని, వారు చిందించిన రక్తంతో, పోరాడిన నేపథ్యంతో, పార్టీ కోసం చేసిన కృషితో దేశంలో మరోసారి అధికారంలోకి బిజెపి ప్రభుత్వం రాబోతుందని బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పదేళ్లు బిఆర్ఎస్ ప్రభత్వం రైతులను మోసం చేసిందని, అదే దారిలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. రైతులు ఎంతో కష్టపడి తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి 45 రోజులు గడిచినా పూర్తిగా ధాన్యాన్ని కొనుగోలు చేసిన పరిస్థితి లేదన్నారు. కనీసం ఇక్కడి ప్రజా ప్రతినిధులు రైతులను పలకరించిన వారి సమస్యలు తీర్చిన పరిస్థితి లేదన్నారు. సిఎం రేవంత్రెడ్డికి రైతుల సమస్యల కంటే ఎన్నికలే ముఖ్యమైనవన్నారు. సిఎంకు రైతుల పట్ల ఏమాత్రం కనికరం లేదన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ప్రతి గ్రామంలో ప్రతి రైతు దగ్గర ఉన్నటువంటి ధాన్యాన్ని కొనుగోలు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రెండు వేల పైచిలుకు ఎంఎస్పీ ఇచ్చి కొంటున్నట్లు తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చాక 61 శాతం ఎంఎస్పి పెంచడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల పక్ష కక్షపూరితంగా బాధ్యతారహితంగా వ్యవహారిస్తుందన్నారు. గతంలో కేసిఆర్ పిరవేస్తే ఉరి అన్నట్లుగా ఉందన్నారు. ఎన్కిలకు ముందు ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఓట్లు దండుకున్నారని, అందులో ఒక్కటైనా రైతులకు సంబంధించిన ఉందా అని, చెయ్యి గుర్తుపై రైతులు ఓట్లు వేసినందుకేనా వారికి చెయ్యి చూపిందన్నారు. రైతులకు ధాన్యం మీద ఇస్తామన్న బోనస్ ఎందుకు ఇవ్వడం లేదన్నారు. రైతులను గోసపెట్టడమే ఇందిరమ్మ రాజ్యమా .. ఇదేనా కాంగ్రెస్ రాజ్యమం అని ప్రశ్నించారు. రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలన్నారు. బ్యాంకర్లు పాత అప్పులు ఉన్నాయని కొత్త అప్పులు తీయడం లేదన్నారు. రుణమాఫీ చేయడంపై దేవుడి మీద ఒట్లు వేస్తే రైతులకు లాభం జరగదన్నారు. రైతులకు రుణమాఫీ చేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు.

## కట్టిన డిడీల డబ్బులు తిరిగి ఇవ్వడం అంటే గొల్ల కురుమలను మోసం చేయడమే

### జీ. ఎం. పీ. ఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్




**తొర్రూరు మే 24 (నినాదం న్యూస్):**
రెండో విడత గొర్రెల పంపిణీ కోసం కట్టిన డిడి డబ్బులు తిరిగి ఇవ్వడం అంటే వల్ల కుర్మలను మోసం చేయడమేనని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అశోక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం గొల్ల కురుమల అభివృద్ధికై ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకం రెండవ విడత పంపిణీ కోసం లబ్ధిదారుల వద్ద డబ్బులు లేకున్నా గొర్రెల పంపిణీ జరుగుతుందని నమ్మకంతో అప్పులు తీసుకువచ్చి డీడీలు కట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికి గొర్రెల పంపిణీ చేయకుండా గత టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందనుకుంటే నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం సరికాదని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా కాంగ్రెస్ పార్టీ గొల్ల కురుమల అందరికీ గొర్రెల పంపిణీ మూడు నెలలలో చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేటికీ పంపిణీ చేయకుండా కాలయాపన చేస్తూ, కట్టిన డిడి డబ్బులు తిరిగి వాపస్ ఇస్తామనడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికే రెండు సంవత్సరాలుగా డీడీలు పెండింగ్లో ఉన్న, తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టడమే సరిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గొల్ల కురుమలు డిడి కట్టడం కోసం అప్పులు తీసుకువచ్చి డీడీలు కడితే తిరిగి డిడి కట్టిన డబ్బులు వాపసు ఇవ్వడం గొల్ల కురుమలను మోసం చేయడమే అవుతుందని, తిరిగి ఇవ్వడం మానుకొని గొల్ల కురుమ లబ్ధిదారులందరికీ యూనిట్ మొత్తం1,75,000 రూపాయలు లబ్ధిదారుని వ్యక్తిగత ఖాతాలో నగదు బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల గత ప్రభుత్వం అవలంబించిన తీరుపై అనేకమార్లు కలెక్టరేట్ల ముట్టడి అసెంబ్లీ ముట్టడిలు చేసి కేసీఆర్ ప్రభుత్వ మెడలు వంచి ఒక విడత పంపిణీని చేయించుకున్నామని.. రెండో విడత లో డీడీలు కట్టిన ప్రతి గొల్ల కురుమ లబ్ధిదారులందరికీ నగదు బదిలీ చేయకపోతే ప్రస్తుత ప్రభుత్వంపై కూడా ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి వెనుకాడబోమని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యకయ్య, జిల్లా నాయకులు జమ్మల శ్రీను, చేను రామకృష్ణ, సర్వీ నాగరాజు, మురళి, ఐలయ్య, వెంకన్న, చేరాలు, మహేందర్, సంతోష్, రాజు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బైక్ దొంగ అరెస్ట్ : మూడు బైక్‌లు రికవరీ



**కరీంనగర్, మే 24(నినాదం న్యూస్ ):**
కరీంనగర్ బైపాస్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఆదిలాబాద్ జిల్లా నేరేడుగొండ గ్రామానికి చెందిన ప్రస్తుతం వేములవాడ లో ఉంటున్న భూక్యా కృష్ణ రాథోడ్ అనుమానాస్పదంగా వ్యవహరించాడని, తన వద్ద వున్న బైక్ పత్రాలు అడగగా పొంతనలేని సమాధానం చెప్పాడని, అతన్ని అదుపులోకి తీసుకుని విచారణలో అతడు బైక్ దొంగతనాలు చేస్తూ వాటిని వేరోచోట అమ్ముతూ వచ్చిన డబ్బుతో జల్సాలకు ఖర్చు చేస్తాడని తేలింది. నిందితుడిపైన 379 ఐపీసీ సెక్షన్ కింద పలు కేసులు నమోదు చేసి కోర్ట్ లో హాజరు పరచగా మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించగా కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు జైలుకు తరలించారు. నిందితుడిని పట్టుకొనుటలో కృషి చేసిన కరీంనగర్ వన్ టౌన్ ఎస్సై స్వామి , హెడ్ కానిస్టేబుల్ హాసనొద్దీన్ , కానిస్టేబుల్ బషీరోద్దిన్ లను ఇన్స్పెక్టర్ సరిలాల్ అభినందించారు. నిందితుడి నుండి మూడు బైక్ లు రికవరీ చేశామని కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ తెలిపారు. వాటి వివరాలు తిమ్మాపూర్ కి చెందిన కనకం రాజు యొక్క 40 వేల రూపాయల విలువగల టీవీఎస్ జూపిటర్ టీ ఎస్ 02 ఎఫ్ జి 3587 అల్కాపురి కాలనీ కి చెందిన తోడేటి కుమారస్వామి యొక్క 80 వేల రూపాయల విలువగల పల్సర్ 150 సీసీ బైక్ విద్యారణ్యపురి కాలనీ కి చెందిన బందె కార్తీక్ యొక్క 90 వేల రూపాయల విలువ గల పల్సర్ 220 సీసీ బైక్ లను స్వాధీన పరుచుకున్నామని తెలిపారు.

## డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల శేషగిరి రావు కు నివాళులర్పించిన హరీష్ రావు



**ఖమ్మం ప్రతినిధి మే 24(నినాదం న్యూస్):**
తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల శేషగిరి రావు మృతి చెందగా,మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు ,పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు, సండ్ర వెంకట వీరయ్య ,తాత మధు శుక్రవారం వారింటికి వెళ్లి, హరీష్ రావు తో కలసి ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి, సంతాపం తెలిపి, ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు.

## మణుగూరులో ఘనంగా గిరిప్రసాద్ వర్ధంతి




**మణుగూరు మే 24( నినాదం న్యూస్) :** సిపిఐ పార్టీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ నల్లమల్ల గిరి ప్రసాద్ రావు 27 వర్ధంతి సభలను మణుగూరు పట్టణంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు కామ్రేడ్ సర్వర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గిరి ప్రసాద్ రావుకి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిద్ధాంతాల కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి గిరిజన దళితుల బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి గిరి ప్రసాద్ అని ఆయన అన్నారు. 1969 తెలంగాణ సాయుధ పోరాట నడిపి తుపాకి గుండ్లను సైతం ఎదిరించి మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగి నమ్ముకున్న సిద్ధాంతాలను కట్టుబడి ఉండి చివరి వరకు అనేక పోరాటాలు సాగించి మహా ఉన్నత వ్యక్తిగా నల్లమల్ల గిరిప్రసాద్ నిలిచారని ఆయన అన్నారు. 1978 లో సాయుధ పోరాటంలో పాలకులను ఎదిరించినందుకు జైలు జీవితం గడిపాడు అనేక వందల మంది జైలు జీవితం గడిపిన ఆయన ధైర్యం కోల్పోకుండా ఉద్యమాన్ని ముందుకు సాగించి పేద ప్రజల కు వేలాది ఎకరాలు భూ పంపిణీ చేసిన చరిత్ర నల్లమల్ల గిరిప్రసాద్ అని ఆయన అన్నారు. ఆ తర్వాత రాజ్యసభ సభ్యులుగా డిప్యూటీ ప్రధానమంత్రిగా కొనసాగి పేద ప్రజల కోసం పార్లమెంట్లో రాజ్యసభలో అనేక పోరాటాలు నిర్వహించి అనుకున్న లక్ష్యాన్ని సాధించిన మహా వ్యక్తి నల్లమల గిరిప్రసాద్ అని ఆయన పేర్కొన్నారు. ఆయన నిర్వహించడం పోరాటాలు ఆయన సాధించిన ఆశయాలు ఎన్నటికీ మాసిపోవని అని సందర్భంగా తెలియజేశారు. సమావేశంలో ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ జంగం మోహన్ రావు సుధాకర్ రాయల భిక్షం వెంకటేశ్వర్లు కొత్తపెల్లి సీతారాములు నాగరాజు ప్రసాదు వీరమల్లు ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకి ఆర్జెసి కృష్ణ ప్రచారం



**ఖమ్మం మే 24, ( నినాదం న్యూస్):**
ఈ నెల 27న జరగనున్న ఎం.ఎల్.సి.ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆపార్టీ ఎం.ఎల్.సి.ఎన్నికల ఖమ్మం ఇంచార్జి గుండాల కృష్ణ ప్రచారంనిర్వహించారు. శుక్రవారం ఖమ్మం నగర పరిధిలోని 23వ డివిజన్లో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వంతుడైన రాకేష్ రెడ్డి ని గెలిపించడం ద్వారా పట్టభద్రులు తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను విస్మరించిందని వీటి సాధనకు సమస్యలపై ప్రశ్నించే వ్యక్తి రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో 23వ డివిజన్ కార్పొరేటర్ ఎస్. కె . మగ్బుల్, పార్టీ నాయకులు ఇలియాస్ పాషా,ఎస్. కె.సలీం,ఎస్. కె లాలా,ఎస్. కె.జమాల్, అజ్జు,ఎం. డి. మునాఫ్ తదితరులు పాల్గొ న్నారు.

## బిటిపిఎస్‌లో నిలిచిపోయిన బొగ్గు సరఫరా



**మణుగూరు మే 24( నినాదం న్యూస్) :** మణుగూరులో లారీ డ్రైవర్లు మెరుపు సమ్మెకు దిగడంతో భద్రాద్రి పవర్ పాయింట్ బి టి పి ఎస్ బొగ్గు సరఫరా నిలిచిపోయింది. శుక్రవారం ఉదయం లారీ యజమానుల సంఘానికి డ్రైవర్లకు మధ్య జీతాలు పెంపు ఒప్పందం కుదరకపోవడంతో లారీ డ్రైవర్లు మెరుపు సమ్మెకు దిగారు. దీంతో లక్షల టన్నుల బొగ్గు భద్రాద్రి పవర్ ప్లాంట్ కు ఉత్పత్తి కి అంతరాయం ఏర్పడే ప్రమాదం ఉంది.గత మూడు నెలల నుంచి లారీ డ్రైవర్లు తమ వేతనాలను పెంచాలని మాకు రావాల్సిన అన్ని సదుపాయాలైన యూనిఫామ్ బూట్లు మాస్క్ మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్న యాజమాన్యం పట్టించుకోకపోవడంతో సమ్మెలోకి దిగినట్లు లారీ డ్రైవర్ల సంఘం ప్రకటించింది. లారీ యజమానుల సంఘం ఏకపక్ష నిర్ణయంతో విభజించి పాలించే విధానాన్ని అమల్లోకి తీసుకు వస్తున్నట్లు లారీ డ్రైవర్లు వర్కర్స్ సంఘం ప్రకటించింది. దీంతో కార్మికులు ఐక్యత లోపం ఏర్పడే ప్రమాదం ఉండటంతో లారీ డ్రైవర్లు ఎంత ఆందోళనకు దిగారు. స్థానికంగా ఉన్న రాజకీయ పార్టీలు లారీ డ్రైవర్లకు యాజమాన్యాలకి మధ్య ఒప్పందం కుదిరించేందుకు రాజకీయ పార్టీలు రంగ ప్రవేశం చేశారు. ఆ ప్రయత్నం కూడా ఫలించకపోవడంతో లారీ డ్రైవర్ల సంఘం భీష్మించి కూర్చున్నారు. నిత్యం భద్రాద్రి పవర్ ప్లాంట్ నుంచి 10.30 మెగావాట్ల విద్యుత్ సరఫరా దానికి కొంత ఆటంకం ఏర్పడే ప్రమాదం ఉన్నట్లు తెలుస్తుంది. కనీసం వేసవి కాలంలో కూడా మంచినీటి సౌకర్యం లేకుండా డ్రైవర్లకు షెల్టర్ లేకుండా పశువుల కంటే హీనంగా వేధిస్తున్నారని డ్రైవర్ల సంఘం ఆరోపించింది. తమ హక్కుల కోసం పోరాటం చేసే డ్రైవర్లపై లారీ యజమాను సంఘం టార్గెట్ చేసి కొంత మంది డ్రైవర్లు వేధిస్తుందని సంఘం ఆరోపించింది. దీంతో లారీ వర్కర్స్ యూనియన్‌లో విభేదాలు రాకుండా ఆ సంఘం నేతలు తీవ్రంగా కృషి చేస్తూ లారీ డ్రైవర్లకు నచ్చ చెబుతూ ఐక్య పోరాటాలతో మన కోరికలు నెరవేర్చుకోవచ్చని ధీమాతో ఉన్నట్లు తెలుస్తుంది.

# రాకేష్ రెడ్డి గెలుపు ఖాయం : హరీష్ రావు

**ఖమ్మం ప్రతినిధి మే 24(నినాదం న్యూస్):**
సత్తుపల్లి లో రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పట్టభద్రుల ఓటర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి హరీశ్ రావు , నామ నాగేశ్వరరావు, సండ్ర వెంకట వీరయ్య, రాకేష్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు అలవి కాని హామీలతో ప్రజలను మోసగించి , అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదని, అటువంటి పార్టీని శాసన మండలిలో నిలదీయాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి దీవించాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పట్టభద్రుల ఓటర్లకు పిలుపు నిచ్చారు .శుక్రవారం సత్తుపల్లిలో రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పట్టభద్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో హరీష్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు .ఏది ఏమైనా గెలుపు రాకేష్ రెడ్డి దేనని అన్నారు .ఈ సీటును మొదటినుంచి బీఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వచ్చిందని గుర్తు చేశారు. మేధావులు విజ్ఞానవంతులు ,ఉద్యోగులు , నిరుద్యోగులు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.రాకేష్ రెడ్డి ని గెలిపించడం ద్వారా మొద్దు నిద్ర పోతున్న కాంగ్రెస్ కళ్లు తెరిపించాలని అన్నారు .నిరుద్యోగ భృతి, మెగా డీఎస్సీ, రెండు లక్షల ఉద్యోగాలు ఎటు పోయాయని అన్నారు. ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వని కాంగ్రెస్ను ఎన్నికల్లో తరిమికొట్టాలని అన్నారు



రాకేష్ రెడ్డిని గెలిపిస్తే శాసనమండలిలో కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి పని చేస్తారని చెప్పారు .హైదరాబాదును కేంద్రపాలిత ప్రాంతంగా చేయడంతో పాటు మరో పదేళ్లు ఉమ్మడి రాజధానిగా చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని, తస్మా జాగ్రత్త అని అన్నారు.హైదరాబాద్ తెలంగాణ ప్రజల హక్కు అని అన్నారు .కెసిఆర్ కు తెలంగాణతో ముడిపడి ఉన్న పేగు బంధం ఉందని పేర్కొన్నారు.కుట్రలు ఛేదించి , తెలంగాణ హక్కులు సాధించాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఆనాడు కాంగ్రెస్ , బీజేపీ వల్ల ఖమ్మం జిల్లా లోని ఏడు మండలాలను కోల్పోవటం జరిగిందని చెప్పారు .ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ పుట్టిన గడ్డకు సేవ చేసుకునేందుకు అమెరికాలో ఉన్నతమైన ఉద్యోగం వదులుకొని వచ్చిన రాకేష్ రెడ్డిని గెలిపించుకోవాలని అన్నారు.ఇది అందరి బాధ్యత అని అన్నారు .నీతి నిజాయితీ ఉన్న రైతు బిడ్డ అయిన ఆయనకు ఆశీస్సులు ఇవ్వాలన్నారు. రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల కష్టాలు తెలిసిన ఆయన గెలిస్తే శాసనమండలిలో క్రియాశీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ఈ విషయంలో పట్టబద్రులు, ఉద్యోగులు, మేధావులు అన్ని వర్గాల వారు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. అవతల పోటీ గా వస్తున్న వ్యక్తి కి రాకేష్ ముందు నిలబడే సత్తా లేదని అన్నారు .కాంగ్రెస్ మోసంతో అధికారంలోకి వచ్చిందని, అయిదారు నెలల్లో కూడా ఒక హామీని కూడా అమలు చేయలేదని అన్నారు .వడ్లకు రూ 500 బోనస్ ఇస్తామని చెప్పి, ఇప్పుడు మాయమాటలు చెబుతున్నారని విమర్శిం చారు .ఆనాడు పార్లమెంట్ లో రైతుల కోసం పోరాటం చేశానని, రైతులు పండించిన పంట మొత్తం కొనుగోలు చేయాలని పార్లమెంట్ లోపల, బయట పోరాటం చేసి పార్లమెంటును స్తంభింప చేసినట్లు చెప్పారు. ఆ రోజు కాంగ్రెస్ బిజెపిలను మద్దతు ఇవ్వాలని కోరినా పట్టించుకోలేదని అన్నారు .ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డినిగెలిపిస్తేశాసనమండలిలో తెలంగాణ హక్కులు సాధిస్తారని చెప్పారు .అభ్యర్థి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ మీ సేవ కోసం నిరుద్యోగుల భవితవ్యం కోసం వచ్చిన తనను ఆశీర్వ దించాలని కోరారు. తనను గెలిపిస్తే పైసా జీతం తీసుకోకుండా వచ్చిన సొమ్ముతో సహాయ నిధిని ఏర్పాటు చేసి, నిరుద్యోగులను ఆదుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ,పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ , పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి ,ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధు ,పురుషోత్తం రెడ్డి, ఉమామహేశ్వరరావు ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావు నామ ఎదుట రైతుల ఆవేదన

**-రైతు సమస్యలపై అధికారికి ఫోన్**

**-కెసిఆర్ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచింది**

**ఖమ్మం ప్రతినిధి మే 24 (నినాదం న్యూస్):**
తల్లాడ మండలం నూతనకల్ వద్ద మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు , ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు లను రైతులు కలిసితమ గోడు వెళ్లబోసు కున్నారు .వారు సత్తుపల్లి వెళ్లి వస్తుండగా నూతనకల్ వద్ద అపి, వారికి తమ సమస్యలు వివరించి, ఆవేదన వ్యక్తంచేశారు.అనేక సమస్యలతో సతమత మవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంతవరకు జీనుగు,వరి తదితర విత్తనాలు అందు బాటులో లేవని, కళ్యాణ్ లక్ష్మి రావడంలేదని ,దొడ్డు వడ్లను కొనుగోలు చేయడం లేదని ఏకరువు పెట్టారు .సాగర్ నీరు కూడా రాకపోవడంతో పంటలు ఎండిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు .వెంటనే హరీష్ రావు స్పందించి సంబంధిత అధికారికి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులను కోరడం జరిగింది .దొడ్డు వడ్లను ఎందుకు కొనుగోలు చేయడం లేదని ఆయన ఈ సందర్భంగా అధికారులనుప్రశ్నించారు .రైతులకు కెసిఆర్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చే అండగా నిలిచిందని, పండిన పంటనంతా దాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. డబ్బును కూడా సత్వరమే



వారి ఎకౌంట్లో జమ చేయడం జరిగిందని ఈ సందర్భంగా చెప్పారు .విత్తనాల కొరత లేకుండా ముందస్తుగానే ఏర్పాటు చేసి రైతులను ఆదుకున్నామని చెప్పారు .ఎప్పటికప్పుడు సాగునీటిని విడుదల చేసి పంటలు ఎండిపోకుండా కాపాడామని గా హరీష్ రావు రైతులతో అన్నారు .ఏ సమస్య వచ్చినా రైతులకు అండగా ఉంటామని భయపడాల్సిన అవసరం లేదని హరీశ్రావు స్పష్టం చేశారు.

## రైతులకు వివిధ అంశాలపై వ్యవసాయ అధికారులు అవగాహన



**ఖమ్మం మే 24, ( నినాదం న్యూస్):**
వ్యవసాయ సాగుపై రైతులకు వివిధ అంశాల గురించి వ్యవసాయ అధికారులు అవగాహన చదువుతుంది నిర్వహించారు. శుక్రవారం ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం రైతులకు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో ఖమ్మం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు , మండల వ్యవసాయ అధికారి ఇంటూరి భాస్కర్ రావు మాట్లాడుతూ రైతులందరూ నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాలలో ఇంటిటికి తిరిగి ఎవరైనా గుడ్డ సంచులలో కానీ, నకిలీ లేబుల్ తో ఉన్నపాకెట్లలో కానీ విత్తనాలు అమ్మినట్లయితే ఏట్టి పరిస్థితుల్లో అటువంటి వారి వద్ద విత్తనాలు తీసుకోవద్దని, లైసెన్సు కలిగిన అధీకృత డీలర్ నుండి మాత్రమే విత్తనాలను తీసుకోవాలని సూచించారు. పంట కాలం పూర్తయ్యేవరకు బిల్లును జగ్రత్తపరచుకోవాలని చెలిపారు, గ్రామాలలో ఎవరైనా అనుమతి లేకుండా విత్తనాలు అమ్ముతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే తమను తెలియజేయాలని కోరారు. అదేవిధంగా జనుము, జీలుగా, పిల్లి పెసర, పెసర వంటి పచ్చిరొట్ట పైర్ల వల్ల కలిగే ఉపయోగాలు రైతులకు వివరించారు. మట్టి పరీక్ష నమూనాలను ఏ విధంగా సేకరించాలి మట్టి పరీక్ష ఫలితాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకట లీల, త్రివేణి, బుచ్చిబాబు, సాయి వేదవ్యాస్, కార్తీక్, శివకృష్ణ, మరియు మండలం లోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

## వేడెక్కిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**-సర్కులేట్ అవుతున్న డబ్బు !**

**-గ్రాడ్యుయేట్స్ నిర్ణయంపై ఆసక్తి?**

**మణుగూరు మే 24( నినాదం న్యూస్) :** పినపాక నియోజకవర్గం లో ప్రచారం వేడెక్కింది అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరభావాన్ని చవిచూసింది .బి ఆర్ ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో తీవ్రంగా ప్రయత్నించిన లక్ష్యాన్ని సాధించిన లేమని నిర్ణయానికి వచ్చింది. బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ సత్తా చాటాలని తీవ్రంగా ప్రయత్నిస్తుంది. బి ఆర్ ఎస్ పార్టీకి ధీటుగా కాంగ్రెస్ బిజెపి పార్టీలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు ధీమాలో ఆచితూచి అడుగులు వేస్తుంది. బిజెపి పార్టీ ఒంటరి పోరాటంతో విజయం వైపుకి దూరంగా నిలిచింది. ముందు వరుసలో కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీలు ప్రచారంలో దూసుకుని పోతున్నాయి. టిఆర్ఎస్ పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు స్వయంగా ఇంటింటికి తిరుగుతూ గ్రాడ్యుయేట్స్ ని కలుస్తూ తమ అభిప్రాయాన్ని తెలియపరచుకుంటున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ తరపున స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అదే రీతిలో ప్రతి ఇంటికి తిరుగుతూ గ్రాడ్యుయేట్స్ను కలుస్తూ సమర్థత కలిగిన వ్యక్తి తీన్మార్ మల్లన్న ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. రెండు పార్టీల మధ్యలో పెద్ద ఎత్తులో డబ్బు సర్కులేట్ అవుతున్నపుకార్లు షికారు సర్కులేట్ అవుతున్నాయి. దీంతో గాడ్ వెడ్స్ నిర్ణయంపై అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో 100 నుంచి 250 రూపాయలు వరకు సర్కులేట్ అవుతుండగా. ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చేసరికి అలా 5000 నుంచి 6000 వరకు ఓటుకు ఇచ్చేందుకు పోటీ పడుతున్నట్లు సమాచారం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో చదువుకున్న వ్యక్తులే ఎక్కువ శాతం ఉంటారు. నోటుకు ఓటు పై ఏ విధంగా స్పందిస్తారు వేచి చూడాల్సిందే. ఎమ్మెల్సీ పోరు చివరి దశకు చేరుకుంది నేతలు ఎన్నికల పోరు తీవ్రత సాయికి చేరుకుంది. పార్లమెంట్ ఎన్నికల్లో స్తబ్దతగా ఉన్న



నేతలు ఎమ్మెల్సీ ఎన్నికలు పోరు బాట పట్టిన నేతలు ప్రచారం వేడెక్కిపోతుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి బి ఆర్ ఎస్ పార్టీలు ఎన్నికల్లో సత్తా చాటుకోవాలని ఎత్తుకు పై ఎత్తివేస్తున్నారు. ముఖ్యంగా ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లు కు గాలం వేస్తూ స్పెషల్ ప్యాకేజీని ప్రకటిస్తున్నట్లు సమాచారం. దీంతో పురుషుల్లో కూడా ఆశలు రేకెత్తిస్తున్నారు. నోటుకు ఓటు వేయకూడదని భావాన్ని అందరూ మర్చిపోయినట్లుంది. ఓటర్ లిస్ట్ ప్రకారం గ్రాడ్యుయేట్స్ కి ఫోన్ కాల్స్ ద్వారా పార్టీ నేతలు డైరెక్ట్ గా ఆశలు రేకెత్తిస్తున్నట్లు సమాచారం. దీనిలో భాగంగానే గ్రాడ్యుయేట్స్ కు ద్వారా కోడు ఉల్లంఘనకు భంగం కలిగిస్తూ నేతలు ఎస్ఎంఎస్ ఫోన్ పే ద్వారా లావాదేవీలు నడిపిస్తున్నట్లు సమాచారం. పార్లమెంటు ఎన్నికల్లో స్తబ్దతగా ఉన్న నేతలు అంతా ఎమ్మెల్సీ పోరు బాటలో తమ సత్తా చాటుతూ జులుం దులుపుతూ అడ్డదారులు లావాదేవీలు నడిపిస్తున్నట్లు సమాచారం. నోటుకు ఓటు అనే నినాదం కేవలం నినాదంగానే మారిపోయింది తప్ప దానిని ఎవరూ అమలు పరచడం లేదు.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు తొలి రోజు ప్రశాంతం

**-ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**

**పెద్దపల్లి ప్రతినిధి, మే 24( నినాదం న్యూస్):-**
జిల్లాలో ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలు శుక్రవారం తొలిరోజు ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజు తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ అరబిక్ భాష పరీక్షలు జరిగాయన్నారు.ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షకు 1063 మంది విద్యార్థులకు గాను 993 మంది హాజరయ్యారు. అలాగే మధ్యాహ్నం జరిగిన ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షకు 468 మంది విద్యార్థులకు గాను 436 మంది హాజరయ్యారు.



# సాదా సీదాగా కొనసాగిన మండల సర్వ సభ్య సమావేశం

**రామగిరి మే 24 నినాదం న్యూస్:**
ఎండ తీవ్రంగా ఉన్న మండల సమావేశం మాత్రం సాదాసీదాగా చల్లగా కొనసాగింది.కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం లోని సమావేశం మందిరంలో ఎంపిపి రాచకొండ లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుత్, వైద్య, ఆరోగ్య, మిషన్ భగీరథ, విద్యా, సమగ్ర స్త్రీ, శిశు సంక్షేమం, పశు పోషణ, ఆర్. టి.సి, పౌర సరఫరాలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, సెర్ఫ్ కార్యక్రమాలు, గ్రామీణ అభివృద్ధి శాఖలకు సంబంధించిన అంశాల పై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఇంకా పలు శాఖలకు సంబంధించిన అధికారులు గైర్హాజర్ కావడం వల్ల ఆయా శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్ష జరగలేదు. వివిధ శాఖలకు సంబందించిన సమస్యలను సభ్యులు సభలో ప్రస్థావించి వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే ఇటీవల ప్రధాన చర్చంశనీయంగా మారిన చెరువులో మట్టి తవ్వకాలు, ఇటుక బట్టీలకు తరలింపు వ్యవహారం పై వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్ ప్రస్తావించారు. నిర్ణీత సమయ పాలనను, నిబంధనలు పాటించకుండా మట్టి తరలింపులు జరిగియని అనుమతికి మించి మట్టి తరలస్తే విచారణ జరిపి అందుకు సంబందించి



జరిమానా వేయాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ ఆరిపోద్దీన్ మాట్లాడుతూ మట్టి తవ్వకాలకు సంబంధించి ఇరిగేషన్ శాఖ నుండి ఓ బ్రిక్స్ కంపెనీ అనుమతి తీసుకుందాన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అక్రమ మట్టి రవాణా జరగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రెవెన్యూ అధికారులు రహదారులపై తనిఖీ లు చేపడుతున్నారని వెల్లడించారు. ఇది ఇలా ఉండగా పి. ఏ. సీ. ఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు మాట్లాడుతూ.. రైతులు తమ పంట భూములను సారవంతం చేసుకోవడం కోసం, చెరువుల్లోని మట్టిని పంట భూముల్లో పోసుకోవడం కోసం అనుమతులు ఇవ్వాలని తహసీల్దార్ ను కోరారు.

ఈ నేపథ్యంలో మనుష్యులతో మట్టి తరలించేందుకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని, మిషన్ వినియోగించడం పై కలెక్టర్ అనుమతి తప్పనిసరిగా ఉండాలని సూచించారు. మండల ప్రజా పరిషత్ పాలక వర్గం పదవికాలం ముగిసే సమయంలో జరిగిన దాదాపు చివరి సమావేశం సాధాసీదాగా జరిగింది. ఈ మండల సర్వ సభ్య సమావేశంలో ఎంపిపి రాచకొండ లక్ష్మి, పి. ఏ. సి. ఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, ఇంచార్జి ఎంపిడివో శేషయ్య సూరి, తహసీల్దార్ ఆరిపోద్దీన్, వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, ఎంపిటిసి సభ్యులు కోలేటి చంద్రశేఖర్, శేవ్వా శంకరయ్య, వివిధ శాఖల అధికారులు ఎన్పీడీసీఎల్ ఏ ఈ రాజేంద్ర కుమార్ ఇన్చార్జి పశువైద్యాధికారి డాక్టర్ దుర్గా ప్రసాద్ రెడ్డి ఏపిఎం శైలజ శాంతి ఉపాధి హామీ ఏపీఓ లావణ్య సీనియర్ అసిస్టెంట్ వంశీ లు పాల్గొన్నారు.

# ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా పోలింగ్‌ను నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన..





**నల్గొండ బ్యూరో,మే 24(నినాదం న్యూస్)** ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా వరంగల్- ఖమ్మం -నల్గొండ శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికల పోలింగ్‌ను నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన అన్నారు. శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరై పలు సూచనలు చేశారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలను ఆశమాషిగా తీసుకోవద్దని, అన్ని విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, శిక్షణలో అన్ని విషయాలు తెలుసుకోవాలని శిక్షణలోనే మాదిరి పోలింగ్ ను నిర్వహించాలని చెప్పారు. ముఖ్యంగా ఎక్కువ మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున బ్యాలెట్ పేపర్ ఎలా మడవాలో తెలుసుకోవాలని, ఇండిలేబుల్ ఇంక్ తో సహా అన్ని విషయాల పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పట్టబద్రుల ఉప ఎన్నిక సందర్భంగా 800 పైబడి ఉన్న ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలకు 2 బ్యాలెట్ బాక్సులు ఇవ్వడం జరుగుతుందని , ఇటీవలే పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించినందున ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్లకు ఎడమ చేయి మధ్య వేలుకు ఇండెలిబుల్ ఇంక్ మార్క్ చేయాలని అన్నారు .ఓటర్లు ఎన్నికల సంఘం ద్వారా సరఫరా చేసిన వాయిలెట్ స్కెచ్ పెన్ ద్వారా మాత్రమే ఓటు వేయాలని, ఓటును ప్రాధాన్యత క్రమంలో వేయాల్సి ఉంటుందని తెలిపారు.పోలింగ్ కేంద్రంలోకి సెల్ఫోన్లు, వాటర్ బాటిళ్లు, ఇంకు బాటిల్, ఇంకు పెన్నుల లాంటివి అనుమతించవద్దని ఆమె చెప్పారు. ఎవరైనా ఓటు వేసిన తర్వాత సెల్ఫోన్తో ఫోటో తీసినట్లైతే క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వెబ్ కాస్టింగ్ నియంత్రణలో ఉంటుందని అన్నారు. అంతేకాక సూక్ష్మ పరిశీలకులు, పిఒ,ఏపిఓ ఇతర పోలింగ్ సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండి పోలింగ్ కేంద్రాన్ని గమనిస్తూ ఉండాలని, బ్యాలెట్ బాక్స్‌లను సీల్ చేయడం ,అన్ని స్టాట్యూటరీ మెటీరియల్ సక్రమంగా సీల్ చేయడం జాగ్రత్తగా చేయాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం బయట ఓటు ఎలా వేయాలో తెలియజేసే పోస్టర్లు ప్రదర్శించడం జరుగుతుందని, అదేవిధంగా పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను సైతం ప్రదర్శించడం జరుగుతుందని వీటన్నిటిని ఓటర్లకు కనిపించే విధంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఫామ్- 16 సరిగా తీసుకోవాలని మాక్ పోలింగ్ మొదలుకొని పి ఓ డైరీ అన్ని విషయాల్లో పూర్తి అప్రమత్తంగా ఉండి ఎన్నికలను సజావుగా నిర్వహించాలని ఆమె సూచించారు.రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ప్రిసైడింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలపై తెలియజేశారు. మొదటి ప్రెసిడింగ్ అధికారి ,రెండవ ప్రెసైడింగ్ అధికారి చేయాల్సిన విధులను ఆయన వివరంగా తెలియజేశారు.ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ ఎలా మడవాలో శిక్షణకు హాజరైన పోలింగ్ సిబ్బందితో మాదిరి ప్రదర్శన నిర్వహించారు.స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఆర్డీవోలు, మాస్టర్ ట్రైనర్ బాలు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

## తీన్మార్ మల్లన్నను గెలిపించి
# బీజేపీ, బీఆర్ఎస్ లకు బుద్ధి చెప్పండి..
### అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి



**కోదాడ,మే 24(నినాదం న్యూస్):** రాష్ట్ర మంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి , కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గోండ్రియాల, లక్కవరం గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచా రం శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధ్యాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, మండల నాయకులు బుర్ర పుల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, మండల సీనియర్ నాయకులు దేగ కొండయ్య , బుర్ర నర్సిరెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు నాగుల మీరా, మందపల్లి వెంకటే శ్వర్లు, గొట్టేముక్కుల శేషయ్య, నెల్లూరి ప్రభాకర్ రావు, నెల్లూరి వినయ్ ,ఏటుకూరి రమేష్ ,చుంచు మురళి, కలకొండ కోటేశ్వరరావు, దండమూడి రవి, ఏపూరి ముత్యాలరావు, బండ్ల మల్లయ్య, కొడారు రాధాకృష్ణ, గంగూరి గంగయ్య, చెన్నుపాటి పుల్లయ్య, గ్రామ కాంగ్రెస్ , టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనీస మౌలిక
# వసతులు కల్పించాలి
### మున్సిపల్ కమిషనర్ ఎండి. యూసుఫ్



**మిర్యాలగూడ, మే 23(నినాదం న్యూస్):** నల్లగొండ, వరంగల్, ఖమ్మం శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని 13 పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని, అదేవిధంగా పారిశుధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ఎండి. యూసుఫ్ కోరారు. గురువారం పట్టణంలోని బకాల్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలు నెంబర్ 511, 512, 513, జడ్పి బాలికొన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలు నెంబర్ 509, 510, జడ్పిహెచ్ఎస్ తాళ్లగడ్డలోని పోలింగ్ కేంద్రాలు నెంబర్ 514, నాగార్జున కాలేజీలోని 515, 516,517, ఎంపియుపిఎస్ ఈదులగూడలోని 518, 519, సుందర్‌నగర్ శ్రీచైతన్య స్కూల్‌లోని 520, 521 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.దాదాపు అన్ని సౌకర్యాలున్నాయని ఎన్ని కలరోజు తాగునీరు ఇతర సదుపాయాలు కల్పించాలని వార్డు ఆఫీసర్లను కోరారు.పరిసరాలు పరిశుభ్రంగాఉంచాలని ఆదేశించారు.ఆయనవెంట శానిటరీఇన్స్పెక్టర్ వెంకటరమణ ఉన్నారు.

# నిరుద్యోగుల పక్షాన పోరాడే వ్యక్తి తీన్మార్ మల్లన్న



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 24 (నినాదం న్యూస్) :** నిరుద్యోగ యువత పక్షాన పోరాడే వ్యక్తి తీన్మార్ మల్లన్న అని మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉమ్మడి నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపును కాంక్షిస్తూ ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డితో కలిసి జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతను కలిశారు. గత ప్రభుత్వం నిరుద్యోగులను విస్మరించిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు నోటిఫికేషన్లు విడుదల చేసి ప్రభుత్వం చిత్తశుద్ధి చాటుకుందని అన్నారు. నిరుద్యోగులు తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా నిరుద్యోగులు గ్రంథాలయంలో వసతుల గురించి దృష్టికి తీసుకురాగా తక్షణమే పరిష్కరించడంతో నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వేనారెడ్డి, పట్టణ అధ్యక్షుడు అంజద్అలి, కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి విజయం కోసం..
# బిఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం
### మాజీ టౌన్ అధ్యక్షుడు నల్ల కిరణ్ కుమార్



**కేసముద్రం మే 24 ( నినాదం న్యూస్ ) :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రము-. వరంగల్- ఖమ్మం ఎనల్గొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ, మండలంలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు మండల ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు నల్ల కిరణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో పట్టభద్రుల ఓట్లు 2340 ఉన్నాయని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి సమాజ సేవకోసమే పార్టీలో చేరారని, ఉన్నత విద్యావంతుడని, మన మధ్యనే ఉండే ఇలాంటి అరుదైన నాయకులు చట్టసభల్లో ప్రవేశించినట్లయితే తమ సమస్యలు చేపుకొలేని లక్షల మంది నిరుద్యోగుల గళమై గర్జిస్తాడని, ప్రశ్నించే గొంతుక వైపు పట్ట భద్రులు నిలిచి మండల పట్టభద్రులు ఆలోచించి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. అభూత కల్పనలకు, బ్లాక్ మెయిలర్ లకు తావివ్వకుండా ఉండాలని, విజ్ఞతతో తమ ఓటు వినియోగించుకోవాలని కోరారు. టౌన్ అధ్యక్షుడు వీరు నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ రవీందర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు శ్రీను, బి ఆర్ ఎస్ నాయకులు మిట్ట గడుపుల మహేందర్, బానోత్ వెంకన్న, లింగంపల్లి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో వర్క్ షాప్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 24(నినాదం న్యూస్):** తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రోడక్టివిటీ కౌన్సిల్ (ఏపీపీసీ) ట్రైనింగ్ డిపార్ట్మెంట్ తెలంగాణ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు ఉచితంగా కెరీర్ గైడెన్స్ మరియు రెస్యూమ్ ప్రిపరేషన్ పై శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో వర్క్ షాపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా. వెంకటేశులు, ఏపీసీసీ ప్రాజెక్టు ఇన్చార్జి డి. ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద పిల్లలకి నైపుణ్యం అందించడంలో ఏపీ పీసీ ముందంజలో ఉంటుందని అన్నారు.ఈశాఖ ఆధ్వర్యంలో 41 రకాల కంప్యూటర్ కోర్సులను యాప్ ద్వారా ఆన్లైన్లో ఉచితంగా శిక్షణ అందించి స్వయం ఉపాధిఅవకాశాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు మెరుగు పరచుకోవాలని సూచించారు. అనంతరం శిక్షణ పొందిన 238 మంది విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్ ను అందజేశారు .ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ లీడ్స్ దాసరి రాజేంద్ర, మండవ వంశీకృష్ణ ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# చెరువు కబ్జాకు గురికాకుండా కాపాడాలని వినతిపత్రం



**కోదాడ,మే 24(నినాదం న్యూస్):** కోదాడ పెద్దచెరువు కబ్జాకు గురికాకుండా కాపాడాలని చెరువు మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కందరబోయిన వీరస్వామి అధికారులను కోరారు. ఈ మేరకు శుక్రవారం శిఖం భూముల కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ... ఆర్డీవో కార్యాలయంలో డీఏవో దేవకర్ణ, ఎమ్మార్వో కార్యాలయంలో,, ఎన్ఎస్పి కార్యాలయంలో, డీఎస్పీ కార్యాలయంలో మత్స్య కార్మికుల సంతకాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వీరస్వామి మాట్లాడుతూ... కోదాడ పెద్ద చెరువు విస్తరణం 742 ఎకరాల ఉండగా కబ్జాకు గురవుతో ప్రస్తుతం 450 ఎకరాల మాత్రమే ఉందని, అయినప్పటికీ కూడా కబ్జాదారులు మాత్రం ఇంకా కబ్జా చేసేందుకు ప్రయత్నించేస్తున్నారన్నారు. ఈ క్రమంలోనే కోదాడ నుండి రామిరెడ్డి పాలెం వెళ్లే రహదారిలోని సుమారు 8 ఎకరాల మేర మట్టి పోసి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఈ క్రమంలో అడ్డుకునేందుకు అధికారులు స్పందించాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వేముల పుల్లయ్య, కార్యదర్శి ఐతనబోయిన వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు మర్రి సంతోష్, గుండ్లపల్లి రామారావు, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు

## నకిలీ పత్తి విత్తనాల పట్ల
## రైతులు అప్రమత్తంగా ఉండాలి
### ఎడిఎ శ్రీలక్ష్మి



**చింతపల్లి మే 24( నినాదం న్యూస్)** గ్రామాల్లో కొందరు దళా రులు నకిలీ విత్తనా లను విక్రయిస్తున్న ట్లు తమ దృష్టికి వచ్చిం దని, రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీలక్ష్మి సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి పి.శ్రావణ కుమారితో కలిసి శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. అనంతరం గొల్లపల్లి గ్రామ పంచయతీ కార్యాలయంలో నకిలీ పత్తి విత్తనాల పట్ల రైతులకు అవగాహన కల్పించారు. పత్తివిత్తనాల కోసం దళారులను ఆశ్ర యించరాదని ఆమె సూచించారు. ప్రభుత్వ అనుమతి పొందిన ఎరువుల దుకాణాలలో మాత్రమే ప్యాకెట్లలోఉన్న విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు.కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పని సరిగా బిల్లు, రశీదు తీసుకోవాలని ఆమె తెలిపారు. గ్రామాల్లో పత్తి విత్తనాలను అక్రమంగా అమ్మిన వారి వివరాలను తమకు తెలియజేయాలని, తెలియజేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచ డం జరుగుతుందని ఆమె అన్నారు.పత్తి పంటలో పాటించవలసిన యాజమాన్య పద్ధతులు,ఎరువుల వాడకం ,కలుపు మందుల వాడకం, తదితర అంశాలపై సమగ్రంగా వివరించారు.కార్యక్రమంలో ఎఇఓవి. మాధురి, రైతులు, తదితరులు పాల్గొన్నారు .

# తీన్మార్ మల్లన్నను గెలిపించుకుందాం ..



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 24 (నినాదం న్యూస్):** నిరుద్యోగుల పక్షాన ప్రశ్నించే , శక్తిగా పోరాడే తీన్మార్ మల్లన్నను గెలిపించుకుందామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని తన నివాసంలో ప్రైవేట్ ఉపాధ్యాయులతో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన ఛానల్‌ను ఒక ఆయుధంగా చేసుకొని ఎంతో మంది వ్యక్తుల సమస్యలను పరిష్కరించారని గుర్తు చేశారు. నిరుద్యోగ యువత తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. ఎన్నికల ఫలితాల అనంతరం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కాబోతుందని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్, షఫీ ఉల్ల,నాయకులు పెద్దిరెడ్డి రాజా, ఊర రామ్మూర్తి, రమేష్ నాయుడు, నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్, వల్దాస్ దేవేందర్, ధర్మనాయక్, ఇతరులు పాల్గొన్నారు.

# ఎంఎల్‌సిగా కర్నే రవిని గెలిపించండి
### ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న



**కేసముద్రము, మే 24, (నినాదం న్యూస్):** మే 27న జరిగే నల్గొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కర్నే రవి హైకోర్టు అడ్వకేట్‌ని గెలిపించాలని మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం చేశారు.కామ్రేడ్ కంచ వెంకన్న ఎంసిపిఐయు పార్టీ మహబూ బాద్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో పోటీ చేస్తున్న కర్ణ రవి హైకోర్టు అడ్వకేట్‌కి పార్టీ రాష్ట్ర కమిటీ మద్దతు ప్రకటిం చిందని అందులో భాగంగా ఈరోజు మండల కేంద్రంలో కర్నే రవి నమూనా బ్యాలెట్‌లో సీరి యల్ నెంబర్ 4పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టుబద్రులకు విజ్ఞప్తి చేశారు బూర్జువా దోపిడి వర్గ ఆధిపత్య కులాల పార్టీల అభ్యర్థు లను ఓడించి బహుజన బిడ్డ అనునిత్యం బడుగు బలహీన వర్గాలకు సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం కావాలని పనిచేస్తున్న కర్నే రవిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఎంసిపిఐయు ఏఐసిటియు నాయకులు వేల్పుల వెంకన్న భాస్కర్ బి.శ్రీను వెంకన్న తదితరులు పాల్గొన్నారు .

# యువత స్వశక్తితో ఎదగడం అభినందనీయం



**చింతపల్లి, మే 24 (నినాదం న్యూస్)** యువత స్వశక్తితో ఎదగడానికి ప్రయత్నించడం అభినందనీయమని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.మండల కేంద్రంలో శ్రీ హనుమాన్ వెటర్నరీ మెడికల్‌షాప్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. వ్యాపార రంగంలో యువత ముందుకు సాగడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన షాపు యజమానికి శుభాకాంక్షలు తెలిజేశారు.అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్, కాంగ్రెసు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి లను షాపు యజమాని జర్పుల కృష్ణ శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, ఎంపిటిసి నల్లవెల్లి సదానందం, శ్రీరామదాసు వెంకటా చారి,యుగేంధర్ రెడ్డి , ఎండి.రియాజ్ పాషా, కొప్పుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 25 నుండి బల్క్ ఎస్ఎంఎస్‌లపై నిషేధం.
### రిటర్నింగ్ అధికారి దాసరి హరి చందన..



**నల్గొండ బ్యూరో, మే 24 (నినాదం న్యూస్):** ఈనెల 25 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు రాజకీయ పరమైన బల్క్ ఎస్ఎంఎస్‌లపై నిషేధం ఉంటుందని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ ఖమ్మం నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరి చందన ఒక ప్రకటనలో తెలిపారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్ -ఖమ్మం -నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికల పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుండి పోటీలో ఉన్న అభ్యర్థులు గాని,రాజకీయ పార్టీలు గానీ ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వకూడదని ,ఒకవేళ ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి బల్క్ ఎస్ఎంఎస్ లు పంపించినట్లయితే చట్ట రీత్యా ఎన్నికల నిబంధనల మేరకు తగు చర్య తీసుకోబడుతుందని తెలిపారు. ఈ విషయాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఆయా రాజకీయ పార్టీలు, అలాగే మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు సైతం దృష్టిలో ఉంచుకొని 25 వ తేదీ సాయంత్రం 4 నుండి 27 సాయంత్రం 4 గంటల వరకు ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వవద్దని కోరారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈనెల 27న ప్రత్యేక క్యాజువల్ లీవ్



**నల్గొండ బ్యూరో, మే 24(నినాదం న్యూస్):** ఓటు హక్కు ఉన్న ప్రైవేటు యాజమాన్యాలు, వ్యాపార,వాణిజ్య పారిశ్రామిక సంస్థల్లో పని చేసే పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆయా యాజమాన్యాలు వెసులుబాటు కల్పించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన కోరారు.ఈనెల 27న ఉదయం 8 గంనుండి సాయంత్రం 4 గంటల వరకు వరంగల్- ఖమ్మం - నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నిక నియోజకవర్గంలో ఓటు హక్కు ఉన్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈనెల 27న శాసనమండలి ఉపఎన్నికకు జరిగే పోలింగ్‌లోఓటు హక్కు వినియోగించుకునేం దుకుగాను స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి చందన ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే నియోజకవర్గ పరిధిలో ఓటరుగా ఉండి ప్రైవేటు యాజమాన్యాలు, వాణిజ్య సంస్థలు పారిశ్రామిక సంస్థలలో పనిచేసే ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగిం చుకునేందుకుగాను యాజమాన్యాలు ఆరోజు వారి ఉద్యోగులకు విధులకు ఆలస్యంగా వచ్చేందుకు అనుమతి ఇవ్వటం కానీ, లేదా వారు పని చేసే షిఫ్ట్‌లను సవరించడం లేదా పనివేళల్లో వెసులు బాటు కల్పించడం ద్వారా ఓటు హక్కు వినియోగించుకు నేందుకు అవకాశం కల్పించాలని ఆదేశించి నట్లు ఆమె తెలిపారు. వరంగల్ -ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఉపఎన్నిక ఈనెల 27నఉదయం 8 నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించడం జరుగుతున్నదని, ఓటర్లందరూ వారి ఓటుహక్కును వినియోగించుకునేందుకు ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు, వ్యాపార,వాణిజ్య సంస్థలు, పారిశ్రామక సంస్థలు వారి ఉద్యోగులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# సోనియా తెలంగాణ ప్రజల బలి దేవత.. తల్లి లాంటిది కాదు..

## అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

**నిజామాబాద్ ప్రతినిధి, మే 24 (నినాదం న్యూస్) :** ఆనాటీ తెలంగాణ బలిదేవత సోనియామ్మ ఈనాడు తెలంగాణ తల్లి ఎట్లాయింది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ప్రశ్నించారు. బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ కోసం ఎంతో మంది ప్రాణత్యాగాలు చేస్తుంటే ఆ కన్న తల్లితండ్రుల కడుపుకోత చూడలేక దివంగత కేంద్ర మంత్రి మనం తెలంగాణ చిన్నమ్మ గా పిలుచుకునే సుష్మస్వరాజ్ తెలంగాణ రాష్ట్రానికి బిజెపి పూర్తి మద్దతు పలకడం జరిగిందని, ఆనాడు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఉద్యమన్ని అణచివేయాలని చూసిర్రు అని ఆంధ్ర నాయకులకు అమ్ముడుపోయి తెలంగాణ బిడ్డల



ప్రాణాలు పోతుంటే పదవే ముఖ్యం అని గోడమీద పిల్లిలా వ్యవహరించిన ఘనత కాంగ్రెస్ నాయకులదని, తెలంగాణ సాధించ దంలో, తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ నాయకులు చేసింది శూన్యమన్నారు. తెలంగాణ పేరు చెప్పి కెసిఆర్ 10 ఏళ్ళు దోచుకుంటే ఇప్పుడు మన రేవేంతన్న ఆరు గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చి తెలంగాణను ఇంకా అప్పుల కుప్పచేసి ఉన్న ప్రభుత్వ ఆస్తులను అమ్మే పనిలో ఉన్నాడని, తెలంగాణ సోమ్మంతా ఢిల్లీకి దొచిపెడుతున్నాడని మండిపడ్డారు. అదే విదంగా నగరంలో ఉన్న సమస్యలు నిరూపయోగంగా ఉన్న ఇంటిగ్రెటెడ్ మార్కెట్, పాత కలెక్టర్ గ్రౌండ్‌లో స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణం,నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ కేటాయింపు, తదితర అంశాల పైన కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతుకి పిర్యాదు చేయడం జరిగిందని ఎన్నికల కోడ్ అనంతరం వాటిని పరిష్కరించడానికి సహకరిస్తానని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, బీజేపీ కార్పొరేటర్స్ మల్లేష్ యాదవ్, సుంకరి నారాయణ, మాస్టర్ శంకర్, ముత్యాలు, ఎర్రం సుధీర్ , బీజేపీ నాయకులు గద్దం రాజు, ఇల్లందుల ప్రభాకర్, ఇప్పకయల కిషోర్,బైకన్ మధు, పంచరెడ్డి శ్రీధర్, బద్దం కిషన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### చికిత్స పొందుతూ కూతురు . . .

## ప్రమాదంలో తండ్రి మృతి

### నిమిషాల వ్యవధిలో తండ్రి కూతురు మృతి



**నిజామాబాద్ ప్రతినిధి, మే 24 (నినాదం న్యూస్) :** తండ్రి కూతురు నిమిషాల వ్యవధిలో మృతి చెందిన సంఘటనలో రెంజల్ మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు రెంజల్ మండలం వీరన్నగుట్టకు చెందిన మలోత్ జ్యోతి (35)ని నవీపేట్ మండలం అబ్బాపూర్ తండాకు చెందిన ప్రకాష్‌తో 15 సంవత్సరాల క్రితం రెండవ వివాహం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా జ్యోతి ని ప్రకాష్ వేధింపులకు గురిచేస్తుండడం తో ఈ నెల 21న పురుగుల మందుతాగి ఆత్మహత్య యత్నం చేయగా చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గురువారం కూతురి కి రాత్రి భోజనం తీసుకొని వెళుతుండగా తండ్రి లక్ష్మణ్ రాథోడ్ (60) మార్గమధ్యలో కల్యాపూర్ వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో తండ్రి మృతి చెందాడు. తండ్రి మరణం కు కొద్దీ సమయం ముందే కూతురు మృతి చెందడం తో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## తగలబడిపాయిన డిఆర్డిఏ ఓల్డ్ రికార్డు రూం

### కాలి బుగ్గైనా రికార్డులు



**నిజామాబాద్ ప్రతినిధి, మే 24 (నినాదం న్యూస్):** నిజామాబాద్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పాత రికార్టుల గది శుక్రవారం ఉదయం అగ్నికి అహుతైంది. నిజామాబాద్ డిఆర్‌డిఎకు రికార్డు రూం నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం ఘన్ పూర్ గ్రామంలో ఉంది. టిటిడిసి- డిఆర్‌డిఎ రికార్డుల రూం నుంచి పోగలు, మంటలు అంటుకున్నాయని అగ్నిమాపక శాఖ కు సమాచారం అందించాడు వాచ్ మెన్ ఓడ్డెన్న. అప్పటికే డిచ్‌పల్లిలోని సియంసీలోని పోలింగ్ కేంద్రం వద్ద ఉన్న ఒక ఫైర్ ఇంజన్, జిల్లా కేంద్రంలోని ఫైర్‌స్టేషన్ నుంచి మరో ఫైర్ ఇంజన్ అక్కడికి చెరుకుని మంటలు అర్పివేశాయి. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. పాత రికార్డుల గది రూంలోని ఉమ్మడి జిల్లా మొదలుకోని ప్రస్తుతం వరకు పాత రికార్డులు అగ్ని కిలలకు అహుతి అయ్యాయి. అగ్ని మాపక శాఖ నిజామాబాద్ ఫైర్ స్టేషన్ అధికారి నర్సింగ్ రావు తన సిబ్బందితో కలిసి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. లేకపోతే పాత రికార్డుల గది పక్కన ఉన్న ట్రైనింగ్ సెంటర్ లోని మరోగధికి మంటలు అంటుకుని ఉంటే కంప్యూటర్‌లు బుగ్గిపాలు అయ్యేవి. సంఘటన స్థలాన్ని నిజామాబాద్ డిఆర్‌డిఎ పిడి సంధర్శించారు. 2సంవత్సరాల క్రితం కోత్త కలెక్టరేట్ లోకి ప్రగతి భవన్ లో ఉన్న డిఆర్ డిఎ కార్యాలయం తరలించినప్పుడు పాత రికార్డులను ఎందుకు తరలించలేదనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి . దాదాపు పాత రికార్డులు కాలి బూడిద కావడంతో వివరాలపై సందిగ్ధం నెలకోంది. అగ్ని ప్రమాధంపై పోలిస్, అగ్ని మాపక శాఖ విచారణ చేపట్టాయి.

## పేట ఎమ్మెల్యే చేతుల మీదుగా పిఎస్ సునంద మల్టిస్పెషాలిటి ఆసుపత్రి ప్రారంభోత్సవం

### ముఖ్యఅతిథిగా గుర్మిట్కల్ ఎమ్మెల్యే శరణ గౌడ





**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మే 24 (నినాదం న్యూస్)** నారాయణ పేట జిల్లా కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు పిఎస్ సునంద మల్టిస్పెషా లిటీ ఆస్పత్రి నూతన ప్రారంభోత్సవ కార్యక్రమం పేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది.ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దులో ఉన్న మారుమూల ప్రాంతమైన నారాయణపేట జిల్లా కేంద్రంలోని యాదగిరి రోడ్డులో ఆధునిక హంగులతో ఆసుపత్రిని నిర్మించడం గొప్ప



విషయమని,ఈఅవకాశాన్ని ప్రజలందరూ వినియోగిం చేసుకోవాలన్నారు. గుర్మిట్కల్ ఎమ్మెల్యే శరణగౌడ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం నుంచి నారాయణ పేటకు వైద్యం కోసం చాలామంది వస్తుంటారని ఇలాంటి ప్రదేశంలో ఆసుపత్రి నిర్మించడం చాలా ఆనందదా యకంగా ఉందని మీలాంటి యువ వైద్యులకు నాప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.దంపతులైన మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్ శెట్టి, దీపికశెట్టిలను ఇరువురు ఎమ్మెల్యేలు అభినందించారు.కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ గందేఅనసూయ,కౌన్సిలర్ మహేష్, రథంగ్ పాండురెడ్డి,పగుడాకుల శ్రీనివాస్, బండి వేణు, సత్య యాదవ్,రఘువీర్ యాదవ్, వెంకట్రా మిరెడ్డి, బి.రాము, ఉమేష్ కర్ణాటకలో వచ్చి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, పరిసర ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఆర్మీ అగ్ని వీరులకు ఉచిత శిక్షణ





**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మే 24(నినాదం న్యూస్)** నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం ఉదయం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో నారాయణపేట జిల్లాలో ఆర్మీ ఎస్ఎస్సిడికి సంబంధించిన నిరుద్యోగ యువతీ యువకులకు వారియర్స్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా జిల్లాలో ఉచిత శిక్షణ అందిస్తున్నారు. అందులో భాగంగా 2024 నోటిఫికేషన్ రావడంతో ఆర్మీ అగ్నివీర్, పారామిలటరీ ఉద్యోగాలలో చేరే యువత కి ఈ సంవత్సరం జనవరి నుంచి దాదాపుగా నాలుగు నెలల పాటు ఉచిత మెటీరియల్స్ ఇస్తూ థియరీ క్లాసెస్ నిర్వహించడం జరిగింది. అయితే ఈ విద్యార్థులకు త్వరలో ఫిజికల్ టెస్టులు ఉండడంతో ఈనెల మొదటి వారంలో వారియర్స్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉచిత ఫిజికల్ శిక్షణ ను ప్రారంభించారు. వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు ఉచిత హాస్టల్, భోజన వసతిని కూడా అందిస్తున్నామని అకాడమీ డైరెక్టర్ ఆంజనేయులు తెలిపారు. అలాగే శిక్షణతో పాటు సామాజిక అవగాహన ఉండాలని నారాయణపేట జిల్లా ఫైర్ స్టేషన్ అధికారులతో ఫైర్ ఫైటింగ్ కి సంబంధించి అవగాహన క్లాసులు నిర్వహించారు. విద్యార్థులకు మంటలు అంటుకున్నప్పుడు వాటిని ఎలా నివారించాలి, తమను తాము రక్షించుకొని తోటి వారిని ఎలా రక్షించాలని ఫైర్ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట ట్రెజరర్ రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ శిక్షణ తీసుకోవడానికి వచ్చిన విద్యార్థులు బాగా కష్టపడి ఉద్యోగం సాధించి మీ కుటుంబానికి, మీ గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కష్టపడడం మీ వంతు అయితే మీకు ఏ రకమైన సాయం అందించడానికి మేము ముందుంటామని అన్నారు.అదేవిధంగా ఫైర్ సిబ్బందికి కూడా అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యూనిఫాం దుస్తులు కుట్టే పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ ఎండి. యూసుఫ్

**మిర్యాలగూడ, మే 24 (నినాదం న్యూస్):** అమ్మ ఆదర్శ పాఠశాలలు కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాం దుస్తులు కుట్టే పనులను స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎండి. యూసుఫ్ శుక్రవారం పరిశీలించారు. స్థానిక ముత్తిరెడ్డికుంట కమ్యూనిటీ హాలులో కమిటీలోని స్వయం సహాయక సంఘాల మహిళలు దుస్తులు కుట్టే పనులను పరిశీలించి నాన్యమైన పని చేయాలన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల సుమారు 4,225 మంది విద్యార్థుల దుస్తులను ప్రకాష్ నగర్, శాంతినగర్, ముత్తిరెడ్డికుంట కమ్యూ



నిటీ హాలుల్లో మహిళలు కుడుతున్నారన్నారు. ఆయన వెంట మెప్మా టీఎంసి బక్కయ్య, సిఓ ఏం. శ్రీనివాస్‌లున్నారు.

### గ్రూప్ 1 నిర్ణీత సమయానికి

## హాజరు కావాలి

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 24(నినాదం న్యూస్):** జూన్ 9వ తేదీన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష రాయబోయే విద్యార్థులు నిర్ణీత సమయానికి ఒక్క నిమిషం ఆలస్యం వచ్చిన పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోరని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ నేడోక ప్రకటనలో తెలిపారు . తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈమేరకు నియమ నిబంధనలతో కూడిన ప్రకటన ఆన్లైన్ లో ఉంచినట్లు తెలిపారు. 9న ఉదయం 10.30 నుండి 1గంట వరకు జరిగే ప్రిలిమినరీ పరీక్షకు విద్యార్థులను ఉదయం 9 నుండి 10 గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్ర లోకి అనుమతిస్తారని, 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన అనుమతి ఉండదని తెలిపారు. విద్యార్థులకు ఒ.యం.ఆర్ షీట్ నింపడంలో సరైన అవగాహన లేకపోవడం వల్ల జవాబు పత్రం తిరస్కరణకు గురి అవుతుంటాయని దీనిని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ పబ్లిష్ సర్వీస్ కమిషన్ ఈసారి ముందుగానే ఆన్లైన్ లో నమూనా ఒ.యం.ఆర్ షీట్ ను అందుబాటులో ఉంచిందని. దీనితో పాటు హాల్ టికెట్ లో ఉన్న నియమ నిబంధనల కాపీని సైతం ఆన్లైన్ లో ఉంచడం జరిగిందన్నారు. గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష రాయబోయే విద్యార్థులు http://www.tspsc.gov.in వెబ్ సైట్ లో వెళ్లి నమూనా ఒ.యం.ఆర్.షీట్ ను, హాల్ టికెట్ నియమ నిబంధనల కాపీ నీ డౌన్లోడ్ చేసుకొని సాధన చేసుకోవాలని సూచించారు. ముందుగానే సాధన చేసుకోవడం ద్వారా చివరి నిమిషంలో లేదా కంగారులో పొరపాటు చేసే ప్రమాదం తప్పుతుందని తెలిపారు. మే,23 నుండి ఓ.యం.ఆర్ షీట్ ఆన్లైన్ లో అందుబాటులోకి వచ్చిందని అదే విధంగా జూన్ 1 నుండి అభ్యర్థులు తమ హాల్ టికెట్ ను వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.

### కాంగ్రెస్ పార్టీలో జెండా మోసిన


## కార్యకర్తలకు గుర్తింపు లేదు

- పాత కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులను విస్మరిస్తే సహించేది లేదు
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నేతలు
- కాంగ్రెస్ పార్టీలో భగ్గుమన్న విభేదాలు




**జమ్మికుంట, మే 24 (నినాదం న్యూస్) :** హుజరాబాద్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో భగ్గుమన్న విభేదాలు. శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి లో గల ఇందు శ్రీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయ కులు కసుబొజుల వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో సుమారు 200 మంది కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు పార్టీలో సరైన గుర్తింపు రావడం లేదని కనీసం కష్టపడి పని చేసిన నాయకులకు కూడా విలువ ఇవ్వడం లేదని తమ ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి నుండి పార్టీ జెండా మోసిన కార్యకర్తలను విస్మరిస్తూ నిన్న కాక మొన్న పార్టీలో చేరిన ఇతర పార్టీ నాయకులను అందలమెక్కిస్తూ సొంత పార్టీ కార్యకర్తలను విస్మరించడం మంచి పద్ధతి కాదని వారు అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులను ఇతర పార్టీ నాయకులను ఆహ్వానిస్తే మాకెందుకులే మీ పార్టీ అని అవహేళన చేసిన నాయకులు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇప్పుడు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మంత్రి శ్రీధర్ బాబు హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వోడితల ప్రణవ్ ఇండ్ల వద్దకు క్యూ కడుతున్నారని వారు అన్నారు. పార్టీ అధికారంలో లేకున్నా పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలు పార్టీ అధికారంలోకి వస్తే మాకు న్యాయం జరుగుతుందని ఆశపడ్డ నాయకులు నేడు కనీసం పార్టీలో గుర్తింపు లేకుండా పోవడం బాధగా ఉందని వారు అన్నారు. గత కొద్ది రోజులుగా మాలో ఉన్న బాధను మేమే దిగమింగుతూ ఉన్నామని పార్లమెంటు ఎన్నికల అనంతరం ఆ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఆశించిన మాకు ఎలాంటి న్యాయం జరగకపోవడంతో ఈరోజు మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని వారు అన్నారు. ఇప్పటికైనా ఇతర పార్టీ నాయకులను చేర్చుకునే ముందు పాత కాంగ్రెస్ నాయకులను కష్టపడ్డ కార్యకర్తలను విచారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇకపై మాకు అన్యాయం జరిగితే సైదించేది లేదని ఈ విషయాలన్నీ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి తమకు న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామని వారు అన్నారు. మంత్రుల సమక్షంలో మాకు అన్యాయం జరిగిన ఎవరు స్పందించలేదని చివరకు సీఎం రేవంత్ రెడ్డి జమ్మికుంటకు వచ్చినప్పుడు కూడా మమ్మల్ని విస్మరిస్తూ పాసులు కూడా ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏ పార్టీ నైతే నమ్ముకుని పని చేసిన మేము అదే పార్టీలో అవమాన పడాల్సి వస్తుందని ఏ రోజు కూడా ఊహించలేదని వారు అన్నారు. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం మా బాధను అర్థం చేసుకొని రేపు రాబోయే స్థానిక ఎన్నికల్లో గుర్తింపు ఇవ్వాలని కొత్తగా వచ్చిన వారిని అందలమెక్కిస్తే మేము ఎక్కడికి పోవాలని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సమ్మిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు సలీం పాషా ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు లు ఎండి ఇమ్రాన్ వల్లాల శ్రీనివాస్ వాసాల రామస్వామి చంద్రగిరి శ్రీనివాస్ తో పాటు స్థానిక నేతలు సుమారు 200 మంది కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కడుపు నొప్పి తట్టుకోలేక విద్యార్థిని ఆత్మహత్య



**జమ్మికుంట, మే24( నినాదం న్యూస్):** వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గట్టు సాయి కీర్తన తండ్రి రాజయ్య, 17 సంవత్సరాల విద్యార్థిని కడుపు నొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకున్నట్లు వీణవంక ఎస్సై తోట తిరుపతి తెలిపారు..ఎస్సై తోట తిరుపతి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల జిల్లాలో గల గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరము పూర్తి చేసుకొని వేసవి సెలవులు కాబట్టి ప్రస్తుతము ఇంటివద్దనే ఉంటుందని, మృతురాలికి నెలసరి వచ్చినప్పుడు విపరీతమైన కడుపు నొప్పి వస్తుంటుందని తల్లిదండ్రులకు చెప్పేదని అన్నారు... అట్టి కడుపు నొప్పి భాధ భరించలేక ఈ నెల17న ఉదయము 11 గంటలకు జీవితము మీద విరక్తి చెంది గడ్డి మందు తాగి వాంతులు చేసుకుంటుండగా గమనించిన తండ్రితోపాటు బంధు వులు చికిత్స నిమిత్తం జమ్మికుంటలోని ఆసుపత్రికి తీసుకుని రాగ వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్యము కోసం వరంగల్ లోని అజర హాస్పిటల్ లో చేర్పించగా, చికిత్స పొందు తూనే శుక్రవారం మధ్యాహ్నం 2:50 గంటలకు చనిపోయిందని మృతురాలి తండ్రి గట్టు రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు..

## విత్తనాలు కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి



**మంథని మే 24 (నినాదం న్యూస్):** వానా కాలం పంటల సాగులో విత్తనాలు కొను గోలు చేసే విషయంలో రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవ సాయ అధికారి శ్రీకాంత్ సూచించారు. శుక్రవారం ముత్తారం మండలం శుక్రవారంపేటలో రైతులకు అవగాహన కల్పించారు. విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో రశీదు తప్పనిసరిగా తీసుకొవాలని, లైసెన్స్ ఉన్న డీలర్ వద్ద మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. పంట దిగుబడి వచ్చే వరకు, పంట కాలం పూర్తయ్యే వరకు రశీదు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలన్నారు. రశీదులో విత్తన కంపెనీ పేరు, రకం, బ్యాచ్ నంబరు, లాట్‌నంబరు, రేటు ఉండాలన్నారు. అలాగే తప్పనిసరిగా పచ్చిరొట్ట ఎరువు అయిన జీలుగ వేయాలని, తద్వారా భూసారం పేరుగు తుందన్నారు. వరిపంట కోత తర్వాత వరిలో కొయ్యకాళ్లను కాల్చకుండా నీరు వేసి 3 బస్తాల ఎస్ఎస్‌పీ వేసిన వరి కొయ్యకాళ్లు మురిగి భూసారం పెరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఏఈఓ హారిక, రైతులు పాల్గొన్నారు.

# స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే జయరాములు ఆశయాలు కొనసాగిద్దాం





### ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్

**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 24 (నినాదం న్యూస్):**నీతినిజా యితీకి పనిచేసిన స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే జయరాములు ఆశయాలను కొనసాగిద్దామని ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డిలు అన్నారు శుక్రవారం వనపర్తి పట్టణ కేంద్రంలోని ఎం వై ఎస ఫంక్షన్ హాల్ లో అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో స్వర్గీయ జయరాములు 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు మరి కొంత సమీపంలో పాలకేంద్రం ముందు ఉన్న ఆయన సమాధికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ అమరజీవి జయరాములు ఆశయాలను కొనసా గిస్తూ ప్రజాస్వామ్యంలో ప్రజలతో ఎన్నుకోబడిన వ్యక్తులు ప్రజల కొరకు పని చేయాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అత్యంత పవిత్రమైన గ్రంథం అందించారని దేశంలో రాజ్యాంగం అత్యంత పవిత్రమైనదిగా పలు దేశాలు ప్రశంసిస్తున్నాయని వారు చెప్పారు.దేశ ప్రధాని ఛాయా అమ్ముకున్నవారు ప్రధాని స్థాయికి దిగారని వచ్చే రోజుల్లో ప్రజలు బహుజనులకు అధికారం చేపట్టేందుకు ప్రజల పట్ల విశ్వాసంతో పని చేస్తే ప్రజలతో ఎన్నుకోబడ్డ ప్రజాప్రతి నిధులు ప్రజ లకు సేవచేస్తారని అదేస్ఫూర్తిని బహుజనులందరూ ఏకతాటిపై ముందుకు కదిలి జయరాములు ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. నీతి నిజాయితీకి కలిసికట్టుగా పనిచేసినప్పుడే సమాజంలో ముందుకు వెళుతున్న అందరికీ న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.బీసీ సదస్సును ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్‌యాదవ్. జయరాములు ఆశయాలతో వారి అడుగుజాడల్లో నడుస్తూ బీసీలకు దామాషా ప్రకారం చట్ట సభల్లోగాని రాబోవు స్థానిక సంస్థల్లో వాటాలు పెంచాలని వక్తలందరూ ముక్తకంఠంతో కోరారు. ఈ కార్యక్రమంలో జయరాములు కుటుంబ సభ్యులతో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు, జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, ముఖ్య వక్తగా వచ్చిన ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ , స్వారో రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, హైకోర్టు అడ్వకేట్ ప్రతాప్, లెక్చరర్స్ ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ, టీ జె స్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, వనపర్తి గద్దర్ రాజారాం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. అధ్యక్షుడు సతీష్ యాదవ్ ను సభలో సన్మానించడం జరిగింది. అంతకుముందు కళాకారులు నాగరాజు బృందం ప్రజలను ఉర్రూతలూగించింది.

అవని

## విటమిన్ పి గురించి తెలుసా?

**-ఇది కూడా మన శరీరానికి అత్యవసరమే..**



ఈ విటమిన్ పి అనేది కచ్చితంగా విటమిన్ అని కాదు. ఫ్లేవనాయిడ్స్‌ని విటమిన్ పి అని కూడా పిలుస్తారు. ఫ్లేవనాయిడ్స్ అంటే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ప్రాపర్టీలు కలిగిన ఒక ఫైటో న్యూట్రియంట్.సింపుల్‌గా చెప్పాలంటే ఈ విటమిన్ పి అనేది ఎక్కువగా మొక్కల నుంచి లభించే ఆహార పదార్థాలలో ఉంటుంది.బయోఫ్లేవనాయిడ్ లోపం లక్షణాలు విటమిన్ సి మాదిరిగానే ఉంటాయి. అతి పెద్ద లక్షణాలు సులభంగా గాయాలు, రక్తస్రావం. దెబ్బతగిలిన చోట తీవ్రమైన రక్తస్రావం జరుగుతుంది. దీని లోపం ఆర్థరైటిస్‌కు సంబంధించిన వాపుకు కూడా కారణమవుతుంది. దీని తీవ్రమైన లోపం వల్ల స్కర్వీ, చిగుళ్ళు, దంతాల సమస్యలు, చర్మం, జుట్టు పొడిబారడం, రక్తహీనత ఏర్పడుతుంది.విటమిన్ పి తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రక్తనాళాల పనితీరు బాగుంటుంది. విటమిన్ పి అనేది యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది కాబట్టి రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఆస్తమా, కీళ్లవాతం, అలెర్జీలు రాకుండా రక్షిస్తుంది. నిమ్మజాతికి చెందిన పండ్లలో ఈ విటమిన్ పి పుష్కలంగా ఉంటుంది. హై క్వాలిటీ డార్క్ చాక్లెట్‌లోనూ ఇది లభిస్తుంది. కాకపోతే ఆ చాక్లెట్‌లో కోకో 70శాతం వరకు ఉండాలి. బ్లూబెర్రీ, స్ట్రాబెర్రీ ఇలా బెర్రీ జాతికి చెందిన అన్ని పండ్లలోనూ ఇది లభిస్తుంది. రెడ్ వైన్, ఆకుకూరల్లోనూ పుష్కలంగా ఉంటుంది.అనేక ముదురు రంగు పండ్లు, కూరగాయల రంగుకు ఫ్లేవనాయిడ్లు అంటే విటమిన్-పి కూడా కారణం. ఈ సమ్మేళనాలు ఆలివ్ నూనె, బెర్రీలు, ఉల్లిపాయలు, కాలే, ద్రాక్ష, టమోటాలు, రెడ్ వైన్, టీ, కోకో, యాపిల్స్, ద్రాక్ష, సోయాబీన్స్, సోయా ఉత్పత్తులు, క్రాన్బెర్రీస్, స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీస్, బ్లాక్బెర్రీస్ మొదలైన వాటిలో కనిపిస్తాయి. ఇలా వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు మీ డైట్‌లో భాగంగా చేసుకుంటే బాడీకి కావాల్సిన విటమిన్లు అందుతాయి.



# కప్పు కాఫీ.. తాగితే అమేజింగ్ అంతే.!

**-వీళ్లు మాత్రం అస్సలు జోలికి వెళ్లొద్దు..**




ప్రపంచవ్యాప్తంగా కాఫీ లవర్స్ చాలామందే ఉంటారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కొంతమందికి కాఫీ తాగనిదే రోజు గడవదు. అంతలా ఎడిక్ట్ అవుతారు. ఉదయాన్నే బెడ్ కాఫీ తాగితేనే గానీ తమ రోజు మొదలుపెట్టరు.అయితే కాఫీ లిమిట్‌గా తాగితే ఫర్వాలేదు. కాని అధిక మోతాదులో తీసుకుంటేనే అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా ఈ వ్యాధులు ఉన్నవారు కాఫీని అస్సలు తాగకూడదు. మీరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటే.. అస్సలు కాఫీ తాగొద్దు. కాఫీలో కెఫిన్ శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది మెదడు నరాలపై ప్రభావం చూపిస్తుంది. అలాగే రక్త ప్రసరణ కూడా మందగిస్తుంది. అధిక మొత్తంలో కెఫిన్ శరీరంలోకి చేరితే.. మైగ్రేన్ మరింత ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుంది.మీకు హై-బీపీ ఉన్నట్లయితే.. కాఫీ తాగకండి. కాఫీ తాగడం వల్ల రక్తపోటు స్థాయి మరింతగా పెరుగుతుంది. దాని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. అలాగే కాఫీ తాగడం వల్ల ఒత్తిడి పెరుగుతుంది. దీంతో బీపీలో హెచ్చుతగ్గులు ఉండొచ్చు. డయాబెటిక్ పేషెంట్లు కాఫీ తాగడం మానేయాలని చాలామంది ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కాఫీ తాగడం వల్ల డయాబెటిక్ రోగులకు అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది. రక్తంలో చక్కెర స్థాయి అసమతుల్యంగా ఉన్నవారు కూడా కాఫీ తాగకూడదు.గర్భధారణ సమయంలో కాఫీ తాగడం మంచిది కాదు. కాఫీలో ఉండే కెఫిన్ శాతం మీ శరీరంలోని రక్త ప్రసరణను ప్రభావితం చేస్తుంది. దీని వల్ల కడుపులో పెరుగుతున్న పిండానికి రక్తం సరఫరాలో అసమతుల్యత ఏర్పడుతుంది. ఒకవేళ మీకు ఒత్తిడిని ఎదురుకుంటున్నట్లయితే.. కాఫీ గురించి అస్సలు ఆలోచించొద్దు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కాఫీని ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో కార్టిసోల్ హార్మోన్‌పై అధిక ప్రభావం పడుతుంది. ఇది ఒత్తిడిని మరింత ఎక్కువ చేస్తుంది. కాగా, ఈ వార్త కేవలం పలు అధ్యయనాలు, వైద్య నిపుణుల రీసెర్చ్ ఆర్టికల్స్ ఆధారంగా ప్రచురించింది మాత్రమే. మీరు ఏదైనా డైట్ ఫాలో కావాలన్నా.. డాక్టర్ సలహా కచ్చితంగా తీసుకోండి.

## ముఖంపై తెల్లమచ్చలు ఇట్టే మాయం



మహిళలు ముఖ్యంగా చర్మ సౌందర్యం కోసం తెగ తారాసపడు తుంటారు. ముఖ్యంగా మచ్చలు, పులి పెర్లు, మొటిమలు, ముడతలు వంటివి రాకుండా తెగ జాగ్రత్తలు తీసుకుంటారు. ఏవేవో ఫేస్ ప్యాక్ లు ట్రై చేస్తూ ఉంటారు.అయితే కొందరిలో కొన్ని విటమిన్ లోపాల కారణంగా మచ్చలు ఏర్పడుతాయి. దీనిని పిగ్మెంటేషన్ అంటారు. దీని వల్ల చిన్న వయసులోనూ పెద్ద వారిగా కనిపిస్తూ ఉంటారు. ముడతలు కూడా ఎక్కువగా కనిపిస్తాయి.దీనికోసం అనేక వ్యయాప్రయాసలు పడుతూ, కాస్మొటిక్స్ వాడుతూ తెగ హైరానా పడుతూ ఉంటారు. మరికొందరైతే ముఖం చూపించేందుకు కూడా ఇష్టపడరు. కొందరైతే ఇంటి నుంచి బయటకు వచ్చేటప్పుడు పరదాలు వేసుకుంటూ కవర్ చేసుకుంటారు.అలాంటి వారు ఎలాంటి లేపనాలు, చర్మసౌందర్య సాధనాలు వాడకుండా సింపుల్ గా మచ్చలు తొలగించుకోవచ్చు. కేవలం ప్రతి రోజు 10 బాదం పప్పులను తీసుకోవడం వల్ల ఈ సమస్యలు అధిగమించవచ్చు. అధికంగా తీసుకుంటే గుండె సంబధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంది.బాదంలో విటమిన్ - ఇ తోపాటు అనేక పోషకపదార్థాలు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా అన్?శ్యాచురేటెడ్ కొవ్వులు ఈ మచ్చలు తొలగించడంలో కీలక భూమిక పోషిస్తాయి. ఇలా బాదం పప్పులు మితంగా తినడం వల్ల తెల్లని మచ్చలను దూరం చేసుకోవచ్చు.

## వేసవిలో గుండెల్లో మంట ఎక్కువైందా..?




గుండెల్లో మంట సమస్య జీర్ణవ్యవస్థకు సంబంధించినది. ఇది తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల మరింత తీవ్రమవుతుంది. దీనిని హార్ట్ బర్న్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ అని కూడా పిలుస్తారు.దీని కోసం అనేక రకాల మందులు అందుబాటులో ఉన్నాయి. అయితే మీరు ఇంట్లో కొన్ని సహజ పద్ధతుల ద్వారా హార్ట్ బర్న్ సమస్యను వదిలించుకోవచ్చు. ఎలాంటి సైడ్ఎఫెక్ట్స్ లేని హోం రెమిడీస్తో మీరు గుండెల్లో మంట, అసౌకర్యాన్ని వదిలించుకోవచ్చు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం.ఆపిల్ సైడర్ వెనిగర్- యాపిల్ సైడర్ వెనిగర్ హార్ట్ బర్న్ నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. యాపిల్ సైడర్ వెనిగర్ రెండు టీస్పూన్లు ఒక గ్లాసు నీళ్లలో కలుపుకుని తాగితే ఎసిడిటీ తొలగిపోయి బరువు కూడా అదుపులో ఉంటుంది.లవంగం గుండెల్లో మంట విషయంలో లవంగాలు కూడా చాలా ప్రయోజనకరంగా పనిచేస్తాయి. మీరు కూడా ఆహారం జీర్ణం కాలేదనే సమస్యతో ఇబ్బంది పడుతున్నట్టయితే, రెండు లవంగాలను నోట్లో వేసుకుని చప్పరించవచ్చు. లవంగాల వినియోగం ప్రయోజనకరంగా ఉంటుంది. అంతే కాకుండా నోటి దుర్వాసనను దూరం చేయడంలో కూడా ఇది చాలా మంచిది.సెలెరీ ఆకుల వినియోగం- మీరు గుండెల్లో మంటను వదిలించుకోవడానికి సెలెరీని(కొత్తిమీర వంటి ఆకుకూర) కూడా ఉపయోగించవచ్చు. దీన్ని ఒక గ్లాసు నీళ్లలో రాత్రంతా నానబెట్టి, ఉదయాన్నే తాగండి లేదా కషాయం చేసి కూడా తాగవచ్చు. ఈ రెండు పద్ధతులు మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. యాసిడ్ రిఫ్లక్స్ సమస్యను తొలగిస్తాయి.కలబంద రసం అజీర్ణం, గ్యాస్, అసిడిటీ నుండి ఉపశమనం అందించడంలో కూడా కలబంద రసం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీని కోసం మీరు దాని గుజ్జు నుండి రసం తయారు చేసి తాగొచ్చు. ఇది మీ జీవక్రియ రేటును కూడా మెరుగుపరుస్తుంది.


**ఖాళీ కడుపుతో**

## ఈ పండును తినండి

**కిడ్నీలో రాళ్లు తేలికగా కరిగిపోతాయి..!**




అనేక తీవ్రమైన వ్యాధుల ప్రమాదాల నుండి రక్షించడంలో కివీ పండు తినడం ప్రయోజనకరంగా ఉంటుందని అనేక అధ్యయనాలు నిరూపించాయి.కివీ పండులో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇందులో ప్రోటీన్ డైజెస్టింగ్ ఎంజైమ్‌లు, విటమిన్ సి ఉన్నాయి. అంటే ఇది బరువు తగ్గడంలో ప్రభావంతంగా పనిచేస్తుంది. రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో మీకు ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. మీరు గుండె, జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచాలనుకుంటే, ప్రతిరోజూ ఒకటి లేదా రెండు కివీ పండ్లు తినడం మంచిది.కివీలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్లు అలాగే విటమిన్ బి6, విటమిన్ సి, ఫైబర్, కాల్షియం, పొటాషియం, కార్బోహైడ్రేట్లు, ఫాస్పరస్, మెగ్నీషియం, కాపర్, జింక్, నియాసిన్, రైబోఫ్లావిన్, బీటా కెరోటిన్ మొదలైన పోషకాలు ఉన్నాయి. శరీరం సరిగ్గా పనిచేయడానికి ఈ పోషకాలన్నీ అవసరం. అయితే వివిధ రకాల ఆహార పదార్థాలు తినడం ద్వారా లభించే ఈ పోషకాలు, ఒక్క కివీ పండు తినడం ద్వారా కూడా లభిస్తున్నాయంటున్నారు నిపుణులు. కివిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. 100 గ్రాముల కివీని తినడం వల్ల రోజువారీ విటమిన్ సిలో 80శాతం వరకు లభిస్తుంది. విటమిన్ సి శరీరంలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఆక్సీకరణ నష్టం నుండి కణాలను రక్షిస్తుంది. బలమైన రోగనిరోధక వ్యవస్థ అనేక రకాల అంటు వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.గుండె, మూత్రపిండాలు, కండరాలు, నరాలు సక్రమంగా పనిచేయడానికి పొటాషియం అవసరం. ఒక కివీలో 215 %ఎమ్ర% పొటాషియం ఉంటుంది. కాబట్టి ఒక కివీని తీసుకోవడం వల్ల మీ రక్తపోటు, నరాలకు ప్రయోజనకరంగా ఉంటుంది. కివీ పండు అధిక రక్తపోటు, స్ట్రోక్ వంటి గుండె సమస్యలను తగ్గించడానికి, కిడ్నీలో రాళ్లు, బోలు ఎముకల వ్యాధి నుండి రక్షించడానికి ఉపయోగపడుతుంది. రక్తనాళాలలో రక్తం గడ్డకట్టడం వల్ల గుండె, మెదడుకు రక్త ప్రవాహానికి అంతరాయం కలిగిస్తుంది. గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. కివి రక్తంలో కొవ్వు స్థాయిని తగ్గించడం ద్వారా రక్తం గడ్డకట్టడాన్ని నిరోధిస్తుంది. రోజూ రెండు మూడు కివీ పండ్లను తినడం వల్ల రక్తం పలచబడి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.



**సమయం దగ్గర పడుతోంది**

## మిత్రమా..! గడువు సమీపిస్తోంది



ఆధార్ కార్డ్‌లో ఉచిత అప్‌డేట్ చేయడానికి గడువు దగ్గర పడుతోంది. యూఐడీఏఐ ఆధార్ కార్డ్‌లో ఉచిత అప్‌డేట్ తేదీని 14 మార్చి నుండి 14 జూన్ 2024 వరకు పొడిగించింది. myAadhaar పోర్టల్‌లో ఉచిత అప్‌డేషన్ సర్వీస్ అందుబాటులో ఉంటుంది. ప్రజలు తమ ఆధార్ పత్రాలను అప్‌డేట్ చేయాలని UIDAI కోరుతోంది. ఆన్‌లైన్ అప్‌డేట్‌లో మాత్రమే ఉచిత ఆధార్ అప్‌డేట్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. మీరు ఆధార్ కేంద్రానికి వెళ్లి ఆధార్‌ను అప్‌డేట్ చేయడానికి ఛార్జీలు చెల్లించాలి.

**ఆధార్ అవసరం ఎక్కడ ఉంది?**

బ్యాంకు ఖాతా తెరవడం, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడం, సిమ్ కార్డు కొనడం, ఇల్లు కొనడం వంటి డబ్బు సంబంధిత కార్యకలాపాలన్నింటికీ ఆధార్ తప్పనిసరి అయింది. అటువంటి పరిస్థితిలో, ఆధార్ కార్డును ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయకపోతే చాలా పనులు నిలిచిపోవచ్చు. చాలా సార్లు ప్రజలు తప్పుడు సమాచారాన్ని ఉపయోగించుకోలేరు.

మీరు ఈ సమాచారాన్ని ఆధార్‌లో అప్‌డేట్ చేయవచ్చు

మీరు ఆధార్ కేంద్రాన్ని సందర్శించడం ద్వారా లేదా స్వయంగా ఆధార్‌ను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకోవచ్చు. ఆధార్ కార్డును అప్‌డేట్ చేయడానికి, కస్టమర్‌లు వారి జనాభా డేటా, చిరునామా, పుట్టిన తేదీ, మొబైల్ నంబర్ వంటి అవసరమైన సమాచారాన్ని అందించాలి. ఆధార్‌లోని అనేక జనాభా డేటాను స్వయంగా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయవచ్చు. కానీ అలాంటివి చాలా ఉన్నాయి. దీని కోసం మీరు ఆధార్ కేంద్రానికి మాత్రమే వెళ్లాలి. ఉదాహరణకు, ఐరిస్ లేదా బయోమెట్రిక్ డేటాను అప్‌డేట్ చేయడానికి, ఎవరైనా ఆధార్ కేంద్రానికి వెళ్లాలి.

ఇలా ఉచితంగా ఆన్‌లైన్‌లో ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోండి

1 దీని కోసం మీరు యూఐడీఏఐ అధికారిక వెబ్‌సైట్‌పై క్లిక్ చేయండి.
2 దీని తర్వాత మీరు ఆధార్ అప్‌డేట్ ఎంపికను ఎంచుకోవాలి.
3 ఉదాహరణకు, చిరునామాను అప్‌డేట్‌కు చిరునామా ఎంపికను ఎంచుకోవాలి.
4 తర్వాత, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌ను నమోదు చేయడం ద్వారా OTPని ఇక్కడ నమోదు చేయాలి.
5 దీని తర్వాత డాక్యుమెంట్స్ అప్‌డేట్ ఎంపికను ఎంచుకోవాలి.
6 తర్వాత మీరు ఆధార్‌కు సంబంధించిన వివరాలను చూస్తారు.
7 అన్ని వివరాలను ధృవీకరించండి. చిరునామాను అప్‌డేట్ చేయడానికి అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేయండి.
8 దీని తర్వాత ఆధార్ అప్‌డేట్ ప్రక్రియను అంగీకరించండి.
9 దీని తర్వాత మీరు అప్‌డేట్ రిక్వెస్ట్ నంబర్ నంబర్ 14ని పొందుతారు.
10 దీని ద్వారా మీరు ఆధార్ అప్‌డేట్ ప్రక్రియను ట్రాక్ చేయవచ్చు.

# త్వరలో ఆ బంగారానికి కూడా హాల్ మార్క్

**అదే కారణమంటున్న నిపుణులు**



ప్రపంచవ్యాప్తంగా ఇటీవల కాలంలో బంగారం ధర విపరీతంగా పెరుగుతుంది. ఈ నేపథ్యంలో భారతదేశంలో బంగారం కొనుగోలుదారులు విపరీతంగా కొనుగోలు చేస్తున్నాయి. అయితే భారతదేశంలో అధిక శాతం బంగారం కేవలం ఆభరణాల రూపంలో మాత్రమే కొనుగోలు చేస్తూ ఉంటారు.పెరిగిన ధరల నేపథ్యంలో తక్కువ క్యారెట్ బంగారానికి డిమాండ్ అమాంతం పెరిగింది. అందువల్ల ఇకపై 9 క్యారెట్ల బంగారానికి హాల్‌మార్కింగ్‌తో పాటు యూనిక్ ఐడెంటిఫికేషన్ (హెచ్‌యూఐడీ) నంబర్లను ప్రవేశ పెట్టాలని బంగారు వ్యాపారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) కోరుతోంది. బంగారం వెండి ధరలు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో బీఐఎస్ తాజా డిమాండ్ గురించి వివరాలను తెలుసుకుంది.ప్రస్తుతం భారతదేశంలో 14, 18, 22 క్యారెట్ల బంగారం మాత్రమే హెచ్‌యూఐడీ నంబర్‌తో హాల్‌మార్క్ చేస్తున్నారు. అయితే ప్రస్తుతం డిమాండ్ చేస్తున్న 9 క్యారెట్ల బంగారం ధర ప్రస్తుతం 10 గ్రాములు రూ.27,740గా ఉంది. అయితే 9 క్యారెట్స్ గోల్డ్‌కు కేవలం 3 శాతం అదనపు వస్తువులు, సేవల పన్ను విధిస్తారు. 9 క్యారెట్ బంగారానికి హాల్మార్కింగ్ అనుమతిస్తే వినియోగదారులు తమ బడ్జెట్లో భారీ నగలను కొనుగోలు చేయవచ్చు. ఈ విధంగా బంగారు అమ్మకాలు పెరుతాయని పేర్కొంది. గడిచిన ఐదు నెలల్లో బంగారం ధరలు దాదాపు 17 శాతం పెరిగాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ రేటు తగ్గింపు అంచనాలు, బంగారానికి చైనా డిమాండ్ పెరగడంతో ఈ పెరుగుదల మార్చి 2024లో ప్రారంభమైంది.జూన్ గోల్డ్ ఫ్యూచర్స్ వారి ఆల్-టైమ్ గరిష్ఠ స్థాయికి చేరువలో ఉన్నాయి. ఇటీవల 10 గ్రాములు రూ. 73,930 వద్ద ప్రారంభమయ్యాయి. స్వల్పంగా రూ. 91 లేదా 0.12 శాతం తగ్గాయి. అలాగే వెండి కూడా జూలై కాంట్రాక్టులు కిలోకు రూ.419 లేదా 0.44 శాతం తగ్గి రూ. 94,306కు చేరుకుంది. యుఎస్ ఫెడరల్ రిజర్వ్ పాలసీపై ట్రేడర్లు సంకేతాల కోసం ఎదురుచూస్తున్నందున బంగారం ధరలు వరుసగా రెండవ రోజు వారి రికార్డు స్థాయికి దగ్గరగా ఉన్నాయి. కొంతమంది విధాన నిర్ణేతలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ ఈ సంవత్సరం రెండు ఫెడ్ రేట్ల తగ్గింపు సంభావ్యత తగ్గింది. అయినప్పటికీ బంగారం ధరలు ఈ వారం ప్రారంభంలో చేరిన కీలక %వి%2,400 స్థాయి కంటే స్థిరంగా ఉన్నాయి. సురక్షితమైన కొనుగోలుతో పాటు ఈ ఏడాది చివర్లో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ నుంచి వడ్డీ రేటు తగ్గింపులకు అవకాశం ఉంది.

# నిస్సాన్ కార్ల ప్రియులకు శుభవార్త

**మెగ్నైట్ జిజా నయా వెర్షన్ రిలీజ్**



భారతదేశంలో కార్లను వినియోగించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుంది. ఈ నేపథ్యంలో అన్ని కంపెనీలు సరికొత్త కార్లను ఎప్పటికప్పుడు రిలీజ్ చేస్తున్నాయి.తాజాగా ప్రముఖ కార్ల తయారీ సంస్థ నిస్సాన్ గత సంవత్సరం విడుదల చేసిన మెగ్నైట్ జిజా ఎడిషన్ విజయవంతమైన తర్వాత ప్రస్తుతం జిజా సీవీటీ వేరియంట్‌ను లాంచ్ చేసింది. ఈ ఎస్‌యూవీ లాంచ్ చేస్తూ కంపెనీ మాగ్నైట్ గెజా ఎడిషన్ 'జపనీస్ థియేటర్, దాని వ్యక్తీకరణ మ్యూజికల్ థీమ్స్' నుండి ప్రేరణ పొందిందని పేర్కొంది. ఈ నేపథ్యంలో మెగ్నైజీ జిజా సీవీటీ గురించి వివరాలను తెలుసుకుందాం.మెగ్నైట్ జిజా ఎడిషన్‌కు సంబంధించిన ఒక సంవత్సరం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కంపెనీ మెగ్నైట్ జిజా సీవీటీ ఎడిషన్‌ను రూ. 8.94 లక్షల (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభించింది ఈ వేరియంట్ సాధారణంగా మాగ్నైట్ మ్యూజిక్ ఎడిషన్‌గా పేర్కొంటున్నారు. అలాగే ఈ కంపెనీ ఈ ఎస్‌యూవీ పెద్ద ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్‌తో పాటు ప్రీమియం సౌండ్ సిస్టమ్‌తో కూడిన మ్యూజిక్ ప్యాకేజీతో అమర్చింది. ఈ లాంచ్ గురించి నిస్సాన్ మోటార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సౌరభ్ వత్స మాట్లాడుతూ గత సంవత్సరం జిజా స్పెషల్ ఎడిషన్‌కు సంబంధించిన అద్భుతమైన విజయాన్ని అనుసరించి మాగ్నైట్‌కు సంబంధించిన సరికొత్త వేరియంట్‌ను పరిచయం చేస్తున్నందుకు సంతోషిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రీమియం ఫీచర్లను అందించడానికి మార్కెట్లోని కస్టమర్ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఈ కారును లాంచ్ చేశామని వివరించారు.మెగ్నైట్ జీజా సీవీటీ 1.0 ఎల్ టర్బో పెట్రోల్ ఇంజన్ ఎంపికతో మాత్రమే అందిస్తున్నారు. ఇది 98.63 బీహెచ్‌పీ, 160 ఎన్ఎం టార్క్‌ను విడుదల చేస్తుంది. ఈ ప్రత్యేక ఎడిషన్ కారులో గెజా బ్యాడ్జింగ్, లేత గోధుమరంగు సీటు అప్హోల్స్టరీ, యాంబియంట్ లైటింగ్, జేబీఎల్ సౌండ్ సిస్టమ్, మార్గదర్శకాలతో వెనుక కెమెరా, వైర్లెస్ యాపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటో, 9 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్‌తో వస్తుంది. మెగ్నైట్ జీజా సీవీటీ స్పెషల్ ఎడిషన్ అనేది మార్కెట్లో ఏ ఇతర ఉత్పత్తి ఆఫర్ చేయని ఫీచర్లతో ఇంత పోటీ ధరలో లభించే ఏకైక సీవీటీ టర్బోగా నిలుస్తుంది.

మార్కెట్

**ఆధార్‌ను పదేళ్లు అప్‌డేట్**

## చేయకపోతే ఇన్‌వ్యాలీడ్..?




ఇటీవల ఆధార్‌కు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. పదేళ్ల క్రితం ఆధార్ కార్డును పొందిన వినియోగదారులు వాటిని ఎప్పుడూ అప్‌డేట్ చేయకపోతే జూన్ 14 తర్వాత ఆధార్ కార్డ్ పనిచేయదని పేర్కొంటూ ఒక నకిలీ వార్త వైరల్ అవుతుంది.నివేదికల ప్రకారం యునిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యూఐడీఏఐ) ఈ వాదనలను ఖండించింది. అయితే ఇది జరగదని పది సంవత్సరాల తర్వాత ఆధార్ కార్డులు అప్‌డేట్ కాకపోయినా అవి పని చేస్తూనే ఉంటాయని యూఐడీఏఐ తెలిపింది. కొంతకాలం క్రితం వచ్చిన ఒక వార్త కారణంగా ఆధార్ కార్డుకు సంబంధించి ఈ మోసపూరిత నివేదికలు పుట్టుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఈ వైరల్ వార్త గురించి వివరాలను తెలుసుకుందాం.

ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేయడానికి కేంద్రం గడువును జూన్ 14, 2024 వరకు పొడిగించామని యూఐడీఏఐ పేర్కొంది. అంతకుముందు ఈ గడువు మార్చి 14 అయితే యూఐడీఏఐ ఉచిత ఆన్‌లైన్ డాక్యుమెంట్ అప్‌లోడ్ సదుపాయాన్ని జూన్ 14 వరకు పొడిగించింది. ఇది ఆధార్ కార్డ్‌లు రద్దు అవుతుందనే పుకార్లకు దారితీసింది. జూన్ 14 తర్వాత చెల్లదంటూ పుకార్లు షికారు చేస్తున్నాయి. ప్రజలు తమ ఆధార్ నంబర్లను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకుంటేనే ఉచిత అప్‌డేషన్ సౌకర్యం లభిస్తుంది. అయితే, వారు ఆధార్ సేవా కేంద్రానికి వెళ్లి తమ ఆధార్ కార్డును అప్‌డేట్ చేసుకోవడానికి చెల్లించాల్సి ఉంటుంది. ఉదాహరణకు ఆధార్ కార్డ్‌లో ఎవరి ఫోన్ నంబర్‌ను జోడించకపోతే, వారు దాని కోసం సేవా కేంద్రానికి వెళ్లాలి. రెండో సందర్భంలో, వారు నవీకరణ కోసం ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది.

**ఆధార్ కార్డ్ ఆన్‌లైన్ అప్‌డేట్ ఇలా**

ముందుగా యూఐడీఏఐకు సంబంధించిన స్వీయ-సేవ అప్‌డేట్ పోర్టల్‌పై క్లిక్ చేయాలి.'లాగిన్'పై క్లిక్ చేసి మీ ప్రత్యేకమైన 12-అంకెల ఆధార్ నంబర్, ఇచ్చిన క్యాప్చా కోడ్‌ను కూడా ఎంటర్ చేయాలి.తర్వాత 'సెండ్ ఓటీపీ'పై క్లిక్ చేయాలి. మీరు మీ ఆధార్‌తో లింక్ చేసిన మొబైల్ నంబర్‌కు పంపిన ఓటీపీను నమోదు చేయాల్సి ఉంటుంది.ఇప్పుడు సర్వీసెస్ ట్యాబ్ కింద 'ఆధార్ ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయండి'ని ఎంచుకోవాలి.అనంతరం 'ప్రొసీడ్ టు అప్‌డేట్ ఆధార్'పై క్లిక్ చేసి, మీరు మార్చాలనుకుంటున్న వివరాలను ఎంచుకోవాలి.మీ ఆధార్ కార్డ్‌లో ఇప్పటికే ఉన్న మీ పేరు మీ స్క్రీన్‌పై కనిపిస్తుంది.మీరు పత్రాలను అప్‌లోడ్ చేయడం ద్వారా మీకు కావాల్సిన మార్పులు చేయవచ్చు.చేసిన మార్పులను నిర్ధారించి, మీ సమాచారం నవీకరణ అవుతుంది.

## పేట ఎమ్మెల్యే చేతుల మీదుగా

# పిఎస్ సునంద మల్టిస్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం







**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మే 24 (నినాదం న్యూస్) :** నారాయణ పేట జిల్లా కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల ఐదు నిమిషాలకు పిఎస్ సునంద మల్టిస్పెషాలిటీ ఆస్పత్రి నూతన ప్రారంభోత్సవ కార్యక్రమం పేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దులో ఉన్న మారుమూల ప్రాంతమైన నారాయణపేట జిల్లా కేంద్రంలోని యాదగిరి రోడ్డులో ఆధునిక హంగులతో ఆసుపత్రిని నిర్మించడం గొప్ప విషయమని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని అన్నారు. గుర్మిట్కల్ ఎమ్మెల్యే శరణ గౌడ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం నుంచి నారాయణ పేటకు వైద్యం కోసం చాలా మంది వస్తుంటారని ఇలాంటి ప్రదే శంలో ఆసుపత్రి నిర్మించడం చాలా ఆనందదాయకంగా ఉందని మీలాంటి యువ వైద్యులకు నా ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా దంపతులైన మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్ శెట్టి మరియు దీపిక శెట్టి లను ఇరువురు ఎమ్మెల్యేలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ గందే అనసూయ, కౌన్సిలర్ మహేష్, రథంగ్ పాండురెడ్డి, పగుడాకుల శ్రీనివాస్, బండి వేణు, సత్య యాదవ్, రఘువీర్ యాదవ్, వెంకట్రామిరెడ్డి, బి.రాము, ఉమేష్ కర్ణాటకలో వచ్చి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే పీడి యాక్ట్ నమోదు చేస్తా

## జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం, మే 24:** నకిలీ విత్తనాలు అమ్మితే పీడి యాక్ట్ నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి, వ్యవసాయ శాఖ అధికారులు, విత్తన డీలర్లు, విత్తన సరఫరా ఏజెన్సీ లు, విత్తన డిస్ట్రిబ్యూటర్ లతో కలెక్టర్ అవగాహన, సమాయత్తపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు డీలర్లు, ఫెర్టిలైజర్ షాపు యజమానులు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు విక్రయించవద్దని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, రైతులకు నష్టం కలిగిస్తే సహించబోమని తెలిపారు. మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టడం కోసం జిల్లాలో పోలీస్, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ టీమ్ లను ఏర్పాటు చేశామన్నారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వ్యాపారులు రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని కృత్రిమంగా సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. విత్తనాలు, ఎరువులు నిల్వ చేసి అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని అన్నారు. రైతులకు విత్తనాలు అమ్మేటప్పుడు రశీదు తప్పకుండా ఇవ్వాలని, రశీదులో రైతు పేరు, ఏ విత్తన కంపెనీ తదితర అన్ని వివరాలు వ్రాయాలని, రైతు నుండి సంతకం తీసుకోవాలని అన్నారు. విత్తనాల స్టాక్ షాపులోకి రాగానే ఇన్వాయిస్ బిల్లులను సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు పంపాలని, రిజిస్టర్లు నిర్వహించాలని అన్నారు. గత సంవత్సరం విత్తనాలు, పురుగు మందులు ఏవైనా నిల్వలు ఉంటే, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే బాధ్యత, రైతులకు అట్టి విశ్వాసం కల్గించే వ్యవసాయ అధికారులదే నని ఆయన తెలిపారు. జిల్లాలో పత్తి విత్తనాల కొరత లేదని, 5.25 లక్షల ప్యాకెట్లు అవసరం ఉండగా, 5.60 లక్షల ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఒక బ్రాండ్ మంచిదని రైతుల్లో ప్రచారం చేయకూడదని, రైతులకు మంచి సలహాలు ఇవ్వాలని, విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల వాడకంపై అవగాహన కల్గించాలని అన్నారు. లైసెన్స్ సస్పెండ్ అయిన వారు, వేరే వారి పేరుపై లైసెన్స్ తీసుకొని షాపులు నడిపితే చర్యలు చేపట్టాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల్లో విత్తనాల అమ్మకాలపై నిఘా పెట్టాలని ఆయన తెలిపారు. కాటన్ బిజీ3 కి వెళ్ళొద్దని, ఇట్టి రకాన్ని దేశంలో నిషేధించారని, రైతులు వా నా స పో కుం డా చూడాలన్నారు. నెల రోజుల వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులు నష్టపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, నకిలీ విత్తనాల విషయంలో జిల్లాలో గత 10 సంవత్సరాల్లో 50 కేసులు నమోదైనట్లు తెలిపారు. సరియైన ప్యాకింగ్ లేకుండా రకరకాల పేర్లతో ఉన్న విత్తనాలు రైతులు కొనొద్దని అన్నారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారి సమాచారం అందించాలని అన్నారు. విత్తన డీలర్లు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలన్నారు. నకిలీ విత్తనాలతో రైతులకు ఆర్థికంగా, శ్రమ పరంగా ఎంతో ప్రభావం చూపుతుందని, ఇది వారి కుటుంబంలో ఎన్నో సమస్యలు తెస్తుందని ఆయన అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా ఉద్యానవన అధికారి వెంకట రమణ, సీడ్స్ కార్పొరేషన్ ఆర్ఎం ఎన్. భిక్షం, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లు, డిస్ట్రిబ్యూటర్ లు, ఏజెన్సీ లు, తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా అమ్మ ఆదర్శ పాఠశాలల

# అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**వరంగల్ జిల్లా ప్రతినిధి మే 24 (నినాదం న్యూస్):** గడువులోగా అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శుక్రవారం హనుమకొండ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న ఇంజనీరింగ్ సంబంధిత పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ హన్మకొండ పరిధి కుమార్ పల్లి లో గల ప్రభుత్వ ఉర్దూ పాఠశాల, ఉన్నత పాఠశాల తో పాటు అప్పర్ ప్రైమరీ స్కూల్ మచిలీ బజార్, ఉజిలిబేస్ లోని గవర్నమెంట్ హై స్కూల్ (టీపీటీ), ఉర్దూ మీడియం పాఠశాల లష్కర్ బజార్ లో గల ప్రభుత్వ అభ్యసన పాఠశాల, హనుమకొండ బస్టాండ్ ప్రాంతంలో గల



ప్రభుత్వ పాఠశాల ల్లో కొనసాగుతున్న ఇంజనీరింగ్ సంబంధిత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కుమార్ పల్లి పాఠశాలలో ఇంజనీరింగ్ పనులు పూర్తయిన వెంటనే శానిటేషన్ సిబ్బంది చే పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం అభ్యసన పాఠశాలలో పెయింటింగ్ వేయడానికి అంచనాలు రూపొందించాలని, పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న మైనర్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని పనులు పూర్తయిన ప్రాంతాలలో పనులను రికార్డులు చేయాలని ఆయా పాఠశాలలో పూర్తయిన పనుల సంబంధించిన పనుల వివరాలను తనకు అందజేయాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఈఈ రాజయ్య, డీఈలు రవికుమార్, సంతోష్ బాబు, ఏఈలు హరికుమార్, మేనక, రాగి శ్రీకాంత్, సరిత, అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్ పర్సన్ లు సునీత రమాదేవి, వాణి, ప్రధానోపాధ్యాయులు జ్యోతి, శైలజ, సరళ, రమేష్ బాబు, పాల్గొన్నారు.

# విధుల్లో అలసత్వం వహిస్తున్న పురపాలక సంఘ సిబ్బంది

**మంచిర్యాల్ టౌన్ మే 24 ( నినాదం న్యూస్ )** మంచిర్యాల పట్టణంలో స్థానిక హెచ్ పి పెట్రోల్ బంక్ ముందు భాగంలో మురికి కాల్వలు చెత్తతో నిండి ఉప్పొంగుతూ దుర్వాసన వెదజల్లుతున్న మంచిర్యాల పురపాలక సంఘం అధికారులు మరియు సిబ్బంది మురికి కాలువలను శుభ్రం చేయకుండా చోద్యం చూస్తున్నారు. ఎన్ హెచ్ 63 రహదారి ప్రక్కన ఈ మురికి కాల్వ ఉండడం వలన రహదారి గుండా ప్రయాణించే వాహనదారులు దుర్వాసన భరించలేకపోతున్నారు . పక్క కాలనీలో నివసించే ప్రజలు ఇండ్లలో ఉండలేక నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ దుర్వాసన వెదజల్లడం వలన ప్రజలు రోగాల బారిన పడే అవకాశం మెండుగా ఉంది, మురుగు కాలువ ఇలా నిండు ఉండడానికి గల కారణాలు ప్రజలు చెబుతూ వారు ఇండ్లలో వివిధ మౌలిక అవసరాల నిమిత్తం నీరును ఉపయోగిస్తూ ఉంటారు, కానీ కాలనీ ప్రజలు ఉపయోగించిన నీరులో తక్కువ శాతం చెత్తాచెదారాలు ఉండే అవకాశం ఉంటుంది. మురుగు కాలువ ఇలా నిండడానికి గల కారణం పక్కనే మాధవి బార్ అండ్ రెస్టారెంట్ హోటల్లో మిగిలిన వివిధ పదార్థాలను చెత్తను మురుగు కాలువలను పడవేస్తూ ఉండడం వలన పూర్తిగా మురికి కాలువలో నిండిపోయి హోటల్లో అన్ని రకాల వ్యర్థ పదార్థాలు నీటితో కలవడం వలన మురికి కాలువలు కంపు కొడుతున్నాయి. ఇంత జరుగుతున్న మున్సిపల్ అధికారులు కళ్ళు మూసుకుని నిద్రపోతున్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




# చిరు విశ్వంభరలోకి ఆషికా రంగనాథ్

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం విశ్వంభర సోషియో ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రానికి బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో త్రిష ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నందూరి కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా మరో భామ విశ్వంభర టీంతో జాయిన్ అయింది. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్. మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర టీంతో ఆషికా రంగనాథ్ ప్రయాణం మొదలుపెట్టబోతుంది. బ్లాక్ బస్టర్ ఎక్స్‌పీరియన్స్ కోసం సిద్ధంగా ఉండండి.. అంటూ ఆషికా రంగనాథ్‌కు స్వాగతం పలుకుతూ షేర్ చేసిన లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఏడాది నా సామి రంగ చిత్రంలో నాగార్జునకు జోడీగా మెరిసింది ఆషికా రంగనాథ్. మరి ఈ భామ విశ్వంభరలో ఎలాంటి పాత్రలో కనిపించబోతుందనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. తాజా అప్‌డేట్‌తో మెగాస్టార్ జెట్ స్పీడులో సినిమా పూర్తి చేసేలా ఉన్నాడని ఫుల్ ఖుషీ అవుతున్నారు చిరంజీవి అభిమానులు, మూవీ లవర్స్. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఆర్‌ఆర్‌ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. విశ్వంభర టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. సినిమాపై క్యూరియాసిటీతోపాటు అంచనాలు అమాంతం పెంచేస్తుంది. ఈ మూవీని 2025 జనవరి 10న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్.



# రోహిత్ శెట్టి..సింగం అగెయిన్

రోహిత్ శెట్టి కాప్ యూనివర్స్ సినిమాలకు బాక్సాఫీస్ వద్ద సూపర్ క్రేజ్ ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇదే ఫ్రాంచైజీలో వస్తున్న తాజా చిత్రం సింగం అగెయిన్. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం కశ్మీర్‌లో కొనసాగుతోంది. ఇప్పటికే షూటింగ్ సందర్భంగా కశ్మీర్‌లో సహస్ర సీమా బల్ జవాన్లతో అజయ్ దేవ్‌గన్, రోహిత్ శెట్టి టీం దిగిన ఫొటోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా సింగం మరోసారి ఆన్‌డ్యూటీలో అంటూ.. అజయ్ దేవ్‌గన్ షూటింగ్ లొకేషన్‌లో దిగిన స్టిల్ ఒకటి నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. బాజీరావు సింహం.. ఎస్ఎస్‌పీ స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ జమ్మూ / కశ్మీర్ పోలీస్..జీతిని త్వరలో వస్తుందని రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ట్వీట్ చేసింది.






# కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో ఇండియాకు అవార్డు

77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో ఇండియాకు అవార్డు దక్కింది. మైసూరుకు చెందిన ఫిల్మ్‌మేకర్ చిదానంద ఎస్ నాయక్‌ను అవార్డు వరించింది. సన్‌ఫ్లవర్స్ వర్ ద ఫస్ట్ వన్స్ టు నో అనే ఫిల్మ్‌కు లా సినెఫ్ అవార్డు దక్కింది. పూణెలోని ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియాలో టెలివిజన్ వింగ్‌లో ఆయన ఏడాది కోర్సు చేశారు. దానిలో భాగంగా తీసిన సన్‌ఫ్లవర్స్ చిత్రానికి ఆ అవార్డు దక్కింది. కన్నడ జానపదులకు చెందిన ఓ మహిళ జీవితకథ ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. లా సినెఫ్ మూడవ బహుమతి కూడా భారతీయులకే దక్కింది. బన్నీవుడ్ అనే యానిమేషన్ చిత్రం తీసిన భారతీయ సంతతి మహిళ మాన్సీ మహేశ్వరిని అవార్డు వరించింది. మీరట్‌లో మహేశ్వరి జన్మించారు. ఎన్ఐఎఫ్‌టీ ఢిల్లీలో ఆమె విద్యాభ్యాసం చేశారు. యూకేలోని నేషనల్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ స్కూల్లో కూడా ఆమె చదివారు. లా సినెఫ్ అవార్డుల్లో రెండో ప్రైజ్‌ను కొలంబియా యూనివర్సిటీ డైరెక్టర్ ఆస్యా సెగలోవిచ్‌కు దక్కింది. ఫస్ట్ ప్రైజ్ గెలిచిన వారికి 15000 యూరోలు గ్రాంట్ ఇస్తారు. రెండో ప్రైజ్ విన్నర్‌కు 11,250 యూరోలు, మూడవ ప్రైజ్ విన్నర్‌కు 7500 యూరోలు దక్కుతాయి. అవార్డు దక్కిన సినిమాలను జూన్ 3వ తేదీన సినిమా డు పాంథియన్ థియేటర్‌లో స్క్రీన్ చేస్తారు. గడిచిన అయిదేళ్లలో లా సినెఫ్ అవార్డుల్లో ఇండియాకు ఫస్ట్ ప్రైజ్ దక్కడం ఇది రెండో సారి. 2020లో ఎఫ్‌టీఐఐకి చెందిన అస్మితా గుహ నియోగికి అవార్డు దక్కింది. ఆమె క్యాట్ డాగ్ అనే చిత్రాన్ని తీశారు.

# కృతిసనన్ పదేళ్ల సినీ ప్రయాణం



బాలీవుడ్‌లో తన తొలి సినిమా విడుదలై పదేళ్లు పూర్తయిన సందర్భంగా నటి కృతి సనన్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. బాలీవుడ్ చిత్రంతో 'హీరో పంటీ'తో కృతీ హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత బీటౌన్‌లో వరుస సినిమాలు చేస్తున్నారు. తన పదేళ్ల కెరీర్‌ను గుర్తు చేసుకుంటూ పోస్ట్ పెట్టారు. హిందీ పరిశ్రమకు వచ్చి 10 ఏళ్లు గడిచాయంటే నమ్మలేకపోతున్నా. నిన్ననే మొదటిసారి సెట్‌లోకి అడుగుపెట్టానేమో అనిపిస్తుంది. ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నాను. మంచి స్నేహితులను, మరిచిపోలేని జ్ఞాపకాలు సొంతం చేసుకున్నా. నా ప్రయాణంలో భాగమై నన్ను ఆదరించిన అందరికీ, నన్ను నమ్మి ప్రోత్సహించిన దర్శకనిర్మాతలకు ఫ్యాన్స్ కు కృతజ్ఞతలు. పెద్ద కలలు కనాలి. వాటిని నిజం చేసుకునేందుకు కృషి చేయాలి. నేనూ అదే చేశాను. నా ప్రయాణంలో మరెన్నో అద్భుతాలు చూడాలనుకుంటున్నా అని రాశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన పాత్రల గురించి కృతి మాట్లాడుతూ సవాల్‌తో కూడిన పాత్రలంటే తనకు ఇష్టమని అన్నారు. రోజూ కొత్తగా ప్రయత్నించే అవకాశమున్న ఇండస్ట్రీలో ఉన్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. సినీ పరిశ్రమలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని.. ఇక్కడికి రావాలి, కలలు కనేవారికి స్ఫూర్తిగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కృతి 'దో పత్తీ'తో బిజీగా ఉన్నారు. 'బ్లూ బటర్ ఫ్లై ఫిలిమ్స్' పతాకంపై ఆమె నిర్మించనున్న తొలి చిత్రమిది.